సంపుటి : 78 సంచిక : 30 పుటలు : 52

జాగృతి

కలి 5128 - శ్రీ పరాభవ వైశాఖ బహుళ నవమి
వెల : ₹20/-
11-17 మే 2026

చరిత్రాత్మకం.. చిరస్మరణీయం

జాగృతి చందాను చెల్లించడానికి పక్కనున్న క్యు.ఆర్.కోడ్‌ను మీ మొబైల్‌తో స్కాన్ చేయండి. లేదా http://payit.cc/S18970 అని బ్రౌజర్‌లో టైప్ చేయండి.

చదువుతో పాటు లోకజ్ఞానం అవసరం

విద్యలో సబ్జెక్ట్ పరిజ్ఞానంతో పాటు లోకజ్ఞానం మరింత ముఖ్యమని పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో మార్కుల కోసం ఒత్తిడికి గురిచేస్తున్నారని, తల్లిదండ్రులు పిల్లల అభిరుచులను పరిగణలోకి తీసుకోకుండా మెడిసిన్, ఇంజనీరింగ్ వంటి కోర్సుల వైపు మళ్లిస్తున్నారని సీనియర్ జర్నలిస్ట్ సురేష్ కొచ్చాటిల్ అన్నారు.

నెల్లూరులోని హోటల్ విశ్రాంత్‌లో మే 3న ఆర్ఎన్ఎస్ అనుబంధ సంస్థ 'సాహితీ సుధా ఫౌండేషన్' ఆధ్వర్యంలో జరిగిన దేవర్షి నారద జయంతి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సురేష్ కొచ్చాటిల్ మాట్లాడుతూ ఈ ధోరణి మారాల్సిన అవసరం ఉందని, విద్యార్థుల ఆసక్తి, ప్రతిభలకు అనుగుణంగా విద్యను ఎంపిక చేసుకునేలా ప్రోత్సహిస్తే వారు ఉన్నత స్థాయికి ఎదుగుతారని సూచించారు. అలాగే, తల్లిదండ్రులు తమ పిల్లలకు సనాతన ధర్మం, భారతదేశ చరిత్రపై అవగాహన కల్పించి, దేశభక్తి భావాలను పెంపొందించాల్సిన బాధ్యత ఉందని అన్నారు. ఈ విలువలు బలపడితే భారతదేశం విశ్వగురువుగా ఎదగగలదని, అదే తల్లిదండ్రులు పిల్లలకు అందించే గొప్ప బహుమతి అవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. పాత్రికేయ రంగానికి నారదుడు గొప్ప ఆదర్శమని, పాత్రికేయులుగా విద్యావంతులు కూడా ముందుకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లాయర్ వార్తాపత్రికకు చెందిన పాత్రికేయుడు శివ ప్రభాత్ రెడ్డి, ఆర్.ఎన్.ఎస్ ప్రాంత ప్రచార ప్రముఖ్ బయ్యవాసు, ప్రాంత సంఘచాలక్ నాగిరెడ్డి హరికుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జాతీయ భావాల పాత్రికేయం రావాలి

బాబు బహదూర్

నవీన్

నరేంద్ర

అన్నం శ్రీధర్

నారద జయంతి ఉత్సవ ఆలోచన 20 ఏళ్ల క్రితం ఎలా ప్రారంభమైంది, విలువలతో కూడిన జర్నలిజంని నిర్వహిస్తున్న పాత్రికేయులకు తగిన గుర్తింపు ఇవ్వాలన్న నిర్ణయం ఎలా తీసుకున్నది, వడ్లమూడి రామ్మోహనరావు గారి పేరుతో అవార్డ్ ఇవ్వటం వెనకున్న నేపథ్యం వివరించారు సీనియర్ జర్నలిస్టు డా॥ దుగ్గరాజు శ్రీనివాసరావు విజయవాడ, సాహితీ సుధ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మే 3న జరిగిన నారద మహర్షి జయంతి (పాత్రికేయ దినోత్సవం) కార్యక్రమంలో ఆయన అధ్యక్షత వహించారు.

అతిథిగా వచ్చిన ట్రాన్స్‌పోర్ట్ జాయింట్ కమిషనర్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (రిటైర్డ్) డా॥ ఎన్.ఎ.వి.ప్రసాదరావు ప్రస్తుతం జర్నలిజంలో వచ్చిన మార్పులు, పత్రికలు పార్టీల కర పత్రాలుగా మారిన వైనం, ఆ బండీ జీవితాన్ని వ్యతిరేకించి స్వతంత్రంగా వ్యవహరించే జర్నలిస్టులు రావాల్సిన అవశ్యకతను వివరించారు. ఆర్ఎన్ఎస్ ఆంధ్రప్రదేశ్ కార్యకారిణి సభ్యులు యుగంధర్ ప్రసంగిస్తూ మీడియాలో నిర్మిస్తున్న కుహనా కథనాలు, వాటివల్ల దేశానికి, సమాజానికి చేస్తున్న చెరుపు గురించి తెలియజేశారు. వాస్తవాలను, జాతీయ భావాలను ప్రజలలోకి తీసుకువెళ్లే కొత్తతరం జర్నలిజం రావాల్సిన అవసరం ఉంది, ఆ దిశగా కృషి చేయమని జర్నలిస్టులను యుగంధర్ కోరారు. నారదజయంతి సందర్భంగా బి.బాబు బహదూర్(ఆంధ్రప్రభ, ఎ.పి.న్యూస్ నెట్‌వర్క్ ఇన్‌ఛార్జ్), టి.వి.జర్నలిస్టుగా కొల్లి నవీన్ (దూరదర్శన్, విజయవాడ కేంద్రం), రైటర్, ఫోటోగ్రాఫర్ ఆర్.నరేంద్ర (విశాఖపట్నం), ఉత్తమ కార్టూనిస్టుగా అన్నం శ్రీధర్ (బాబి) అమరవాదిలను 2026 సంవత్సరానికి ఉత్తమ పాత్రికేయులుగా గుర్తించి సాహితీ సుధ ఆధ్వర్యంలో వడ్లమూడి రామ్మోహనరావుగారి పేరున ఘనంగా సన్మానించారు.

ధర్మాచరణకు రూపం నారదుడు..

మీడియా బాధ్యతను గుర్తించే రోజు నారద జయంతి

మహర్షి నారదుడు ధర్మాచరణ పరాయణుడని, అందరూ అనుకున్నట్టు కలహ భోజనుడు కాదని, నిజానికి ఆయనే మొదటి పాత్రికేయుడని చాలామందికి అవగాహన లేదని, పైగా ఈ మహర్షిని కార్టూన్ల రూపంలో నవ్వులపాలు చేసేందుకు ప్రయత్నించారని హైదరాబాదులో మే 2వ తేదీ శనివారం జరిగిన నారద జయంతి కార్యక్రమంలో పాల్గొన్న పలువురు వక్తలు పేర్కొన్నారు. సమాచారభారతి ఆధ్వర్యంలో కోఠీలోని వైఎంఐఎస్ హాలులో జరిగిన ఈ ఉత్సవంలో మీడియాలోని వివిధ విభాగాలకు చెందిన పలువురు జాతీయవాద జర్నలిస్టులకు పురస్కారాల ప్రదానోత్సవం జరిగింది. పురస్కారాలను అందుకున్న వారిలో 'వార్త' దినపత్రిక సంపాదకులు దామెర్ల సాయిబాబా, సీనియర్ జర్నలిస్ట్ జంధ్యాల శరత్ బాబు, మహిళా జర్నలిస్టు–వీడియో బ్లాగర్ వల్లీ పద్మాంజలి (అంజలి), సీనియర్ కార్టూనిస్ట్ సరస్వతుల రామ నరసింహం (సరాసి), ఐన్యూస్ చానెల్ వరంగల్ బ్యూరో చీఫ్ బూరం ప్రశాంత్, రాజ్ టీవీ న్యూస్ చీఫ్ ఎడిటర్ లక్ష్మి ఉన్నారు. వీరికి సమాచార భారతి అధ్యక్షులు ప్రొఫెసర్ జి గోపాల్ రెడ్డి, సంస్థ ఉపాధ్యక్షులైన సీనియర్ జర్నలిస్ట్ వల్లీశ్వర్, జాతీయ మానవహక్కుల కమిషన్ సభ్యురాలు విజయభారతి చేతుల మీదుగా సత్కారాలు, పురస్కార ప్రదానం జరిగాయి. తొలుత సమాచార భారతి అధ్యక్షులు ప్రొఫెసర్ జి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ మీడియా రంగానికి ఈ సంస్థ చేస్తున్న సేవలను వెల్లడించారు.

ముఖ్య అతిథి, జాతీయ మానవహక్కుల కమిషన్ సభ్యురాలు విజయభారతి మాట్లాడుతూ దేశం అంతరాత్మను మలిచే బాధ్యతను, దేశానికి అవసరమైన అసలైన విషయాలను గుర్తించి సమాజానికి తెలియజేసే బాధ్యతను గుర్తించే రోజు ఈ నారద జయంతి అన్నారు. జర్నలిజం అనేది ఒక ఉత్తమ రూపంగా చేసే ప్రజా సేవ అని కొనియాడారు. ఇది 'ధైర్యానికి', 'సత్యానికి', 'బాధ్యతాయుతమైన జర్నలిజం శక్తికి " జరుగుతున్న ఉత్సవం అన్నారు.

అనంతరం అవార్డు గ్రహీతలు తమ స్పందనను తెలియజేస్తూ జర్నలిస్టులుగా తమ కష్టాన్ని గుర్తించిన సమాచారభారతి సంస్థకు ధన్యవాదాలు తెలిపారు.

సీనియర్ జర్నలిస్ట, 'వార్త' దినపత్రిక సంపాదకులు దామెర్ల సాయిబాబా మాట్లాడుతూ పురస్కారం తనకు లభించినప్పటికీ, తన విజయాలకు ఎందరో సహకారం అందించారన్నారు. మంచి జర్నలిస్టులను తయారు చేసే దిశగా ఇంకా ప్రయత్నాలు జరగాలని కోరారు.

సీనియర్ జర్నలిస్టు జంధ్యాల శరత్ బాబు ప్రసంగిస్తూ జర్నలిజం వృత్తిని మన పిల్లలకి వారసత్వంగా ఇస్తామా లేదా అన్నది ప్రశ్నగానే ఉందన్నారు. వార్తను మొదట మనం అర్థం చేసుకున్నాకే ప్రజలకు అందించాలని, అప్పుడే సరైన సమాచారం ప్రజలకు చేరుతుందని అన్నారు.

సీనియర్ కార్టూనిస్ట్ సరస్వతుల రామ నరసింహం (సరాసి) స్పందిస్తూ మహర్షి నారదుడిని ఓ కార్టూన్ క్యారెక్టర్‌గా సినిమా వారు తయారు చేశారని ఆవేదన చెందారు. తెలుగు భాషను బతికించడానికి పాత్రికేయులందరూ ఉద్యమం చేయాలని పిలుపునిచ్చారు.

మహిళా జర్నలిస్టు వల్లీ పద్మాంజలి (అంజలి) మాట్లాడుతూ జర్నలిస్టులుగా చాలా ఏళ్ళు కష్టపడుతుంటామని, ఎవరూ గుర్తించట్లేదని బాధపడుతుంటామని పేర్కొంటూ సీనియర్ జర్నలిస్టుల మధ్య ఈ పురస్కారం అందుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. రాజ్ టీవీ న్యూస్ చీఫ్ ఎడిటర్ లక్ష్మి తనకు ఈ పురస్కారాన్ని అందించిన సమాచారభారతికి ధన్యవాదాలు తెలిపారు.

ఐన్యూస్ చానెల్ వరంగల్ బ్యూరో చీఫ్ బూరం ప్రశాంత్ స్పందిస్తూ తన వృత్తి జీవితంలో భాగంగా అందించిన సంచలన నేరెళ్ల ఘటన, వరంగల్‌లో అర్చకుడి హత్య ఘటనలను బయటకు తీసుకురావడంలో పడిన శ్రమ, చీ=జ పాత్రలను వివరించారు. ఈ క్రమంలో మేడారం సమక్క సారక్క జాతరకి సంబంధించి చాలా ఛానెళ్లు కాకతీయులను విలన్లుగాను, సమ్మక్క సారలమ్మలను రాజులుగా చూపిస్తున్నారంటూ అది తప్పు అని నిరూపించేందుకు సమ్మక్క సారక్కల సంబంధీకులతో కూడా మాట్లాడానన్నారు. కార్యక్రమంలో భాగంగా ఇటీవల అనారోగ్యంతో స్వర్గస్తులైన జర్నలిస్టు పసుపుల మన్యంకొండకు నివాళి అర్పించారు. ★

సాయిబాబా

జంధ్యాల

సరాసి

ప్రశాంత్

లక్ష్మి

Printed & Published by **Nagol Sreenivas Reddy** on behalf of **Jagriti Prakashan Trust** and printed at Kala Jyothi Process Pvt. Ltd, CFC 1&2, Raviryala, Maheswaram, Rangareddy - 501 359. and published at Jagriti Bhavan, 3-4-228/4/1, Lingampalli, Kachiguda, Hyderabad - 500 027.
Managing Editor : Kurra Durga Reddy

సర్క్యులేషన్ వివరాలు, ఫిర్యాదులు,
వ్యాపార ప్రకటనల వివరాల కోసం
(ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య) సంప్రదించండి.

ఎం. శ్రీనివాస్ : సర్క్యులేషన్ ఇన్‌చార్జ్
040-27561453 / 9959997013

సంపాదక మండలితో సంప్రదింపుల కోసం
9959991304
(ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య)

డిజైనర్ : చిగుళ్ల కుమార్

చందాదారులకి గమనిక

చందాలను ఎవ్వరికి వ్యక్తిగతంగా చెల్లించవద్దు. మీ దగ్గరకు వచ్చే బల్క్ మెంబర్లకు (కార్యకర్తలకు) మాత్రమే చెల్లించి రసీదు తీసుకోగలరు. లేదా కింద ఇచ్చిన అకౌంట్ ద్వారా చెల్లించగలరు.

ఫోన్ పే, గూగుల్ పే నుండి చెల్లించడానికి జాగృతి అకౌంట్ "To Bank / UPID" ఆప్షన్ వాడండి.

Link / QR Code ద్వారా మీ చందా చెల్లించినప్పుడు Remarks దగ్గర కట్టించిన కార్యకర్త పేరు ఫోన్ నెం. తప్పకుండా రాయించండి.

విడి ప్రతి రూ.20

5 సం॥ల చందా రూ.4000 సంవత్సర చందా రూ.850

బ్యాంకు ఖాతా వివరాలు

A/c Name & No. Jagriti Prakashan Trust, 920010061405325, Axis Bank, Kothapet Branch.
IFSC : UTIB0002157, PAN : AAATJ3829L

– సర్క్యులేషన్ ఇన్‌చార్జ్, జాగృతి

అల్లుడుగారు అమీనై ఇల్లు గుర్రాలశాల చేశాడని కళింగ దేశంలో సామెత. ప్రజలు ఐచ్ఛికంగా ఎన్నుకున్న ప్రభుత్వాలే ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తే..జనం తాత్కాలిక మౌనం పాటిస్తారు. తమ వంతు వచ్చేవరకు వేచి చూస్తారు. ప్రస్తుత ఎన్నికల ఫలితాలు దీనినే సూచిస్తున్నాయి.

దక్షిణాదిలోని రెండు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతమైన పుదుచ్చేరి; తూర్పు భారతంలోని పశ్చిమ బెంగాల్, ఈశాన్యంలోని అసోం రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు కేవలం భారతీయ జనతా పార్టీ అప్రతిహత విజయాలను మాత్రమే సూచించడం లేదు. ప్రాచీనతను, దేశీయ తాత్వికతను, సనాతన ధర్మాన్నీ ఈసడించే రాజకీయ పక్షాలకు ప్రజలు గట్టి గుణపాఠం చెప్పారు. కేంద్రంలో అధికారం చేపట్టాలని ఉబలాటపడుతున్న కాంగ్రెస్ పార్టీ ఇకపై ప్రాంతీయ పార్టీలతోనూ పోటీ పడజాలదని ఈ ఎన్నికలు తేల్చేశాయి. అబద్ధపు పునాదులపై నిర్మించిన శతాబ్ద కాలపు ద్రవిడవాద రాజకీయ మైదానం ఒకే ఒక ఎన్నికతో కంపించిపోయింది.

సంస్కరణోద్యమానికి, సాంస్కృతిక పునరుజ్జీవానికి, స్వాతంత్ర్యోద్యమానికి జీవగడ్డగా చరిత్రకెక్కిన వంగభూమి కాలగతిలో అనేక సామాజిక, రాజకీయ జాడ్యాలకు నెలవుగా మారింది. 17వ శతాబ్దం నాటికి శాంతచిత్తాన్ని, సేద్యాన్నీ నమ్ముకున్న బెంగాల్ గ్రామీణ సమాజం 1770 నాటికి కరువు, దుర్భిక్షం బారిన పడింది. అసహజ మరణాలను చూసింది. హింసకు గురైంది. బెంగాల్ కరువు కాలంలో చెలరేగిన హింస గురించి బంకింబాబు తన 'ఆనంద మఠం' నవలలో ప్రస్తావించారు. సర్ విలియమ్ విల్సన్ హంటర్ 1868లో ప్రచురించిన The Annals of Rural Bengal పుస్తకంలో బీర్భూమ్, విష్ణుపురి జిల్లాల్లో 18,19వ శతాబ్దాల్లో చోటు చేసుకున్న పరిణామాలను, బెంగాల్ గ్రామీణ వ్యవసాయక జీవితం గురించి వివరంగా రాశారు.

బంకీంచంద్ర ఛటర్జీ మొదలు రాజారామ్ మోహన్‌రాయ్, ఈశ్వర చంద్ర విద్యాసాగర్, రామకృష్ణ పరమహంస, వివేకానంద, నేతాజీ, అరవింద ఘోష్, రవీంద్రనాథ్ టాగూర్, ఆచార్య జగదీష్ చంద్రబోస్, ప్రఫుల్ల చంద్ర రే, సత్యేంద్రనాథ్

శాలివాహన 1948 శ్రీ పరాభవ వైశాఖ బహుళ నవమి

లోపలి పేజీలలో...



6లో

ముఖపత్ర కథనం

చరిత్రాత్మకం..
చిరస్మరణీయం

ధారావాహిక నవల

35 **గణపతిదేవుడు**

– మత్తి భానుమూర్తి

20లో

ఆదర్శం

ఈ మహనీయులు
కాలపురుషుడి కీర్తి కిరీటాలు

26లో

జాగృతి

సంపాదకీయం

వంగభూమికి వందనం

బోస్, నందలాల్ బోస్ వంటి చిత్రకారులు, బహుముఖ ప్రజ్ఞాశాలి అశుతోష్ ముఖర్జీ, జాతీయవాద రాజకీయాలకు దారితెన్నులు నిర్దేశించిన శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వంటి నేతలు, తత్వవేత్తలు, శాస్త్రవేత్తలు, విప్లవకారులు, సంఘ సంస్కర్తలు, జాతి జీవనాన్ని సుసంపన్నం చేసినవారు పుట్టిన గడ్డ..కాలక్రమంలో అనేక అనారోగ్యకర ధోరణులకు, హింసాచరణకు చిరునామాగా మారింది.

బెంగాల్ కేంద్రంగా కమ్యూనిస్టు ఉద్యమం వెర్రితలలు వేసి..వామపక్ష తీవ్రవాదంగా పరిణమించింది. మధ్య భారతంలోకి విస్తరించి అనేక మంది ప్రాణాలు బలిగొంది.

1972లో కాంగ్రెస్ నేత, నాటి ప్రధాని ఇందిరా గాంధీ అనుయాయి సిద్ధార్థ శంకర్ రే ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టిన తర్వాత పశ్చిమబెంగాల్‌లో చెలరేగిన హింస, హత్యాకాండలను ప్రజలు నేటికీ గుర్తు చేసుకుంటారు. 34ఏళ్ల వామపక్ష పార్టీల పాలనలో రాజకీయ హింస తారాస్థాయికి చేరింది. మూక హత్యలు బెంగాల్ సమాజంలో సర్వసాధారణమయ్యాయి. మమతా బెనర్జీ నాయకత్వంలోని తృణమూల్ కాంగ్రెస్ అధికార పగ్గాలు చేపట్టిన తర్వాత హింసాత్మక రాజకీయాలకు అడ్డూఅదుపు లేకుండా పోయింది. అధికారం, అహంకారం, అశ్రిత పక్షపాతం కలగలిస్తే మమతా బెనర్జీ రాజకీయం. ఏలికకు ఉలికిపాటు ఎక్కువైతే..పాలితులు అష్టకష్టాలు పడాల్సి వస్తుంది. పశ్చిమ బెంగాల్ అట్లా దశాబ్దాల తరబడి హింస, ప్రతిహింస; దాడులు, ప్రతిదాడులతో రక్తమోడింది. రాజకీయ హింస సామాజిక జీవితంలోకి ప్రవేశించడంతో...దౌర్జన్యకాండ రక్తగతమైంది.

స్థలకాలాలు పాలకులను దూరంగా విసిరేయడం అకస్మాత్తుగా జరగదు. ప్రత్యామ్నాయం లేక, కమ్యూనిస్టుల హింస భరించ వశంకాక పశ్చిమ బెంగాల్ ప్రజలు మమతా బెనర్జీని దశాబ్దన్నర కాలంపాటు భరించారు. దీదీ మనసు బెంగపడినా..వంగదేశ ప్రజలు తృణమూల్ ను నిర్దాక్షిణ్యంగా ప్రజాక్షేత్రం నుంచి గెంటేశారు. మమతా బెనర్జీ బెంగాల్ ను చీకటి గుయ్యారం చేసి..చిరువెలుతురు కోసం కిటికీలు బిగించింది. విధేయతను శాశ్వత కప్పంగా మార్చాలని విఫల యత్నం చేసింది.

బెంగాలీల రక్తంలో చెంగావి చైతన్యం ఉరకలేసింది. పశ్చిమ బెంగాల్ ఓటర్లు కేవలం బీజేపీని మాత్రమే గెలిపించలేదు. భారత్-బంగ్లా సరిహద్దులకు తాము కాపలా అని హామీ పడ్డారు. వంగదేశపు ప్రజలు మమతా బెనర్జీ వద్ద నుంచి కేవలం అధికారాన్ని మాత్రమే లాక్కోలేదు, భవిష్యత్తులో ఇలాంటి తరహా పాలన సాధ్యపడదని తేల్చి చెప్పారు.

బెంగాల్‌లో 13వ శతాబ్దం నుండి భక్తియార్ ఖిల్జీతో ప్రారంభమైన హిందూ వ్యతిరేక పాలన దాదాపు నేటివరకు కొనసాగిందని, 726 సంవత్సరాల తరువాత హిందువుల సంక్షేమం గురించి ఆలోచించే ప్రభుత్వం వచ్చిందని బిజెపి నేత ఒక వ్యాఖ్యానించడం గమనార్హం.

రాష్ట్రాలను సామంత రాజ్యాలుగా మార్చుకుని, ఇష్టారీతిన పాలించిన ప్రాంతీయ పార్టీలు ఒక్కొక్కటిగా సుప్తావస్థలోకి జారుకుంటున్నాయి. అధికార యావ వాటి స్వభావంలో భాగం కావడం వల్ల అంత సులభంగా అవి ఓటమిని అంగీకరించవు. శాసన 'సభాపర్వం'లో వాటికి జరాసంధ వధ జరగాలి. అంగ, వంగ, కళింగ రాజ్యాల్లోని రాష్ట్రాల్లో అధికార పగ్గాలు చేపట్టిన భారతీయ జనతా పార్టీ ప్రాంతీయ పార్టీలకు అడ్డుకట్ట వేసి, ప్రజలకు సవ్యమైన పాలన అందించినప్పుడే విజయానికి సార్థకత ఏర్పడుతుంది. ★

40లో

కథ

స్విస్‌నైఫ్

- గుండు సుబ్రహ్మణ్య దీక్షితులు



డిజిటల్ చోరుల ఖాతాలు రద్దు (అప్రమత్తం) - 12
ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ప్రభుత్వ 'వ్యూహం' (తెలంగాణ) - 14
ఎర్రబంగారం స్మగ్లింగ్‌కు విరామమా?.. (ఆంధ్రప్రదేశ్) - 16
ఒపెక్ నుంచి ఎమిరేట్స్ ఉపసంహరణ? (అంతర్జాతీయం) - 24
వైజాగ్ నుంచి మెటా దిగ్గజం దాకా... (స్ఫూర్తి) - 29
...గుర్రాల వ్యాపారి అవచి తిప్పయ్య శెట్టి (గళమెత్తిన గతం) - 30
కార్యశూరులకు స్ఫూర్తి ప్రదాత (ప్రత్యేక వ్యాసం) - 32
మానవాళికి దిక్సూచి (జీవన సందేశం) - 33
హిందువులకు కనువిప్పు "కల్మా" పరీక్ష (సౌరమానం) - 34
ఆర్ఎస్ఎస్ పదజాలం జాతీయతకు సంకేతం(ఆర్ఎస్ఎస్-100) - 36
తెలుగు రాష్ట్రాలలో టీ-20 లీగ్‌ల సందడి! (క్రీడ) - 43
జెట్‌లీ... గాలిలో గందరగోళం (సినిమా) - 50

చరిత్రాత్మకం.. చిరస్మరణీయం



మే 4, 2026

భారతదేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన రోజు.

దేశానికి స్వరాజ్యం సిద్ధించిన నాటి నుంచి పశ్చిమబెంగాల్‌లో భారతీయతను, సనాతన ధర్మాన్ని, సంస్కృతీ సంప్రదాయాలను కాలరాచేసి, విదేశీయుల అడుగులకు మడుగులొత్తే ప్రభుత్వాల అరాచకాలకు తెరపడిన రోజు.

ఒకవైపు ఓట్ల లెక్కింపులో బీజేపీ ఆధిక్యం కనిపిస్తుంటే మరోవైపు సూర్యాస్తమయానికి ఆధిక్యం మావైపునకు మళ్లుతుందంటూ చెప్పడం ద్వారా అజ్ఞానాన్ని చాటుకున్న తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ అహంకారానికి ఇక తావులేదని తేల్చిన చెప్పిన రోజు.

ఆమెకు పెట్టనికోట లాంటి భవానీపూర్ నియోజకవర్గంలో ఓటమి పాల్జేయడం ద్వారా శాసనసభలో అడుగుపెట్టే అర్హత మీకు లేదని బెంగాలీలు స్పష్టం చేసిన రోజు. బాంగ్లాదేశ్ నుంచి రాష్ట్రంలోకి ముస్లిం చొరబాట్లకు అంతం పలికిన రోజు.

మా(మాతృమూర్తి), మాటి(మాతృభూమి), మానుష్(ప్రజలు) నినాదంతో 15 ఏళ్ల క్రితం అధికారంలోకి వచ్చి ప్రజలను అన్ని విధాలుగా దోచుకొని, అభివృద్ధిని లేశమాత్రం లేకుండా చేసిన పరాన్నభుక్కు పాలకులను ఇంటిదారి పట్టించిన రోజు.

భవిష్యత్తు పట్ల బెంగాలీలలో కొత్త ఆశలు చిగురింపజేసిన రోజు. సోనార్ బాంగ్లా (స్వర్ణ బెంగాల్) స్వప్నాన్ని సాకరం చేయడానికి నాంది పలికిన రోజు.

పేరుకు ద్రవిడ పార్టీ. కుటుంబ సభ్యుల మధ్యనే అధికారం కేంద్రీకృతం. ఎమ్మెల్యే, మంత్రి, ఉపముఖ్యమంత్రి, ముఖ్యమంత్రి, పార్లమెంట్ సభ్యుడు, కేంద్ర మంత్రి.. ఇలా అన్ని పదవులు ఆ కుటుంబానికే. దశాబ్దాల కాలంగా ఆ కుటుంబాన్ని భుజాలమీదకు ఎత్తుకొని మోస్తున్న పార్టీ పేరు ద్రవిడ మున్నేట్ర కళగం-డీఎంకే. ఐదేళ్లకు ఒకసారి ప్రభుత్వాన్ని మార్చే తమిళులు ఆ క్రమంలో ఈ పార్టీని కూడా అనేక సార్లు అధికారం పీఠంపైకి ఎక్కించారు. పీఠం ఎక్కిన మరుక్షణం సనాతన ధర్మంపై విషం కక్కడం, ధర్మానికి వ్యతిరేకంగా అధికార దండాన్ని ఉపయోగించడం అనే దురాచారాన్ని డీఎంకే నేతలు ఉగ్గుపాలతోనే వంట పట్టించుకున్నారు. అందుకు ఇటీవల మదురైలో తిరుపురన్‌కుండ్రమ్ పర్వతక్షేత్రం వద్ద కార్తీక దీపాన్ని వెలిగించే విషయంలో హిందువులను అడుగడుగునా అడ్డుకున్న వైనం నిదర్శనంగా నిలుస్తుంది.

అలాంటి డీఎంకే పార్టీని గద్దె దించిన మహత్తరమైన రోజు మే 4. తమిళనాడు సీఎం, పార్టీ అధినేత ఎం.కె.స్టాలిన్‌ను కొళత్తూరులో ఓడించడం ద్వారా సెయింట్ జార్జ్ ఫోర్ట్ (శాసనసభ కొలువుదీరిన భవన సముదాయం)కు మీతో ఇక పని లేదని ఓటర్లు తేల్చి చెప్పిన చిరస్మరణీయమైన రోజు ఇది.

కేరళలో శబరిమల దేవస్థానంలో స్వర్ణ తాపడాల నుంచి సీఎం కార్యాలయం సాక్షిగా విదేశాల నుంచి అక్రమంగా బంగారు దిగుమతి లాంటి అక్రమాలకు పాల్పడిన పినరయి విజయన్ ఏలుబడిలో కమ్యూనిస్టు కూటమి ప్రభుత్వానికి ఇదే రోజు ముగింపు పలికింది. ఆ విధంగా భారతావనిలో చివరి కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని భూస్థాపితం చేసిన రోజు ఇది.

ఈశాన్య రాష్ట్రాలకు చెందిన నాయకులను చిన్నచూపు చూడటం కాంగ్రెస్ నైజం. అంత దూరం నుంచి వచ్చిన నేత చెప్పేది వినకుండా కుక్కకు బిస్కెట్లు వేసే పనిపై శ్రద్ధపెట్టడం ఆ పార్టీ యువరాజు కుసంస్కారానికి నిదర్శనం. అదే నేడు అసోంలో ముచ్చటగా మూడవసారి డబుల్ ఇంజిన్ సర్కారుకు దారి తీసింది. ఆ రాష్ట్రం అభివృద్ధి బాట పట్టడానికి అదే కారణం. 102 సీట్ల గెలుపుతో మరోసారి అదే తరహా పాలనకు మార్గం సుగమం చేసిన రోజు మే 4. కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరిలోనూ ఎన్‌డీఏ కూటమికి మరోసారి అధికారాన్ని కట్టబెట్టిన రోజు ఇది. ఇదే రోజున అక్కడ సంకీర్ణ ధర్మం మరోసారి విజయపతాకం ఎగురవేసింది. అందుకే ఐదు చోట్ల జరిగిన ఎన్నికల ఫలితాలను అనిర్వచనీయంగా ఇచ్చిన ఈరోజు చరిత్రాత్మకమైనది.. చిరస్మరణీయమైనది కూడా.

పశ్చిమ బెంగాల్ విజయోత్సవంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సువేందు అధికారి

అసోంలో సీఎం హిమంత బిస్వ శర్మ హ్యాట్రిక్ విజయోత్సవం

పుదుచ్చేరిలో మరోసారి రంగసామి ప్రభుత్వం

చొరబాట్లు, ఎస్ఐఆర్..



2026 పశ్చిమ బెంగాల్ ఎన్నికలు కేవలం పరిపాలన లేదా సంక్షేమానికి సంబంధించినవి మాత్రమే కాదు. అవి అస్తిత్వం, ఓటరు సమగ్రత, దీర్ఘకాలంగా ఉన్న చొరబాటు సమస్యపై ఒక నిర్ణయాత్మక పోరుగా మారాయి. ఈ క్రమంలో ప్రత్యేక సమగ్ర నవరణ (ఎస్ఐఆర్) ప్రధాన రాజకీయ వివాదాంశంగా ఆవిర్భవించింది. 15 ఏళ్ల తృణమూల్ కాంగ్రెస్ పాలనకు ముగింపు పలికింది.

ఎన్నికల స్వరూపాన్ని మౌలికంగా మార్చివేసిన ఒక అంశం ప్రత్యేకంగా నిలుస్తుంది. అదే భారత ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ఐఆర్). వాస్తవానికి, నకిలీ, అనర్హమైన నమోదులను తొలగించడం ద్వారా ఓటర్ల జాబితాలను ప్రక్షాళన చేసే ఒక సాధారణ ప్రక్రియగా మొదలైన ఎస్ఐఆర్, త్వరలోనే ఒక కీలక కేంద్రంగా రూపాంతరం చెందింది. ఒక సాంకేతిక సవరణ చర్యగా ముగియాల్సింది కాస్త వీధుల నుండి సుప్రీంకోర్టు వరకు చేరిన ఒక తీవ్రస్థాయి రాజకీయ ఘర్షణగా మారిపోయింది. అయితే, ఎస్ఐఆర్, దానిని జారీ చేయడానికి గల కారణాన్ని ప్రశ్నించ లేమని అర్థం చేసుకోవడం ముఖ్యం. ఎందుకంటే అది ఆ సమయానికి అత్యవసరం. ఓటర్ల జాబితాలో అర్హులైన పౌరులు మాత్రమే ఉండేలా చూడటం ఏ ప్రజాస్వామ్య విశ్వసనీయతకైనా ప్రాథమికమైనది. పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రంలో, దశాబ్దాలుగా అక్రమ చొరబాట్లపై ఆందోళనలు కొనసాగుతున్నందున ఇటువంటి చర్య కేవలం పరిపాలనాపరమైనదే కాకుండా అత్యవసరం కూడా.

చొరబాటుపై చర్చకు మళ్లీ ప్రాధాన్యత

సంవత్సరాలుగా, ముఖ్యంగా పొరుగు దేశమైన బాంగ్లాదేశ్ నుండి జరుగుతున్న అక్రమ చొరబాటు సమస్య బెంగాల్ రాజకీయ చర్చను ప్రభావితం చేస్తూ వస్తోంది. దీనిని తరచుగా కేవలం వాక్చాతుర్యంగా కొట్టిపారేసినప్పటికీ, ఎస్ఐఆర్ సమయంలో జరిగిన భారీ స్థాయిలో తొలగింపులు ఈ అంశాన్ని తిరిగి తీవ్ర చర్చకు తీసుకువచ్చాయి. భారతీయ జనతా పార్టీ ఈ చర్యను ఎంతో కాలంగా జరగాల్సిన దిద్దుబాటు చర్యగా అభివర్ణించింది. అనియంత్రిత చొరబాటు అనేక జిల్లాల్లో జనాభా స్వరూపాన్ని మార్చడమే కాకుండా, ఓటర్ల జాబితాల సమగ్రతను కూడా దెబ్బతీసిందని ఆ పార్టీ నాయకులు వాదించారు. వారి దృష్టిలో, ఎస్ఐఆర్ అనేది న్యాయాన్ని పునరుద్ధరించడం. అక్రమ వలసల వల్ల అసలైన పౌరుల ప్రయోజనాలు దెబ్బతినకుండా చూడటం కోసమే.

అనియంత్రిత చొరబాటు అనేక జిల్లాల్లో జనాభా స్వరూపాన్ని మార్చడమే కాకుండా, ఓటర్ల జాబితాల సమగ్రతను కూడా దెబ్బతీసిందని దాని నాయకులు వాదించారు. వారి దృష్టిలో, ఎస్ఐఆర్ అనేది న్యాయాన్ని పునరుద్ధరించడం, అక్రమ వలసల వల్ల నిజమైన పౌరులు మరుగున పడకుండా చూడటానికి ఉద్దేశించింది. సంవత్సరాలుగా జనాభా మార్పులపై స్పష్టంగా చర్చ జరుగుతున్న ప్రాంతాలలో ఈ వాదనకు ఆదరణ లభించింది. సరిహద్దు జిల్లాలలో, మైనారిటీలు అధికంగా ఉన్న ప్రాంతాలలో, ఈ అంశం ఎన్నికలను దాటి అస్తిత్వం, భూమి, రాజకీయ ప్రాతినిధ్యం గురించిన లోతైన ఆందోళనల వైపు మళ్లింది.

ఓటు బ్యాంకుపై మమతా బెనర్జీ బెంగ

ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఓటర్ల జాబితా సవరణను వ్యతిరేకించి, దానిని భయం, బాధితుల భావనపై కేంద్రీకరించిన రాజకీయ కథనంగా మార్చారు. ఆమె ఈ ప్రక్రియను వివక్షాపూరిత మైనదిగా అభివర్ణించి, దాని అమలును సవాలు చేస్తూ సుప్రీంకోర్టును కూడా ఆశ్రయించారు. బహిరంగ సభలలో, ఈ సవరణ మైనారిటీలు, బలహీన వర్గాలను లక్ష్యంగా చేసుకుందని ఆరోపిస్తూ, దీనిని ప్రజాస్వామ్య హక్కులపై దాడిగా ఆమె అభివర్ణించారు. కానీ ఈ స్పందన రాజ్యాంగపరమైన ఆందోళన కంటే రాజకీయ ఒత్తిడిని ఎక్కువగా చూపించింది. దశాబ్దానికి పైగా, బెంగాల్‌లో మమతా బెనర్జీ రాజకీయాలు మైనారిటీల ఏకీకరణ ,సంక్షేమ ఆధారిత సమీకరణపై ఎక్కువగా ఆధారపడి ఉన్నాయి. అందువల్ల, ఓటర్ల జాబితాలను పరిశీలించే ఏ ప్రయత్నమైనా, ఆమె జాగ్రత్తగా నిర్మించుకున్న ఓటు బ్యాంకుకు నేరుగా ముప్పు కలిగిస్తుంది.

ఆమె తరచుగా భావోద్వేగభరితంగా, ఘర్షణ పూరితంగా మాట్లాడిన తీరు ఒక సాంకేతిక ప్రక్రియను భారీ రాజకీయ ఉద్యమంగా మార్చేసింది. తొలగింపు ప్రక్రియను లక్షిత బహిష్కరణతో పోల్చిన ఆమె ప్రకటనలు, అప్పటికే ఉద్రిక్తంగా ఉన్న వాతావరణానికి ఆజ్యం పోశాయి. అయినప్పటికీ, ఈ వ్యూహం ఆమె పాలనలోని వైరుధ్యాలను కూడా బయటపెట్టిందని చాలామంది నమ్ముతున్నారు. చొరబాటు, ఎన్నికల సమగ్రత వంటి సమస్యలను పరిష్కరించడానికి బదులుగా, ఆమె స్పందన ప్రజలను వక్కదారి పట్టించే ప్రయత్నంగా కనిపించింది.

పాలనను కప్పేసిన అస్తిత్వ రాజకీయాలు

ఎస్ఐఆర్ ప్రక్రియ ఎన్నికల ప్రచారంపై గణనీయమైన ప్రభావాన్ని చూపింది. నిరుద్యోగం, అవినీతి, పారిశ్రామిక స్తబ్ధత, పాలన వైఫల్యాలు వంటి సాంప్రదాయ సమస్యలు వెనకబడిపోయాయి. బీజేపీ మొదట్లో టీఎంసీ ప్రభుత్వంపై ఉన్న అవినీతి స్కామ్‌లు, శాంతిభద్రతల సమస్యలతో సహా ఆరోపణలను హైలైట్ చేయాలని ప్రణాళిక వేసింది. దానికి ప్రతిగా టీఎంసీ, తమ సంక్షేమ పథకాలను,

దీదీ పరాజయానికి తోడ్పాటు

మమతా బెనర్జీని పేదల పక్షపాతి నాయకురాలిగా ప్రచారం చేసుకోవడానికి ప్రయత్నించింది. అయితే, ఓటర్ల తొలగింపుల స్థాయి చర్చను పూర్తిగా మార్చేసింది. టీ దుకాణాల్లో, మార్కెట్లలో, పట్టణ ప్రాంతాల్లో అత్యధికంగా చర్చించిన అంశం అభివృద్ధి కాదు, అస్తిత్వం.

కీలకమైన ప్రాంతాలపై ప్రభావం

ఎస్ఐఆర్ ప్రభావం ముఖ్యంగా ఉత్తర 24 పరగణాలు, ముర్షిదాబాద్ ,దక్షిణ బెంగాల్‌లోని కొన్ని ప్రాంతాల వంటి జిల్లాల్లో స్పష్టంగా కనిపించింది. అనేక నియోజకవర్గాల్లో, తొలగించిన ఓటర్ల సంఖ్య గత ఎన్నికల విజయ మార్జిన్‌లను మించిపోయింది. దీంతో ఫలితం అత్యంత అనూహ్యంగా మారింది. రాజకీయంగా సున్నితమైన, అధిక సంఖ్యలో శరణార్థులు ఉన్న మతువా ప్రాంతం ఒక కీలకమైన పోరాట క్షేత్రంగా మారింది. పౌరసత్వ గుర్తింపు కోసం ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న అనేక కుటుంబాలు అనిశ్చితిలో చిక్కుకున్నాయి. ఇది విధేయతలు మారుతూ, వర్గాలు చీలిపోవడంతో ఒక సంక్లిష్టమైన రాజకీయ పరిస్థితిని సృష్టించింది. కోల్‌కతా వంటి పట్టణ కేంద్రాలలో కూడా గణనీయమైన సంఖ్యలో ఓటర్ల పేర్లు తొలగింపునకు నోచుకున్నాయి. దీంతో సంప్రదాయ కంచుకోటలు సైతం పోటీ క్షేత్రాలుగా మారాయి. ఒక్క కోల్‌కతా నగరంలోనే దాదాపు 7 లక్షల పేర్ల తొలగింపు ఎన్నికల సమీకరణాలను నాటకీయంగా మార్చేసింది. సవరించిన ఓటర్ల జాబితాల ప్రచురణ రాష్ట్రవ్యాప్తంగా విస్తృత నిరసనలకు దారితీసింది. సరైన పత్రాలు ఉన్నప్పటికీ తమను అన్యాయంగా తొలగించారని ఆరోపిస్తూ అనేక జిల్లాల్లో ప్రజలు వీధుల్లోకి వచ్చారు. రోడ్ల దిగ్బంధనాలు, ప్రదర్శనలు, అధికారులతో ఘర్షణలు కూడా ప్రజల ఆందోళన స్థాయిని స్పష్టం చేశాయి. కొన్ని ప్రాంతాలలో ఉద్రిక్తతలు పెరిగాయి. ఇది ఈ సమస్యతో ముడిపడి ఉన్న లోతైన భావోద్వేగ, రాజకీయ ప్రాముఖ్యతను ప్రతిబింబించింది. అదే సమయంలో, భారత ఎన్నికల సంఘం ఒక సమీక్ష ప్రక్రియను ప్రారంభించి, ట్రిబ్యునల్ యంత్రాంగాల ద్వారా లక్షలాది పేర్లను పునరుద్ధరించింది. అయినప్పటికీ, బహిష్కరణకు గురయ్యామనే భావన కొనసాగుతూ, ఓటర్ల మనోభావాలను అనూహ్య రీతిలో ప్రభావితం చేసింది.

అధిక హాజరు అధిక ప్రాముఖ్యతకు ప్రతిబింబం

చాలా మంది ఓటర్లకు, తమ ఓటు హక్కును వినియోగించుకోవడం అనేది కేవలం ఒక ప్రజాస్వామ్య విధి కంటే ఎక్కువైంది. అది తమ గుర్తింపు, పౌరసత్వానికి సంబంధించిన ఒక ప్రతీకాత్మక ప్రకటనగా పరిణమించింది. భవిష్యత్తులో తమను వెలివేస్తారనే భయం ప్రజలను పెద్ద సంఖ్యలో పోల్గొనేలా చేసింది. ఇది ఎన్నికల ఫలితానికి మరో సంక్లిష్టతను జోడించింది. సారాంశం ఏమిటంటే, బెంగాల్ ఎన్నికలు రెండు తీవ్ర విరుద్ధమైన కథనాల ఘర్షణగా పరిణమించాయి. బీజేపీ తనను తాను ఎన్నికల సమగ్రత, జాతీయ భద్రత పరిరక్షకురాలిగా నిలబెట్టు కుంది, చొరబాటును పరిష్కరించడం, వ్యవస్థాగత లోపాలను సరిదిద్దడం వంటి వాటి ఆవశ్యకతను నొక్కి చెప్పింది. మమతా బెనర్జీ నేతృత్వంలోని టీఎంసీ, ఈ సమస్యను హక్కులు, రక్షణకు సంబం ధించినదిగా చిత్రీకరించి, తాము బాధితుల మనే కథనం ద్వారా తన ప్రధాన మద్దతుదారులను ఆకట్టుకుంది. అయితే, టీఎంసీ వైఖరి సంవత్సరాల తరబడి మైనారిటీలను బుజ్జగించే రాజకీయాలను చూపిస్తుంది. ఇక్కడ ఎన్నికల సమీకరణాలు తరచుగా సంస్థాగత సమగ్రతను మరుగుపరుస్తాయి. పెరుగు తున్న ఆందోళనలు ఉన్నప్పటికీ, చొరబాటు సమస్యను అంగీకరించడానికి విముఖత చూపడం అనేది ఓటు బ్యాంకులను కాపాడుకోవడానికి ఉద్దేశించిన ఒక వ్యూహాత్మక ఎంపికగా కనిపిస్తోంది.

రాజకీయాలకు అతీతంగా: ప్రజాస్వామ్య సమగ్రత ప్రశ్న

ఎస్ఐఆర్ వివాదం బెంగాల్‌లో ప్రజాస్వామ్య పనితీరుపై లోతైన ప్రశ్నలను లేవనెత్తింది. ఒక స్థాయిలో, ఇది సంక్లిష్టమైన, గతిశీలమైన సమాజంలో కచ్చితమైన ఓటర్ల జాబితాలను నిర్వహించడంలో ఉన్న సవాళ్లను బహిర్గతం చేసింది. మరో స్థాయిలో ముఖ్యంగా అత్యంత కీలకమైన ఎన్నికలలో పరిపాలనా ప్రక్రియలు ఎలా రాజకీయమయం కాగలవో ఇది స్పష్టం చేసింది. అయినప్పటికీ, మూల సూత్రం స్పష్టంగానే ఉంది. స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికలకు స్వచ్ఛమైన, కచ్చితమైన ఓటర్ల జాబితా అత్యవసరం. అది లేకుంటే ప్రజాస్వామ్య ప్రాతినిధ్యపు పునాదులే బలహీనపడతాయి. అయితే, కచ్చితంగా చెప్పగలిగేది ఏమిటంటే, 2026 ఎన్నికలు బెంగాల్ రాజకీయ చర్చను మౌలికంగా మార్చివేశాయి. దృష్టి కేవలం పరిపాలన నుంచే కాకుండా, గుర్తింపు, పౌరసత్వం, సంస్థాగత జవాబుదారీతనం వంటి లోతైన ప్రశ్నల వైపు మళ్లింది. ఆ కోణంలో చూస్తే, ఎస్ఐఆర్ కేవలం ఒక విధానపరమైన ప్రక్రియ మాత్రమే కాదు. అది బెంగాల్ రాజకీయ ప్రయాణంలో ఒక కీలక ఘట్టంగా మారింది. ఇబ్బందికరమైనప్పటికీ అవసరమైన చర్చలకు అది దారి తీసింది. మమతాబెనర్జీ 15 ఏళ్ల అరాచక పాలనకు తెరదించింది. ★



పశ్చిమబెంగాల్ 293/294*	
పార్టీ	సీట్లు
బీజేపీ	206
టీఎంసీ	81
కాంగ్రెస్	2
ఏజేయూపీ	2
సీపీఎం	1
ఏఐఎస్ఎఫ్	1

* మే 24న ఫాల్తా నియోజకవర్గానికి ఓట్ల లెక్కింపు

అసోం 126

పార్టీ	సీట్లు
బీజేపీ	82
కాంగ్రెస్	19
బీఓపీఎఫ్	10
ఏజీపీ	10
ఏఐయూడీఎఫ్	2
ఆర్‌జేఆర్‌డీ	2
టీఎంసీ	1

శతకం తోడుగా హ్యాట్రిక్

అసోంలో ఓటర్లు భారతీయ జనతా పార్టీ (బీజేపీ)ని, దానితో పాటు హిమంత బిస్వ శర్మను నిర్ణయాత్మకంగా ఎన్నుకున్నారు. 2016లో సర్బానంద సోనోవాల్ నాయకత్వంలో తొలి సారిగా బీజేపీ విజయం సాధించింది. ఆ తర్వాత ముఖ్యమంత్రి హిమంత బిస్వ శర్మ నాయకత్వంలో రెండుసార్లు విజయం దక్కించుకుంది. దీంతో బీజేపీ రాష్ట్రంలో వరుసగా మూడోసారి అధికారాన్ని చేజిక్కించుకున్నట్లయింది. ఈ విజయాన్ని శర్మ స్వయంగా "శతకంతో కూడిన హ్యాట్రిక్"గా అభివర్ణించారు. 126 మంది సభ్యులున్న అసెంబ్లీలో బీజేపీ నేతృత్వంలోని కూటమి 102 సీట్లను కైవసం చేసుకోవడంతో, అసోం గతంలో కంటే ఎక్కువగా పార్టీ సైద్ధాంతిక, సంస్థాగత పరిధిలో పటిష్టంగా పాతుకు పోయింది. 2021లో బీజేపీకి వచ్చిన 60 సీట్లతో పోల్చిన ప్పుడు ఈ పెరుగుదల స్థాయి ఆశ్చర్యకరంగా ఉంది. కాంగ్రెస్ నేతృత్వం లోని ప్రతిపక్షం, దానికి జతగా రైజోర్ దళ్, అస్సాం జాతీయ పరిషత్, వామపక్ష పార్టీలు కలిసికట్టుగా సవాలు విసరడంలో విఫలమయ్యాయి. ముఖ్యంగా కాంగ్రెస్‌కు ఈ ఫలితం తీవ్ర నిరాశను కలిగించింది. ఆ పార్టీ కేవలం 19 సీట్లను మాత్రమే దక్కించుకో గలిగింది, 2021లో సాధించిన 29 సీట్ల కన్నా మరింత దిగజారింది. లోక్‌సభలో విపక్ష ఉపనాయకుడు, అసోం రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు గౌరవ్ గోగోయ్‌కు పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. జోర్హాట్ నుంచి తొలిసారి అసెంబ్లీ ఎన్నికల బరిలో దిగిన ఆయన బీజేపీ అభ్యర్థి హితేంద్ర నాథ్ గోస్వామి చేతిలో 23,182 ఓట్ల తేడాతో ఓడిపోయారు. మూడుసార్లు పార్లమెంట్ సభ్యుడిగా ఎన్నికైన గోగోయ్‌కు ఈ ఓటమి 2016 నుండి రాష్ట్రంలో పార్టీ విస్తృత పతనాన్ని స్పష్టం చేస్తోంది.



తమిళనాడు 234

పార్టీ	సీట్లు
టీవీకే	108
డీఎంకే	59
అన్నాడీఎంకే	47
కాంగ్రెస్	5
పీఎంకే	4
ఐయూఎంఎల్	2
సీపీఐ	2
సీపీఎం	2
వీసీకే	2
బీజేపీ	1
డీఎండీకే	1
ఏఎంఎంకేఎంఎన్‌కేజెడ్	1

తంబీల దిక్కులేనితనం!

మరీ 8 గ్రాముల బంగారానికి, ఎంత పరిణామంలో ఉంటుందో తెలియని స్వర్ణపుటుంగరానికి తమిళులు పడి పోయారా? అని అడిగితే అవుననే సమాధానం వస్తుంది. సీ జోసెఫ్ విజయ్ అలియాస్ విజయ్ అనే నటుడు తమిళ వెట్రి కళగం-టీవీకే అనే పార్టీ పెట్టిన రెండేళ్లకే ఆ పార్టీకి అసెంబ్లీలో 108 సీట్లను బంగారుపళ్లెంలో పెట్టి అప్పగించిన ప్రజల తొందరపాటుకు కాలమే తగిన సమాధానం చెబుతుంది. భూమి, పర్వతాలతో పాటే తమ భాష ఆవిర్భవించిందని చెప్పుకునే తమిళులు తాజా ఎన్నికల్లో ఇలాంటి ఒక తీర్పును ఇవ్వడం ద్వారా రాజకీయ చైతన్యంలోనూ, సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార, వ్యవహారాల పరిరక్షణలో తాము ఎంతగా వెనుకబడి ఉన్నదీ చెప్పకనే చెప్పారు. సనాతన ధర్మాన్ని మహమ్మారి తరహాలో నిర్మూలించాలంటూ హిందుత్వంపై ద్వేషాన్ని వెళ్లగక్కడంతో పాటు మదురైలో తిరుపురన్‌కుండ్రమ్ పర్వతక్షేత్రం వద్ద కార్తీక దీపాన్ని వెలిగించే విషయంలో హిందువులను అడుగడుగునా అడ్డుకున్న డీఎంకే ప్రభుత్వాన్ని గద్దె దించడం వరకు ఓటర్ల తీర్పు సబబుగానే ఉంది. కానీ అదే సమయంలో దిగిపోయిన డీఎంకే భావజాలాన్ని సంతరించుకున్న టీవీకేకు అత్యధిక స్థానాలను కట్టబెట్టడం ద్వారా తమిళులు వారి దిక్కులేనితనాన్ని ప్రదర్శించుకోవడంతో పాటు మహోన్నతమైన తమ వారసత్వ సంపదను భారతీయతకు ఏ మాత్రం చోటివ్వని పార్టీకి తాకట్టు పెడుతున్నారేమో అని అనిపిస్తోంది. అదే జరిగితే తమిళ సంస్కృతి సంప్రదాయాలు, ఆచార, వ్యవహారాలకు అంతకన్నా ఘోరమైన అన్యాయం మరొకటి ఉండదు.

పుదుచ్చేరి 30

పార్టీ	సీట్లు
ఏఐఎన్ఆర్‌సీ	12
డీఎంకే	5
బీజేపీ	4
టీవీకే	2
కాంగ్రెస్	1
ఎల్‌జేకే	1
ఇతరులు	5

సంకీర్ణ ధర్మానికి పట్టం

పుదుచ్చేరి ఎన్నికల ఫలితాలు పాలనలో సంకీర్ణ ధర్మానికి పట్టం కట్టాయి. కేంద్రంలోనూ, కేంద్రపాలిత ప్రాంతం లేదా రాష్ట్రంలోనూ ఒకే కూటమి అధికారంలో ఉంటే అది ప్రజాసంక్షేమానికి, అభివృద్ధికి కట్టుబడి ఉందని చెప్పడానికి ఒక నిదర్శనంగా పుదుచ్చేరి నిలిచింది. ఈ సారి ఎన్నికల్లో ఏఐఎన్ఆర్‌సీ, బీజేపీలతో కూడిన ఎన్డీయే కూటమి 18 సీట్లను దక్కించుకుంది. ఇరుపక్షాలు సంకీర్ణ ధర్మానికి కట్టుబడి ఉన్న కారణంగానే ఇది సాధ్యమైంది. అదే సమయంలో డీఎంకే-కాంగ్రెస్ కూటమి 6 స్థానాలకు పరిమితమైంది. ఈ విజయానికి డబుల్ ఇంజిన్ సర్కార్ దోహదపడింది. దీనికి 1990 నుంచి ఎమ్మెల్యేగా ఉంటూ ఆ తర్వాత ముఖ్యమంత్రిగా అవతరించిన ఏఐఎన్ఆర్‌సీ పార్టీ అధినేత రంగ సామి రాజకీయ ప్రస్థానం ఎంతగానో తోడ్పాటును ఇచ్చింది. కాంగ్రెస్ పార్టీతో వచ్చిన విభేదాల కారణంగా 2008లో సీఎం పదవి నుంచి ఆయన వైదొలిగారు. 2011 అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్‌ను వీడి ఏఐఎన్ఆర్‌సీ పార్టీని ప్రారంభించారు. పార్టీ విజయంతో 2016 దాకా సీఎంగా ఉన్నారు. అదే సంవత్సరం జరిగిన ఎన్నికల్లో పార్టీకి 8 సీట్లు మాత్రమే దక్కడంతో పదవికి రాజీనామా చేశారు. 2021 వరకు విపక్ష నేతగా ఉన్నారు. 2021 ఎన్నికల్లో ఎన్డీయే కూటమిలో చేరి విజయాలబాట పట్టారు. నాల్గవసారి సీఎంగా ప్రమాణస్వీకారం చేశారు. కేంద్రంలో ప్రభుత్వాన్ని నడుపుతున్న పార్టీ ఇక్కడి(పుదుచ్చేరి) ప్రభుత్వంలో భాగమైతేనే అభివృద్ధి జరుగుతుందని ఐదోసారి సీఎంగా ప్రమాణం చేయడానికి సిద్ధమవుతున్న రంగసామి స్పష్టం చేశారు.

ముగ్గురు మొనగాళ్లు

ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో పశ్చిమబెంగాల్, అసోంలో బీజేపీ ఘన విజయం సాధించడం.. తమిళనాడులోనూ ఓటు షేర్ పెరగడంతో.. ఇప్పుడు బీజేపీ గురించే దేశవ్యాప్తంగా చర్చ జరగుతోంది. ఇదే కాదు అటు కేరళలోనూ కమలం సరికొత్త శకానికి నాంది పలికింది. దశాబ్దాలుగా ఎల్డీఎఫ్ , యూడీఎఫ్ మధ్య సాగుతున్న ద్విధ్రువ పోరాటంలోకి భారతీయ జనతా పార్టీ... ఒక నిర్ణయాత్మక శక్తిగా ప్రవేశించింది. పదేళ్ల నిరీక్షణ తర్వాత కేరళ అసెంబ్లీలో బీజేపీ ఖాతా తెరవడమే కాకుండా ఏకంగా మూడు కీలక స్థానాలను కైవసం చేసుకోవడం ఆ రాష్ట్ర రాజకీయ సమీకరణాలను మార్చే ప్రక్రియకు నాంది పలికింది.

కేరళలో బీజేపీకి చోటు లేదని, ఆ పార్టీ ఇక్కడ ఒక్క సీటు కూడా గెలవలేదని సవాల్ చేశాయి కాంగ్రెస్, సీపీఎం...! ఈ సవాళ్లను తిప్పికొట్టిన బీజేపీ... మూడు స్థానాల్లో జయకేతనం ఎగుర వేసింది. ఇందులో మొదటిది నేమోం. రాజధాని తిరువనంతపురంలోని అత్యంత కీలకమైన ఈ స్థానంలో బీజేపీ కేరళ అధ్యక్షుడు రాజీవ్ చంద్రశేఖర్ తన సమీప అభ్యర్థిపై 4,978 ఓట్ల తేడాతో విజయం సాధించారు. 2016లో ఓ. రాజగోపాల్ ద్వారా బీజేపీ ఇక్కడ గెలిచినప్పటికీ, 2021లో ఈ స్థానాన్ని కోల్పోయింది. మళ్లీ ఇప్పుడు రాజీవ్ చంద్రశేఖర్ గెలుపుతో ఈ నియోజకవర్గం బీజేపీకి "కేరళ గుజరాత్"గా మారిందని భావిస్తున్నారు విశ్లేషకులు. ఇక రెండోది చాతన్నూర్... ఇక్కడ బీబీ గోపకుమార్ 4,398 ఓట్ల మెజారిటీతో విజయం సాధించి అందరినీ ఆశ్చర్యపరిచారు. నిలకడైన ఓటు బ్యాంకును పెంచుకుంటూ వచ్చిన బీజేపీ ఈసారి విజయ తీరాలకు చేరింది. ఇక మూడోది కాళకూటం. ఇక్కడ అత్యంత ఉత్కంఠభరితంగా సాగిన పోరులో కేంద్ర మాజీ మంత్రి వి. మురళీధరన్ కేవలం 428 ఓట్ల స్వల్ప మెజారిటీతో గట్టెక్కారు. ఐటీ హబ్‌గా పేరున్న ఈ ప్రాంతంలో బీజేపీకి లభించిన ఈ విజయం పార్టీ కేడర్‌లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. అయితే, కేంద్ర మంత్రి జార్జ్ కురియన్ కంజిరప్పల్లిలో మూడో స్థానానికే పరిమితం కావడం పార్టీకి కొంత నిరాశ కలిగించినా.... మూడు స్థానాల గెలుపు అనేది కేరళలో బీజేపీ ఒక ప్రత్యామ్నాయ శక్తిగా ఎదిగిందనడానికి నిదర్శనం. మొత్తంగా ఈసారి ఎన్నికల్లో బీజేపీ ఓటు బ్యాంక్ 11. 42 శాతం వచ్చింది. ఇది 20 నుంచి 25 శాతానికి పెంచుకోగలితే... కేరళంలో బీజేపీ అధికారం ఖాయంగా కనిపిస్తోంది.

కేరళ	140
పార్టీ	సీట్లు
కాంగ్రెస్	63
సీపీఎం	26
ఐయూఎంఎల్	22
సీపీఐ	8
కేఈసీ	7
ఆర్ఎస్పీ	3
బీజేపీ	3
ఆర్‌జేడీ	1
ఆర్ఎంపీఓఐ	1
కేఈజీ(జే)	1
సీఎంపీకేఎస్‌సీ	1
స్వతంత్రులు	4

ఇప్పటి వరకు బీజేపీని కేవలం 'హిందూత్వ' పార్టీగా ముద్రవేసి దూరంగా ఉంచిన కేరళంలో పరిస్థితులు మారుతున్నాయి. ముఖ్యంగా క్రైస్తవ మైనారిటీలను ఆకట్టుకోవడంలో బీజేపీ అనుసరిస్తున్న మైనారిటీ అప్పీల్' వ్యూహం సత్ఫలితాలను ఇస్తోంది. మధ్య కేరళంలో ప్రభావవంతంగా ఉండే కాథలిక్ చర్చిలు, ఇతర క్రైస్తవ వర్గాలపై బీజేపీ దృష్టిసారించి చాలి. వాస్తవానికి 2024 లోక్‌సభ ఎన్నికల్లో త్రిస్సూర్ లోక్‌సభ స్థానం నుండి సురేష్ గోపి విజయం సాధించడం కేవలం ఒక సీటు గెలుపు మాత్రమే కాదు, అది బీజేపీ భావజాలం కేరళ గడ్డపై లోతుగా పాతుకుపోయిందనడానికి నిదర్శనం. ఇప్పుడు హిందూ ఓటు బ్యాంకుకు తోడుగా క్రైస్తవ ఓట్లు తోడైతే, బీజేపీ విజయావకాశాలు గణనీయంగా పెరుగుతాయి. పట్టణ ఓటర్లు, విద్యావంతులు క్రమంగా బీజేపీ వైపు మళ్లుతున్నారని చెప్పడానికి ఇదో సంకేతం.

గతంలో కేరళ బీజేపీ నాయకత్వంపై అనేక విమర్శలు ఉండేవి. కానీ రాజీవ్ చంద్రశేఖర్ అధ్యక్షతన పార్టీ ఒక కొత్త రూపును సంతరించుకుంది. పార్టీ యంత్రాంగాన్ని క్షేత్రస్థాయి నుండి బలోపేతం చేయడంలో ఆయన కార్పొరేట్ శైలి వ్యూహాలను అమలు చేస్తున్నారు. ఈ ఎన్నికల ఫలితాలు జాతీయ రాజకీయాలపై కూడా ప్రభావం చూపే అవకాశం ఉంది. రాబోయే ఐదేళ్లు కేరళ అసెంబ్లీలో బీజేపీ సభ్యుల గళం వినిపించనుండటం, ఒక పక్క యూడీఎఫ్ పాలన, మరోపక్క బలహీన పడిన ఎల్డీఎఫ్ – ఇవన్నీ కేరళను కొత్త రాజకీయ ప్రయోగశాలగా మార్చబోతున్నాయి.

ఇప్పటికీ 45 శాతానికి పైగా ముస్లిం, క్రైస్తవ జనాభా ఉంది. బీజేపీని ఒక మతతత్వ పార్టీగా చిత్రీకరించడంలో ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్ విజయవంతం అవుతున్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో బీజేపీ ...ఓట్ల శాతంగా చూస్తే 3వ స్థానంలో ఉంది. కానీ సీట్లు పరంగా చూస్తే 7వ స్థానంలో ఉంది. ఇప్పటికిప్పుడు మొదటి రెండో స్థానానికి రావడం అంత సులభమైన పని కాదు. అయితే అసాధ్యమేమీ కాదు. అసంతృప్తి ఓట్లను కాంగ్రెస్ వైపు వెళ్లకుండా తన వైపు తిప్పుకోవడంలో విజయం సాధిస్తేనే బీజేపీ చరిత్ర తిరగరాస్తుంది. దేవభూమిలో కమల వికాసం సాధ్యమేనని బీజేపీ కేడర్ కూడా బలంగా నమ్మకంగా ఉంది. ఈసారి నిర్ణయాత్మక శక్తి కాకపోయినా... వచ్చే ఎన్నికల్లో... కేరళంలో కషాయ జెండా ఎగరవేయడం సాధ్యమేనంటున్నారు కమల నాథులు. రాజీవ్ చంద్రశేఖర్ అన్నట్లుగా ఇది కేవలం ప్రారంభం మాత్రమే...!

మేనెకుర్తి శివకుమార్
సీనియర్ జర్నలిస్ట్, 9912365885

డిజిటల్ అరెస్టులతో ప్రమేయం ఉన్న 9,400 ఖాతాలను రద్దు చేసినట్టు ప్రముఖ సోషల్ మీడియా సంస్థ వాట్సప్ సుప్రీంకోర్టుకు తెలియపరిచింది. వినియోగదారుల రక్షణ కోసం పలు ఫీచర్లను ప్రవేశపెట్టినట్టు వెల్లడించింది. ముఖ్యంగా ప్రొఫైల్ పిక్చర్‌లలో అధికారిక పోలీసు లేదా ప్రభుత్వ చిహ్నాలను ఉపయోగిస్తున్న ఖాతాలను తొలగించే లోగో డిటెక్షన్ వ్యవస్థలు తీసుకొచ్చినట్టు తెలిపింది. కొత్తగా క్రియేట్ చేసిన వాట్సప్ అకౌంట్ల నుంచి కాల్ వస్తే యూజర్లను హెచ్చరించే ఫీచర్ తీసుకురానున్నట్టు వెల్లడించింది. అనుమానాస్పద కాల్స్ వచ్చినప్పుడు వారి ప్రొఫైల్ ఫొటోలు కనిపించకుండా అయాచితంగా దాచి ఉంచే ప్రక్రియను త్వరలో ప్రవేశపెట్టనున్నట్టు తెలిపింది. ఫోన్‌లో కేవైసీ పూర్తయిన సిమ్ కార్డు ఉంటేనే వాట్సప్ పనిచేసేలా చర్యలు చేపడుతున్నట్టు వెల్లడించింది.

డిజిటల్ ఖాతాలు

ఆధునిక సాంకేతికత పెరుగుతున్నా కొద్దీ అదే స్థాయిలో మోసాలు కూడా అధికమవుతున్నాయి. సాంకేతికతను ప్రజా ప్రయోజనాలకోసం వినియోగిస్తే మన సమాజానికి అద్భుతమైన సేవలందుతాయి. అయితే అదే సాంకేతికతను దుర్వినియోగపరిస్తే ప్రజలు వంచనకు గురవుతారు. ఇటీవల దేశంలో అధికమైన డిజిటల్ మోసాలకు సాధారణ ప్రజలు మొదలుకొని ప్రముఖులు కూడా బాధితులుగా మారుతున్నారు. మనం ఉన్నచోటనే మనల్ని అరెస్టు చేస్తున్నట్టు దొంగ కేసుల్ని, తప్పుడు పత్రాలతో నమ్మబలికి మోసాలకు పాల్పడుతున్నారు. ఆలోచించుకునే లోపలే మన ఖాతాల్లో డబ్బులను తస్కరిస్తున్నారు. లేకపోతే మన కుటుంబ సభ్యులకు, ఆప్తమిత్రులకు ఏదో ఆపద వచ్చిందని, వారు ఏదో తప్పుడు కేసుల్లో ఇరుక్కున్నారని బెదిరిస్తూ ఫోన్లు చేసి మనల్ని భయభ్రాంతులకు గురిచేసి డబ్బులు కాజేస్తున్నారు. ప్రభుత్వం ఇలాంటి మోసాలను అరికట్టేందుకు విస్తృతంగా చర్యలు తీసుకుంటున్న దశలో అదే స్థాయిలో మోసగాళ్లు కూడా కొత్తకొత్త విధానాలతో రెచ్చిపోవడంతో బాధితుల సంఖ్య కూడా పెరుగుతోంది. సాంకేతిక మోసాలకు అదే సాంకేతికతతో చెక్ పెట్టేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శాయశక్తుల ప్రయత్నిస్తున్న సయమంలో ప్రజలు కూడా అప్రమత్తతతో మోసపోకుండా ఉంటేనే ఇలాంటి దారుణాలకు ముగింపు పలకవచ్చు.

'డిజిటల్ అరెస్ట్' మోసాలు దేశవ్యాప్తంగా తీవ్రమైన ఆందోళనకు కారణమవుతున్నాయి. ఫోన్ కాల్స్, వీడియో కాల్స్ ద్వారా ప్రజలను 'అరెస్ట్' చేశామని నమ్మించి లక్షల నుంచి కోట్ల రూపాయలు దోచుకునే ఈ సైబర్ నేరాలు ఇప్పుడు రాష్ట్రాల సరిహద్దులు దాటి అంతర్జాతీయ స్థాయిలో వ్యాపిస్తున్నాయి. ఇది కేవలం టెక్నాలజీ ఆధారిత మోసం మాత్రమే కాదు. ఇది మానసికంగా బాధితులను కట్టడి చేసే ఒక సిస్టమాటిక్ నేర విధానం. "మీపై కేసు ఉంది. మీపై అరెస్టు వారెంట్ ఉంది. మిమ్మల్ని అరెస్టు చేస్తున్నాం.." అంటూ ఈ మోసగాళ్లు బాధితుల మనసులో భయాన్ని నాటేస్తారు. సీబీఐ, ఈడీ, ఐటీ, ఎన్ఐఏ, పోలీస్ వంటి అధికారిక సంస్థల పేర్లు చెబుతూ భయపెడుతూ మోసం చేస్తున్నారు. మొదట ఒక సాధారణ కాల్‌తో ప్రారంభమయ్యే ఈ మోసం, తరువాత వీడియో కాల్ ద్వారా 'కస్టడీ'లో ఉన్నట్టుగా చూపిస్తూ గంటల నుంచి రోజులవరకూ బాధితులను ఒంటరిగా ఉంచుతుంది. ఈ సమయంలో మోసగాళ్లు బాధితులను ఇతరులతో మాట్లాడనివ్వరు, ఫోన్ కట్ చేయనివ్వరు, చివరికి 'ఎంక్వైరీ కోసం' అని చెబుతూ 'సేఫ్ అకౌంట్‌కు' డబ్బు ట్రాన్స్‌ఫర్ చేయిస్తూ పూర్తిగా మోసం చేస్తారు. ఈ మోసాల నిర్మాణం చూస్తే ఇది యాదృచ్ఛికంగా జరిగే మోసం కాదని స్పష్టమవుతుంది. క్రమబద్ధమైన నెట్‌వర్క్. అక్రమంగా బాధితుల వ్యక్తిగత డేటా, వివరాలు సేకరించి కాల్ సెంటర్‌ల మాదిరిగా పనిచేసే గ్యాంగ్‌లు, నకిలీ డాక్యుమెంట్లు తయారు చేసే వ్యక్తులు, బ్యాంక్ ఖాతాల ద్వారా డబ్బు మళ్లించే మధ్యవర్తులు ఇలా ఒక వ్యవస్థ ఈ నేరాల వెనుక పనిచేస్తోంది.

భారతదేశంలో రాష్ట్రాల వారీగా ఈ మోసాల విస్తృతి పరిశీలిస్తే పరిస్థితి ఎంత తీవ్రమో అర్థమవుతుంది. మహారాష్ట్రలో ముఖ్యంగా ఆర్థిక రాజధాని ముంబై నగరం ఈ మోసాలకు కీలకమైన కేంద్రంగా మారింది. 2025లో ముంబైలో 'డిజిటల్ అరెస్ట్' తరహా మోసాల ద్వారా బాధితులు రూ.150 కోట్లకు పైగా మోసపోయారనే గణాంకాలు ఉన్నాయి. తెలంగాణ రాజధాని ఐటీ నగరం హైదరాబాద్‌లో 2024లో 3,000కు పైగా కేసులు నమోదు కాగా బాధితులు 170 కోట్ల రూపాయలకు పైగా నష్టం నష్టపోయారు. భాగ్యనగరంలో 2025లో కూడా 1,000కు పైగా కేసులు నమోదై రూ70 కోట్లకుపైగా నష్టపోయారు. కర్ణాటకలో బెంగళూరు నగరం ఐటీ ప్రొఫెషనల్స్‌ను లక్ష్యంగా చేసుకుని డిజిటల్ మోసాలకు పాల్పడుతున్నారు. దేశ రాజధాని ఢిల్లీలో ఉన్నత వర్గాలు, వ్యాపారవేత్తలు బాధితులవుతున్నారు. తమిళనాడు, కేరళ, ఆంధ్రప్రదేశ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో కూడా ఈ మోసాలు విస్తరిస్తున్నాయి. ఈ మోసాలు ఒక్క మన దేశానికే పరిమితం కాలేదు. అంతర్జాతీయ స్థాయిలో కూడా పెరుగుతున్నాయి. యునైటెడ్ స్టేట్స్, యూనైటెడ్ కింగడమ్, సింగపూర్, చైనా, గల్ఫ్ వంటి దేశాల్లో కూడా ప్రభుత్వ అధికారుల పేర్లతో భారీగా మోసాలు నమోదవుతున్నాయి. డిజిటెల్ మోసాలపై అపప్రమత్తంగా ఉండాలని ఫెడరల్ బ్యూర్ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ వంటి సంస్థలు అన్ని దేశాలకు హెచ్చరికలు జారీ చేస్తున్నాయి.

కేంద్ర ప్రభుత్వం దేశంలో సాంకేతిక మోసాలను అరికట్టేందుకు వేగవంతంగా చర్యలు తీసుకుంటోంది. కేంద్ర హోంమంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నేషనల్ సైబర్ క్రైమ్ పోర్టల్, 1930 హెల్ప్‌లైన్, సిమ్ కార్డుల నియంత్రణ, బ్యాంక్ లావాదేవీల పర్యవేక్షణపై ప్రత్యేక దృష్టి సారించారు. బ్యాంకులు, టెలికాం సంస్థలతో సమన్వయం పెంచి అనుమానాస్పద లావాదేవీలను త్వరగా గుర్తించే విధానాలు అమలు చేస్తున్నారు. ప్రభుత్వంతో పాటు న్యాయస్థానాలు కూడా జోక్యం చేసుకొని ఈ మోసాలను అరికట్టడానికి శాయశక్తులు కృషి చేస్తున్నాయి. కోర్టులకు ప్రభుత్వం సమర్పించిన డేటాను పరిశీలిస్తే ఈ సమస్య తీవ్రత స్పష్టమవుతోంది. డిజిటల్ మోసాలకు సంబంధించిన కేసులపై విచారణ జరుపుతున్న సుప్రీంకోర్టుతో పాటు రాష్ట్రాల

చోరుల రద్దు

హైకోర్టులకు కేంద్ర ప్రభుత్వం సమర్పించిన వివరాలు సమస్య తీవ్రతను తెలియజేయడమే కాకుండా ఆందోళన కలిగిస్తున్నాయి. నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ ద్వారా మాత్రమే గత మూడు సంవత్సరాల్లో 30 లక్షలకు పైగా సైబర్ ఫిర్యాదులు నమోదు అయ్యాయని ప్రభుత్వం న్యాయస్థానాలకు తెలిపింది. ఇందులో అధిక శాతం నమోదైన 'ఇంపర్సనేషన్ స్కాంలు' అంటే పోలీస్, సీబీఐ, ఈడీ వంటి సంస్థల పేర్లతో చేసే మోసాలే ఎక్కువగా కనిపిస్తున్నాయి.

ఆర్థికపరంగా చూస్తే ఈ సైబర్ నేరాలతో దేశవ్యాప్తంగా 20,000 కోట్ల రూపాయలకు పైగా నష్టం జరిగినట్లు కోర్టులకు ప్రభుత్వం సమర్పించిన నివేదికలు సూచిస్తున్నాయి. ఇందులో 'డిజిటల్ అరెస్ట్' వంటి మోసాలు వేగంగా పెరుగుతున్న విభాగంగా గుర్తించబడ్డాయి. అదే సమయంలో 1930 హెల్ప్‌లైన్ ద్వారా వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా సుమారు 3,000 నుంచి 4,000 కోట్ల రూపాయల వరకు మోసపోయే డబ్బును ఫ్రీజ్ చేయడం లేదా బ్లాక్ చేయడం జరిగిందని కోర్టులకు తెలిపిన ప్రభుత్వం ఈ మొత్తాలను పూర్తిగా రికవరీ చేయడం చాలా కష్టమని చెప్పిడం ఈ మోసాల పరాకాష్టకు నిదర్శనం. ప్రభుత్వం కోర్టులకు సమర్పించిన అఫిడవిట్‌లలో మరో కీలక అంశం ఏమిటంటే ఈ మోసాలలో చాలా వరకు అంతర్రాష్ట్ర, అంతర్జాతీయ ముఠాల ప్రమేయం ఉంది. ఒక రాష్ట్రంలో కాల్ చేసి, మరో రాష్ట్రంలో బ్యాంక్ ఖాతా ఉపయోగించి, మూడో దేశానికి డబ్బు మళ్లించే నెట్‌వర్క్‌లు పనిచేస్తున్నాయని దర్యాప్తులో బయటపడుతోంది. ఈ కేసుల తీవ్రతను గుర్తించిన న్యాయవ్యవస్థ కూడా ఈ అంశంలో బాధితులు మోసానికి గురికాకుండా కీలక పాత్ర పోషిస్తూ డిజిటల్ అరెస్టులపై ప్రజలను అప్రమత్తం చేసేందుకు ప్రయత్నిస్తున్నాయి. 'డిజిటల్ అరెస్ట్ అనే పద్ధతి చట్టంలో లేదు.' అరెస్ట్ అనేది చట్టబద్ధ ప్రక్రియతో మాత్రమే జరగాలి; ఫోన్ లేదా వీడియో కాల్ ద్వారా ఎవరినీ అరెస్ట్ చేయలేరు. సైబర్ నేరాలపై అవగాహన పెంచాలని, ఫిర్యాదులను వెంటనే నమోదు చేయాలని కోర్టులు ప్రభుత్వాలకు సూచిస్తున్నాయి.

ఈ మోసాలకు బలయ్యే వారు కేవలం సాధారణ ప్రజలే కాదు. అధికారులు, ప్రొఫెసర్లు, డాక్టర్లు వంటి ప్రతిష్టాత్మక వర్గాలవారు కూడా ఈ మోసానికి గురవుతున్నారు. పదవీ విరమణ పొందిన ఉన్నత ఉద్యోగులు కూడా మోసపోతున్నారు. ముంబై మహానగరంలో ఒక రిటైర్డ్ మహిళా ప్రొఫెసర్‌ను సీబీఐ అధికారులమంటూ కొందరు వారం రోజుల పాటు వీడియో కాల్‌లో ఉంచి కోటి రూపాయలకు పైగా దోచుకున్న ఘటన ఈ మోసాల మానసిక ఒత్తిడి స్థాయిని తెలియజేస్తోంది. ఇలాంటి కేసులు దేశంలో చాలా ప్రాంతాల్లో జరుగుతున్నాయి. బయట పడుతున్న కేసులు కొన్ని మాత్రమే ఉంటున్నాయి. కొంత మంది బయటకు చెప్పుకోలేక అంతర్గతంగా మానసికంగా కుమిలిపోతున్న ఘటనలు కూడా ఉన్నాయి.

ఫోన్ లేదా వీడియో కాల్ ద్వారా ఎవరూ అరెస్ట్ చేయరని గుర్తుంచుకోవాలి. ఎవరైనా అధికారుల పేరుతో డబ్బు అడిగితే వెంటనే కాల్ నిలిపివేయాలి. కుటుంబ సభ్యులతో మాట్లాడాలి, 1930 హెల్ప్ లైన్‌ను సంప్రదించాలి. పోలీసులను సంప్రదించాలి. ప్రతి వ్యక్తి అప్రమత్తంగా ఉండటం అత్యంత కీలకం. ఫోన్ లేదా వీడియో కాల్ ద్వారా అరెస్ట్ చేసే విధానం లేదని గుర్తుంచుకోవాలి. అనుమానాస్పద కాల్స్‌ను వెంటనే నిలిపివేసి, అధికారిక మార్గాల ద్వారా ధ్రువీకరించుకోవాలి. కుటుంబ సభ్యులతో చర్చించాలి. ఎట్టి పరిస్థితుల్లోనూ తమ వ్యక్తిగత, బ్యాంక్ వివరాలను ఎవరితోనూ పంచుకోకూడదు. ఇలాంటి మోసాలను అరికట్టడంతో పోలీసులు, దర్యాప్తు సంస్థలు కూడా అప్రమత్తంగా ఉంటూ ప్రజల్లో, బాధితుల్లో చైతన్యం కల్పించాల్సిన అవశ్యకత ఉంది. పోలీసులు కేవలం దర్యాప్తుతో పరిమితం కాకుండా ప్రజల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరం ఉంది. వార్తాపత్రికలు, టీవీ, సోషల్ మీడియా, పాఠశాలలు, విద్యా సంస్థలు, కార్యాలయాలు, పార్కులు, సినిమా హాళ్లు, ఇతర ప్రాంతాల్లో పలు వేదికలపై విస్తృతంగా ప్రచారం చేస్తూ ఫోన్‌లో అరెస్ట్ అనే పద్ధతి లేదనే సందేశాన్ని ప్రజల వద్దకు బలంగా తీసుకెళ్లాలి. 1930 హెల్ప్‌లైన్, సైబర్ క్రైమ్ పోర్టల్ వంటి వనరులను ప్రజలకు చేరువ చేయడం, బ్యాంకులు, టెలికాం సంస్థలతో సమన్వయం పెంచడం ద్వారా మాత్రమే ఈ మోసాలను సమర్థంగా అరికట్టవచ్చు. సైబర్ నేరాలపై ఎక్కడికక్కడ ప్రత్యేక టాస్క్ ఫోర్స్‌లను ఏర్పాటు చేయాలి. దీనిపై జాతీయ స్థాయిలో ఒక విధానం ఉండాలి. నేరాలకు పాల్పడుతున్న జాతీయ, అంతర్రాష్ట్ర ముఠాలపై దర్యాప్తు వేగవంతం చేయాలి. బ్యాంకులు, టెలికాం సంస్థలతో సమన్వయం పెంచాలి. ప్రజల్లో అవగాహన కల్పిస్తూ నిత్యం కార్యక్రమాలు నిర్వహించడం అత్యంత కీలకం.

సైబర్ మోసాల అసలు బలం టెక్నాలజీ కాదు మానసికమైన వ్యూహం. భయం, అధికారంపై నమ్మకం, ఒంటరితనం ఈ మూడు అంశాలను మోసగాళ్లు సమర్థంగా ఉపయోగించుకుంటూ అమాయకులను వంచిస్తున్నారు. ఈ మూడు అంశాలను ఉపయోగించుకుని మోసగాళ్లు అమాయకులను వలలో వేస్తున్నారు. ప్రభుత్వం, పోలీసులు చర్యలు తీసుకుంటున్నప్పటికీ, ప్రజల్లో అవగాహన లేకపోతే ఈ మోసాలను పూర్తిగా అరికట్టడం కష్టమే. 'డిజిటల్ అరెస్ట్' మోసం మనకు ఒక స్పష్టమైన హెచ్చరికలాంటిది. అవగాహన, జాగ్రత్త, ధైర్యం ఉంటేనే ఈ మోసాలను సమర్థంగా ఎదుర్కోగలం. ఎలాంటి అడ్డూ అదుపూ లేకుండా అపరిమితంగా విజృంభిస్తూ మహమ్మారిగా మారుతున్న డిజిటల్ అరెస్టు మాయాజాలాన్ని అరికట్టాలంటే దానికి అప్రమత్తతే శ్రీరామరక్ష.

– శ్రీపాద

వార్త పత్రికలు, టీవీ, సోషల్ మీడియా, పాఠశాలలు, విద్యా సంస్థలు, కార్యాలయాలు, పార్కులు, సినిమా హాళ్లు, ఇతర ప్రాంతాల్లో పలు వేదికలపై విస్తృతంగా ప్రచారం చేస్తూ ఫోన్‌లో అరెస్ట్ అనే పద్ధతి లేదనే సందేశాన్ని ప్రజల వద్దకు బలంగా తీసుకెళ్లాలి. 1930 హెల్ప్‌లైన్, సైబర్ క్రైమ్ పోర్టల్ వంటి వనరులను ప్రజలకు చేరువ చేయడం, బ్యాంకులు, టెలికాం సంస్థలతో సమన్వయం పెంచడం ద్వారా మాత్రమే ఈ మోసాలను సమర్థంగా అరికట్టవచ్చు.

ఫీజు రీయింబర్స్‌మెంట్

రాష్ట్రంలో కొత్త విద్యా సంవత్సరం మొదలవుతున్న వేళ విద్యార్థులు, తల్లిదండ్రులపైకి రాష్ట్ర ప్రభుత్వం పిడుగులాంటి నిర్ణయాన్ని సంధించింది. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల పిల్లలకు ఉన్నత విద్య అందించే ఆశాదీపంగా కొనసాగుతోన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని ఆచరణలో నిర్వీర్యం చేసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం పావులు కదుపుతోంది. జీవో నంబర్ 7 పేరిట జారీ చేసిన ఈ ఉత్తర్వులు పేద విద్యార్థులను ఉన్నత చదువులకు దూరం చేసే పన్నాగంలో భాగమని విద్యార్థి సంఘాలు, విపక్షాలు, బీసీ కులసంఘాలు తీవ్రంగా మండిపడుతున్నాయి. ఇక 'చదువుపై ధ్యాస ఎలా పెట్టాలి'అని విద్యార్థులు,'ఫీజులు ఎలా కట్టాలి' అని తల్లిదండ్రులు ఆందోళనతో ఉక్కిరి బిక్కిరవుతున్నారు.

విద్యార్థులు, తల్లిదండ్రులు పుస్తకాల సంచీకి బదులు అప్పుల మూట మోయాల్సిన దుస్థితిని సాక్షాత్తూ ప్రభుత్వమే కల్పిస్తోందన్న విమర్శలు చుట్టుముడుతున్నాయి. జీవో నంబర్ 7 పేరిట జారీ అయిన ఉత్తర్వులు పేద విద్యార్థులను ఉన్నత చదువులకు దూరం చేసేలా ఉన్నాయని తీవ్ర విమర్శలు ఉన్నాయి. ఇక్కడే మరో అంశం కూడా ప్రస్తావించాల్సి ఉంటుంది. ఈ విద్యా సంవత్సరం నుంచే ఉన్నత విద్యా సంస్థల్లో ఫీజులను 30శాతం పెంచుతూ.. ప్రభుత్వమే కొద్దిరోజుల క్రితం నిర్ణయం తీసుకుంది. ఇప్పుడేమో... ఫీజు రీయింబర్స్‌మెంట్ డబ్బులు విద్యార్థుల ఖాతాల్లో జమ చేస్తామని, కాలేజీకి మీరే ఫీజులు కట్టుకోవాలని కొత్త జీవో జారీ చేసింది. దీనిపై తీవ్ర విమర్శలు వ్యక్తమవు తున్నాయి. ఉన్నత విద్యలు చదవాలన్న ఆశలతో ఉన్న విద్యార్థుల తల్లిదండ్రులను మానసికంగా కుంగదీస్తున్నాయి. దాదాపు 14 లక్షల మంది విద్యార్థులపై ఈ నిర్ణయం ప్రతికూల ప్రభావం చూపించనుంది.

గుదిబండగా జీవో నెంబర్ 7

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అమలులోకి వచ్చిన ఫీజు రీయింబర్స్ మెంట్ పథకం విద్యార్థులు, ముఖ్యంగా తల్లిదండ్రులకు ఒక వరమైనది. ఆర్థికంగా వెనుకబడినవాళ్లు, నిరుపేదల పిల్లలు కేవలం ఫీజు కారణంగా ఉన్నత విద్యకు దూరం కాకుండా ఈ పథకం ఆదుకుంటూ వస్తోంది. తొలినాళ్ల నుంచీ ఈ పథకం స్వభావం రీత్యా.. ఫీజు రీయింబర్స్ మెంట్ పథకానికి అర్హులైన విద్యార్థులకు సంబంధించి.. ప్రభుత్వం నేరుగా కాలేజీల ఖాతాల్లో నిధులు జమ చేస్తూ వస్తోంది. అంటే విద్యార్థి తనకు ఇష్టమైన, లేదంటే తనకు సీటు వచ్చిన కాలేజీలో అడ్మిషన్ తీసుకుంటే చాలు.. ఫీజు గురించి తల్లిదండ్రులకు గుబులు ఉండేది కాదు. మెరిట్ వచ్చిన విద్యార్థుల తల్లిదండ్రులపై ఆ భారం పడకుండా ప్రభుత్వమే ఫీజు చెల్లించేది. ఇది పేద, మధ్య తరగతి కుటుంబాలకు నిజంగా ఆసరాగా ఉంటూ వస్తోంది. కానీ, ఏప్రిల్ 29వ తేదీన ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 7 ప్రకారం ఇకపై ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు సంబంధించిన మొత్తాన్ని విద్యార్థుల బ్యాంక్ ఖాతాల్లో నేరుగా జమ చేస్తారు. డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ (డీబీటీ) పద్ధతిలో ఇది అమలు చేస్తామని ప్రభుత్వం పేర్కొంది. వచ్చే విద్యా సంవత్సరం అంటే.. 2026-27 నుండి ఎస్టీ, బీసీ, ఈబీసీ, మైనారిటీ, దివ్యాంగ విద్యార్థులందరికీ ఈ విధానం వర్తింపజేయబోతున్నట్లు జీవో ద్వారా తెలియజేసింది. అయితే, సాధారణంగా వినడానికి ఇది బాగున్నట్టే కనిపించినప్పటికీ.. ఈ మార్పు వెనుక దారుణమైన మరో కోణం దాగి ఉంది. ప్రభుత్వం ఎప్పుడో డబ్బులు విద్యార్థి ఖాతాలో వేస్తుంది. కానీ, విద్యార్థి మాత్రం ముందుగానే కాలేజీకి ఫీజు కట్టాల్సిన అనివార్య పరిస్థితి నెలకొంటుంది. అంటే.. అడ్మిషన్ సమయంలోనే కాలేజీలు డిమాండ్ చేసినంత ఫీజు చెల్లిస్తేనే సీటు దక్కుతుంది. లేదంటే సీటు కోల్పోవాల్సి వస్తుంది. ఇది పేద, మధ్య తరగతి కుటుంబాలకు ఆశనిపాతంలా పరిణమించబోతోంది.

ర్యాంకర్లూ, మెరిట్ వచ్చిరా ఫీజు కట్టాల్సిందే!

ఇప్పటివరకు పది వేల లోపు ర్యాంక్ వచ్చిన విద్యార్థులకు ఏ కాలేజీలో సీటు వచ్చినా పూర్తి ఫీజు ప్రభుత్వమే చెల్లించేది. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, ప్రభుత్వ కాలేజీల్లో చదివిన వారికి ఇంజినీరింగ్ సహా అన్ని ప్రొఫెషనల్ కోర్సుల ఫీజు పూర్తిగా ప్రభుత్వం భరించేది. అయితే, కొత్త జీవో ప్రకారం పరిస్థితి మారబోతోంది. ర్యాంకర్లయినా, టాపర్లయినా అడ్మిషన్ సమయంలో ముందుగా ఫీజు కట్టాల్సిందే. ప్రభుత్వం తర్వాత వాళ్ల ఖాతాలో వేస్తుంది. కానీ, సర్కారు డీబీటీ పద్ధతిలో ట్రాన్స్‌ఫర్ చేసే డబ్బులు ఎప్పుడు ఖాతాలో జమ అవుతాయో, లేదో తెలియదు. కనీసం కోర్సు పూర్తయ్యే సమయానికి అయినా రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల అవుతాయో, లేదో హామీ లేదు. ఎందుకంటే.. ఇప్పుడు కాలేజీలకు కూడా అలాగే, ప్రభుత్వం రీయింబర్స్‌మెంట్ డబ్బులు బకాయి పడింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గడిచిన రెండున్నరేళ్లలో 10 వేల కోట్ల రూపాయల బకాయిలు ఒక్క పైసా కూడా విడుదల చేయలేదు. ఇలాంటి వాస్తవ పరిస్థితుల్లో ముందుగా ఫీజు చెల్లించాలని, తర్వాత ప్రభుత్వమే ఖాతాలో జమ చేస్తుందంటే వాళ్లను అప్పుల ఊబిలోకి దించడమే అని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు ప్రజలను సందిగ్ధంలో పడేయడమే కాదు.. దెబ్బమీద దెబ్బ పడేలా చేస్తున్నాయి. రాష్ట్రంలోని ప్రైవేటు కాలేజీల్లో ఫీజును రాష్ట్ర ప్రభుత్వమే ఇటీవల భారీగా పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఈమేరకు వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఎక్కువ ఫీజు వసూలు చేసుకోవచ్చని గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఉదాహరణకు చూస్తే.. గతంలో రూ.లక్ష ఫీజు వసూలు చేసే కాలేజీల్లో ఇప్పుడు రూ.లక్షా 12 వేలకు పెంచేసింది. మరోవైపు.. ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకానికి అర్హులైన వాళ్లు కూడా ఎవరికి వాళ్లే ఫీజు చెల్లించాలని జీవో నెంబర్ 7 ద్వారా చెప్పింది. ఫలితంగా ఈ విద్యా సంవత్సరం నుంచి ఉన్నత విద్యాసంస్థల్లో చేరే విద్యార్థులు ముందుగానే ఫీజు చెల్లించాల్సి వస్తే.. అప్పుల భారం తడిసి మోపెడయ్యే పరిస్థితి దాపురించింది. పైగా ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం కింద పదివేల ర్యాంకు దాటిన ప్రతి విద్యార్థికీ ఇస్తున్న మొత్తం 35వేల రూపాయలు మాత్రమే.



పై ప్రభుత్వ 'వ్యూహం'

అంటే మిగతా మొత్తం విద్యార్థుల తల్లిదండ్రులపైనే భారం పడుతోంది.

బకాయిలపై హైకోర్టుకు కాలేజీలు

తమకు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలంటూ ప్రైవేటు కాలేజీల యాజమాన్యాలు ఇప్పటికే న్యాయస్థానాన్ని ఆశ్రయించాయి. గడిచిన రెండున్నరేళ్లుగా దాదాపు రూ. పదివేల కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయలేదని ఆరోపిస్తున్నాయి. అయితే, ఈ విచారణ జరుగుతున్న సమయంలోనే రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 7ను తీసుకొచ్చిందని న్యాయ కోవిదులు అంటున్నారు. ఈ అంశం కోర్టు ధిక్కరణే అంటూ పిటిషనర్ల తరపు న్యాయవాదులు వాదిస్తున్నారు.

బీసీ సంఘాల కన్నెర్ర

రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని నీరుగార్చేందుకే ప్రభుత్వం జీవో నెంబర్ 7ను తెచ్చిందని బీసీ సంఘాలు ఆరోపిస్తున్నాయి. హైకోర్టులో అడ్వకేట్ జనరల్ బలమైన వాదనలు వినిపించలేదని ఆయా సంఘాల నేతలు మండిపడుతున్నారు. విద్యార్థుల నుంచే కాలేజీలు నేరుగా ఫీజులు వసూలు చేసుకోవచ్చని తీర్పులు వస్తుంటే బీసీ మంత్రులు, ప్రజాప్రతినిధులు ఏం చేస్తున్నారని ప్రశ్నిస్తున్నారు. అడ్మిషన్ సమయంలో తల్లిదండ్రులు ఫీజు కట్టాలని, తర్వాత విద్యార్థులు రీఫండ్ తీసుకుంటారని ప్రభుత్వం అనడం అనాలోచితమని విమర్శిస్తున్నారు. నెల జీతంతో బతికే కూలీలు, చిరు వ్యాపారులు, మధ్య తరగతి కుటుంబాలు అడ్మిషన్ సమయంలో ఒకేసారి వేలు, లక్షల రూపాయలు ఎక్కడ నుండి తెస్తాయని నిలదీస్తున్నారు. ఒకవేళ ఇదే నిర్ణయం అమలైతే,. పిల్లల ఉన్నత విద్య కోసం అప్పులు అనివార్యం అవుతాయి. ఫలితంగా వడ్డీలు మోయలేని భారంగా పరిణమిస్తాయి.

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు అవుతోంది. ఈ కాలంలో రాష్ట్రవ్యాప్తంగా 2వేల 500కు పైగా ఉన్నత విద్యా సంస్థలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద చెల్లించాల్సిన రూ. 10 వేల కోట్ల బకాయిల్లో ఒక్క పైసా కూడా విడుదల కాలేదు. వన్ టైమ్ సెటిల్‌మెంట్ పేరిట కొంత కాలం, ట్రస్ట్ టోకెన్ల పేరిట ఇంకొంత కాలం, కమిటీల పేరిట మరికొన్ని రోజులు గడిచిపోయాయి. ఇప్పుడు ఆ బకాయిల కారణంగా విద్యార్థుల సర్టిఫికెట్లు కాలేజీలు ఇవ్వడం లేదు.

ప్రభుత్వం రీయింబర్స్ మెంట్ బకాయిలు చెల్లించాకే సర్టిఫికెట్లు ఇస్తామని కొన్ని కాలేజీలు కరాఖండిగా చెబుతున్నాయి. లేదంటే ఫీజు చెల్లించి సర్టిఫికెట్లు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాయి. ఫలితంగా సర్టిఫికెట్లు లేక కోర్సులు పూర్తయినప్పటికీ యువకులు ఉద్యోగాలు వెతుక్కోవడం ఇబ్బంది అవుతోంది.

సర్కారు అడుగులు ఎటువైపు?

జీవో నెంబర్ 7ను ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాన్ని ఎత్తివేసే కుట్రగా విపక్షాలు అభివర్ణిస్తున్నాయి. అందులో పేర్కొన్న అంశాలు, చేర్చిన నిబంధనలు విద్యార్థులకు, కాలేజీలకు కూడా కొన్ని సందర్భాల్లో అసాధ్యమయ్యే పరిస్థితి ఉందంటున్నాయి. ఈ జీవో ప్రకారం చూస్తే.. విద్యార్థులకు ఆధార్ నెంబర్ తప్పనిసరి. అలాగే, బయోమెట్రిక్ అథెంటికేషన్ ఉండాలి. డిజిటల్ వెరిఫికేషన్ ఉంటేనే, కాలేజీ అటెండెన్స్ ఆధారంగానే నిధులను విడుదల చేస్తారు.

అయితే, ఇవన్నీ ఒకేసారి అమలు చేయడం గ్రామీణ, వెనుకబడిన ప్రాంతాల విద్యార్థులకు ఇబ్బందిగా పరిణమించే ప్రమాదం గోచరిస్తోంది. ఆధార్ కార్డులో పేరు, పదో తరగతి సర్టిఫికెట్‌లో కొన్ని అంశాల్లో తేడాలున్నాయి. వాటిని ఇప్పటికిప్పుడు అప్‌డేట్ చేసుకోవడం విద్యార్థులకు సమస్య అవుతుంది. నెట్ కనెక్షన్ సరిగ్గా పని చేయని గ్రామీణ కాలేజీల్లో బయోమెట్రిక్ అటెండెన్స్ సమస్యగా మారే అవకాశం ఉంది. ఈ సాంకేతిక అడ్డంకులపై ప్రభుత్వం సరైన విధంగా అధ్యయనం చేయలేదన్న విమర్శలు చుట్టుముడుతున్నాయి. ఇలాంటి నిబంధనల కారణంగా ఫీజు రీయింబర్స్ మెంట్ పథకం నిర్వీర్యం అయ్యే ప్రమాదం పొంచి ఉందని సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతోంది. దీంతో ఉన్నత చదువులపై ఆసక్తి ఉన్న పేద, మధ్యతరగతి, బలహీన వర్గాల పిల్లలకు అన్యాయం జరిగే పరిస్థితి ఉంటుందన్న చర్చ నడుస్తోంది. రాష్ట్రంలో ప్రతియేటా 13 నుంచి 14 లక్షల మంది విద్యార్థులు ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారు. ఈ పథకం వారికి కేవలం ఫీజుకు సంబంధించినదే కాదు.. వారి కలలకు, వారి కుటుంబాల ఆశలకు ఆధారం.

సుజాత గోపగోని
సీనియర్ జర్నలిస్ట్, 6302164068

పొన్నారావు కన్నుమూత

హైకోర్టులో కేంద్ర ప్రభుత్వం తరఫున వాదనలు వినిపించేందుకు 2024లో డిప్యూటీ సొలిసిటర్ జనరల్ (డీఎస్‌జీ)గా నియమితులైన న్యాయవాది పసల పొన్నారావు (47) అనారోగ్య కారణాలతో మే 4న మరణించారు. తాడేపల్లిలోని వారి నివాసం వద్ద మృతదేహాన్ని హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ బట్టు దేవానంద్, జస్టిస్ బి.కృష్ణ మోహన్, జస్టిస్ కుంచం మహేశ్వరరావు, అదనపు సొలిసిటర్ జనరల్ చల్లా ధనంజయ, హైకోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు వాసిరెడ్డి ప్రభునాథ్, పీపీ మెండ లక్ష్మీ నారాయణ పలువురు న్యాయవాదులు సందర్శించి నివాళి అర్పించారు. మృతదేహాన్ని స్వస్థలం తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి మండలం వీఎంపల్లి తరలించి మే 5న అంతిమ సంస్కారాలు నిర్వహించారు. పొన్నారావు 2005లో న్యాయవాదిగా పేరు నమోదుచేసుకొని అప్పటి నుంచి ప్రాక్టీసులో క్రియాశీలకంగా ఉన్నారు. పొన్నారావు ఆర్ఎస్ఎస్‌లో తిరుపతి నగర శారీరక్‌ప్రముఖ్‌గా, చిత్తూరు జిల్లా బిజెపి ఎస్సీ మోర్చాకు జిల్లా అధ్యక్షులుగా, భాగ్యనగర్‌లోని గోల్కొండభాగ్ సామాజిక సమరసత సంయోజక్‌గా వివిధ బాధ్యతలు నిర్వహించారు. అనంతరం న్యాయవాద పరిషత్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శిగా, ప్రధాన కార్యదర్శిగా క్రియాశీలకంగా పనిచేశారు.

ఎర్రబంగారం స్మగ్లింగ్‌కు విరామమా? కొనసాగిం

రాష్ట్రంలోని తిరుపతి, చిత్తూరు, కడప, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు జిల్లాల పరిధిలో విశాలంగా విస్తరించి ఉన్న శేషాచలం అడవులు ప్రపంచ ప్రఖ్యాతి గాంచినవి. ఈ అడవులకు మాత్రమే పరిమితమైన అరుదైన వృక్ష సంపద ఎర్రచందనం. 'ఎర్రబంగారం'గా పిలుచుకునే దీనికి అంతర్జాతీయ మార్కెట్లో, ముఖ్యంగా చైనా, జపాన్ వంటి దేశాల్లో భారీ డిమాండ్ ఉంది. ఈ కారణంగానే శేషాచలం అడవులు స్మగ్లర్ల పాలిట కామధేనువుగా మారాయి.

వందల, వేల కోట్ల రూపాయల విలువైన 'ఎర్రబంగారం' అటవీ సంపదను కొల్లగొట్టేందుకు వ్యవస్థీకృత నేర ముఠాలు నిరంతరం ప్రయత్నిస్తూనే ఉన్నాయి. అయితే, గత కొన్ని రోజులుగా శేషాచలం అడవుల్లో అనూహ్యమైన ప్రశాంతత నెలకొంది. ఎర్రచందనం చెట్ల నరికివేత వార్తలు గానీ, స్మగ్లర్ల అలికిడి గానీ వినిపించడం లేదు. ఈ తాత్కాలిక విరామం చూసి మురిసిపోవాలా? లేక భవిష్యత్తులో పొంచి ఉన్న భారీ ముప్పునకు ఇది సంకేతమా? 'ఎర్రచందనం అక్రమ రవాణా మరల కొనసాగుతుందా?' అన్న ప్రధాన ప్రశ్న ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

తమిళ కూలీలే ప్రధానం

అటవీశాఖ అధికారుల మాటలను బట్టి శేషాచలం అడవుల్లో ఎర్రచందనం చెట్లను నరకడం సామాన్యులకు సాధ్యం కాని పని. ఈ చెట్లను నరికి, బరువైన దుంగలను దాదాపు 30 కిలోమీటర్ల మేర భుజాలపై మోసుకుంటూ దట్టమైన అడవుల్లో, ఎత్తైన రాతి కొండలపై ప్రయాణించి లారీలు ఉండే లోడింగ్ పాయింట్లకు చేర్చాలి. ఇంతటి కఠినమైన శారీరక శ్రమను తట్టుకునే సామర్థ్యం, సాహసం స్థానిక వ్యక్తులకు ఉండదు. అందుకే స్మగ్లర్లు పొరుగున ఉన్న తమిళనాడు ముఖ్యంగా జవ్వాది (జావాది) హిల్స్ ప్రాంతానికి చెందిన కూలీలను ఈ పనికి వినియోగిస్తుంటారు. వీరికి గతంలో గంధపు చెక్కల స్మగ్లర్ వీరప్పన్ ముఠాతో పనిచేసిన అనుభవం,అటవీ మార్గాలపై పూర్తి అవగాహన ఉండటంతో వారు ఈ పనికి సులభంగా అలవాటు పడ్డారు. అయితే, ఇటీవలి వరకు తమిళనాడులో ఎన్నికల వాతావరణం నెలకొని ఉండటంతో ఈ కూలీల కదలికలు శేషాచలంలో పూర్తిగా నిలిచిపోయాయి. ఎన్నికల ప్రచారంలో ఈ కూలీల సేవలను స్థానిక రాజకీయ పార్టీలు వినియోగించుకోవడం, వారికి తాయిలాలు అందడం ప్రధాన కారణం. అలాగే, ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే వాహనాలను పోలీసులు ఎక్కడికక్కడ ఆపి ముమ్మరంగా తనిఖీలు చేస్తుండటంతో కూలీలను గుట్టుచప్పుడు కాకుండా అడవుల్లోకి తరలించడం స్మగ్లర్లకు కష్టంగా మారింది. అంటే, ఈ నిర్దిష్ట తమిళ కూలీ వర్గం లేకుండా ఎర్రచందనం స్మగ్లింగ్ పెద్ద స్థాయిలో జరగలేదు. ఇది ఒక విధంగా స్మగ్లింగ్ నెట్‌వర్క్‌కు బలహీనమైన కోణం కూడా, అదే సమయంలో ఈ కూలీల లభ్యత తగ్గితే స్మగ్లింగ్ తగ్గుతుందనే ఆశకు కారణమూ అవుతుంది.

మారిన వాతావరణ పరిస్థితులు

ఎన్నికల హడావిడితో పాటు అడవిలోని భౌగోళిక, వాతావరణ పరిస్థితులు కూడా అటవీ శాఖకు అనుకూలంగా మారాయి. ప్రస్తుతం శేషాచలం కొండల్లో ఉష్ణోగ్రతలు అనూహ్యంగా పెరిగాయి. సాధారణంగా కొండ ప్రాంతాల్లో పగటి పూట వేడి ఉన్నా, సాయంత్రానికి వాతావరణం చల్లబడుతుంది. కానీ, తీవ్రమైన ఎండల వల్ల రాతికొండలు విపరీతంగా వేడెక్కి, రాత్రిళ్లు కూడా ఉక్కబోత వాతావరణం ఉంటోంది. ఈ వేడికి అడవిలో నీటి వనరులు ఎండిపోయాయి. వన్యప్రాణులకు సైతం తాగడానికి నీరు దొరకక సమీప గ్రామాలకు పరుగులు తీస్తున్న దయనీయ పరిస్థితి నెలకొంది. ఇలాంటి ప్రతికూల పరిస్థితుల్లో అడవిలోకి వస్తే తాగునీరు దొరకక, తీవ్రమైన వడదెబ్బతో ప్రాణాలు కోల్పోతామన్న భయం ఆ కూలీలలో ఏర్పడిందని, ప్రాణాల మీదకు తెచ్చుకోవడం ఇష్టం లేకే కూలీల రాక తగ్గిందని అటవీశాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. దీనికి తోడు, అటవీశాఖ వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది. కొత్తగా ఏర్పాటు చేసిన ఎర్రచందనం ప్రొటెక్షన్ సెల్, టాస్క్‌ఫోర్స్ బృందాలు అడవిలో నీరు లభ్యమయ్యే కొద్దిపాటి ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఉంచాయి. రామకొండారెడ్డి లాంటి వారి ఉన్నతాధికారుల నేతృత్వంలో ఈ బృందాలు నీటికుంటల వద్ద కూంబింగ్ నిర్వహిస్తుండటంతో, స్మగ్లర్లు అటు వైపు రావడానికి జంకుతున్నారు.

కానీ, 'పరిస్థితి ఇలా ఉన్నా మరలా చెట్లు నరికేందుకు ప్రయత్నాలు జరగవచ్చా? ఎర్రచందనం అక్రమ రవాణా మరల కొనసాగుతుందా?" అన్న ప్రశ్నను నిశితంగా పరిశీలిస్తే... కచ్చితంగా ఇది మళ్లీ మొదలయ్యే అవకాశం ఉందని అటవీశాఖ అధికారులే అంచనా వేస్తున్నారు. ఇది కేవలం ప్రకృతి, ఎన్నికల వల్ల వచ్చిన తాత్కాలిక విరామం మాత్రమే. తమిళనాడులో ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. విజయోత్సవ ర్యాలీలు ముగిసిన తర్వాత ఆ కూలీలు మళ్లీ తమ పాత వృత్తికి మళ్లడం ఖాయం.

ఎందుకంటే, ఎర్రచందనానికి అంతర్జాతీయ మార్కెట్‌లో గల భారీ డిమాండ్ అలాంటిది. ఒక్కో చెట్టు విలువ రూ. లక్షలలో ఉంటుంది. పేద కూలీలకు ఒక ట్రిప్‌కు మంచి సంపాదన వస్తుంది. ఈ కూలీలకు రోజుకు వేలాది రూపాయల ఆశ చూపి, స్మగ్లర్లు మళ్లీ వారిని బృందాలుగా కొండ ఎక్కిస్తారు. ఈ ఆర్థిక ప్రలోభం ఉన్నంత కాలం స్మగ్లింగ్ ఆగదు.

పా!?

రాజకీయ నేతలు - అవినీతి సమస్య

ఇంతకాలం వందల మంది అటవీశాఖ సిబ్బంది, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం కూడా ఈ స్మగ్లర్ల దందాను శాశ్వతంగా ఆపలేకపోయాయన్నది పచ్చి నిజం. దీనికి ప్రధాన కారణం ఈ స్మగ్లింగ్ వెనుక ఉన్న బలమైన మాఫియా వ్యవస్థకు స్థానిక రాజకీయ నేతల అండదండలు పుష్కలంగా ఉన్నాయి. అవినీతికి అలవాటు పడ్డ కొందరు ప్రభుత్వ, అటవీ, పోలీసు శాఖల సిబ్బంది కూడా వీరికి రహస్యంగా సహకరిస్తున్నారు. ఈ "రాజకీయ-అధికార-స్మగ్లర్ల" అనుబంధం వ్యవస్థాగతంగా బలంగా పాతుకుపోయింది. ఎర్రచందనం లారీలు అధికారుల కళ్లుగప్పి, చెక్‌పోస్టులు, రాష్ట్ర సరిహద్దులు దాటుతున్నాయంటే లోపం వ్యవస్థలోనే ఉందని అర్థం చేసుకోవాలి. లోపల నుంచే సమాచారం చేరుతుందా? ఎవరైనా కొమ్ము కాస్తున్నారా? అనే అనుమానాలు తొలగే వరకు స్మగ్లింగ్‌ను సమూలంగా నిర్మూలించడం కష్టమే. అక్రమ రవాణాలో రూ. వందల కోట్లు చేతులు మారుతున్నాయి. అందువల్ల, కేవలం అటవీశాఖ, పోలీసుల నిఘా సరిపోదు. అవినీతిని అరికట్టే చర్యలు కూడా అంతే అవసరం.

ఎర్రచందనం ప్రొటెక్షన్ సెల్, టాస్క్‌ఫోర్సు ఏర్పాటు మంచి చర్యలే. నీరు దొరికే ప్రాంతాల్లో కూంబింగ్ నిర్వహించడం స్మగ్లర్లను తాత్కాలికంగా నిరుత్సాహపరుస్తుంది. కానీ ఈ చర్యలు మాత్రమే శాశ్వత పరిష్కారం కాదు. 30 కిలోమీటర్ల అడవి మార్గాలను పూర్తిగా పర్యవేక్షించడం ఏ వ్యవస్థకైనా సవాలే. పోలీసులు ఇలా అలోచిస్తే స్మగ్లర్లు వైపు నుంచి ఇదే ఆలోచన ఉంటుంది. వారికొచ్చే లాభాల కోసం చిన్న అవకాశం దొరికినా తిరిగి మళ్లీ ప్రయత్నిస్తారు. ఒక దారి మూసుకుపోతే మరో దారి వెతుకుతారు. గత కొన్ని రోజులుగా నెలకొన్న ఈ ప్రశాంతతను అటవీశాఖ, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది ఒక సువర్ణ అవకాశంగా తీసుకోవాలి. కూలీల కదలికలు తగ్గాయి కదా అని విశ్రమించకుండా, భవిష్యత్తు సవాళ్లకు సన్నద్ధం కావాలి. ఎన్నికల కోడ్ ముగిసి, వర్షాలు పడి వాతావరణం కాస్త చల్లబడగానే స్మగ్లర్లు తమ కార్యకలాపాలను ముమ్మరం చేస్తారని ఊహించి, అందుకు తగ్గట్లుగా ముందస్తు వ్యూహాలు రచించడం ఎంతైనా అవసరం. అడవిలోకి ప్రవేశించే మార్గాల్లో నిఘా మరింత కట్టుదిట్టం చేయాలి. డ్రోన్లు, సీసీ కెమెరాలు, శాటిలైట్ మ్యాపింగ్ వంటి ఆధునిక సాంకేతికతను మరింత సమర్థవంతంగా వినియోగించాలి. నీటి వనరుల వద్ద నిఘా పెట్టినట్లే, అనుమానాస్పద ప్రాంతాలన్నింటిలోనూ కూంబింగ్ ముమ్మరం చేయాలి.

శాశ్వత పరిష్కారం లభించేనా?

ఎర్రచందనం అక్రమ రవాణా మరలా కొనసాగకుండా ఉండాలంటే ఆంధ్రప్రదేశ్, తమిళనాడు అటవీ, పోలీసు వ్యవస్థలు సమన్వయంతో పని చేస్తే మాత్రమే ఈ సమస్యను అరికట్టవచ్చు.కేవలం కూలీలను అడ్డుకుంటే సరిపోదు. దానికి ఆర్థిక, రాజకీయ ఊతం ఇస్తున్న మూలాలను దెబ్బతీయాలి. తమిళ కూలీలు పేదరికం కారణంగా స్మగ్లింగ్‌కు మళ్లుతున్నారు. స్థానికంగా చట్టబద్ధమైన పని కల్పిస్తే స్మగ్లింగ్‌లో పాల్గొనే కూలీల సంఖ్య తగ్గుతుంది. ఇప్పుడున్న ఇదే రకమైన కఠినమైన నిఘా వాతావరణాన్ని, తనిఖీలను ఏడాది పొడవునా నిర్విరామంగా కొనసాగిస్తేనే ఎర్రచందనం అక్రమ రవాణాను పూర్తిగా అడ్డుకోగలం. అవినీతి అధికారుల పట్ల కఠిన చర్యలు తీసుకోవాలి.

ప్రశాంతంగా రామాలయ నిర్మాణానికి శంకుస్థాపన

పశ్చిమ గోదావరి జిల్లా ఆకివీడు పెదపేట రామాలయ పునర్నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమం మే 3న ప్రశాంతంగా జరిగింది. డిప్యూటీ స్పీకర్ కనుమూరు రఘురామకృష్ణరాజు, రమాదేవి దంపతులు భూమిపూజ చేశారు. ఆలయ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ కొన్ని దళిత సంఘాలు పిలుపు నివ్వడంతో... ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా 580 మంది పోలీసులు బందోబస్తు నిర్వహించారు. భూమిపూజ ప్రాంగణం లోపలికి వచ్చేవారిని మెటల్ డిటెక్టర్‌తో తనిఖీ చేసి పంపించారు. పూజల అనంతరం రఘురామ మాట్లాడుతూ 800 ఏళ్లు చెక్కు చెదరకుండా ఉండేందుకు కృష్ణ శిల్ప రాళ్లతో రామాలయం నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్, రాజ్యసభ సభ్యుడు పాకా సత్యనారాయణ, టీటీడీ మాజీ చైర్మన్ కనుమూరు బాపిరాజు తదితరులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమం నేపథ్యంలో బహుజన సమాజ్ వాదీ పార్టీ(బీఎస్పీ) నేతలు రాష్ట్రం నలుమూలలు నుంచి ఆకివీడుకు బయలుదేరారు. అనంతపురం, చిత్తూరు, అల్లూరి సీతారామరాజు, అంబేడ్కర్ కోనసీమ, కృష్ణా తదితర జిల్లాల నుంచి రైళ్ల ద్వారా సుమారు మూడు వందల మంది ఆకివీడు చేరుకున్నారు. పెదపేటలోకి ఎవరూ వెళ్లకుండా పోలీసు బందోబస్తు ఉండడంతో జాతీయ రహదారిపై జైభీమ్ అంటూ నిరసనలు చేపట్టారు. పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని తహసీల్దార్ కార్యాలయానికి తరలించారు. అలాగే వివిధ వాహనాల్లో వస్తున్న వారిని జిల్లాలోని పలుచోట్ల పోలీసులు అడ్డుకున్నారు.

రామాలయం పునర్నిర్మాణానికి శంకు స్థాపనను అడ్డుకొనేందుకు ప్రయత్నించిన వారికి హైకోర్టు గట్టి షాక్ ఇచ్చిన విషయం తెలిసిందే. ఆలయ నిర్మాణానికి అన్ని అనుమతులు ఉన్న నేపథ్యంలో మే 3న తలపెట్టిన భూమిపూజ కార్యక్రమాన్ని కొనసాగించవచ్చని స్పష్టం చేసింది. అనుమతులు లేకుండా ప్రభుత్వ భూమిలో రామాలయాన్ని నిర్మిస్తున్నారంటూ పెదపేటకు చెందిన వ్యక్తులు వేసిన పిటిషన్‌పై హైకోర్టు విచారించింది.

1932 నుంచి అక్కడ రామాలయం ఉన్నట్లు రికార్డుల్లో స్పష్టంగా ఉంది. పెదపేటలోని సర్వే నం. 470-12లోని భూమిని రెవెన్యూ రికార్డుల్లో రామాలయానికి చెందినది ఉంది. రామాలయం పేరు మీద విద్యుత్ బిల్లులు చెల్లిస్తున్నారు. కూలిపోయే దశలో ఉన్న నిర్మాణాన్ని తీసివేసి కొత్తగా ఆలయం నిర్మాణానికి జిల్లా కలెక్టర్ నిరభ్యంతర ధ్రువీకరణ పత్రం (ఎన్‌వోసీ) ఇచ్చారు. ఆకివీడు నగర పంచాయతీ కమిషనర్ ప్లాన్ అప్రూవల్ చేసి ఆలయ నిర్మాణానికి అనుమతులు ఇచ్చారు. ఇలా వీటన్నిటికీ సంబంధించిన డాక్యుమెంట్ల వివరాలను రామాలయ కమిటి నియమించిన అడ్వకేట్ కోర్టు ముందు ఉంచగా, వాటిని పరిశీలించిన హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చీమలపాటి రవి ఆలయం నిర్మాణానికి అనుమతులు ఉన్న నేపథ్యంలో మే 3న భూమి పూజ చేసుకోవచ్చని స్పష్టత ఇచ్చారు.

తురగా నాగభూషణం
సీనియర్ జర్నలిస్ట్

మార్క్సిజం-శ్రీరామరాజ్యం

రాజ్యం ఏర్పడడానికి ముందున్న ప్రాకృతిక మానవుడిని అజ్ఞాని అంటారు పాశ్చాత్యులు. కాదు అంటారు మనవారు. కృతయుగాల నాటి మానవుడు కచ్చితంగా మనకంటే తెలివైనవాడు అని మనవారి వాదన. ధర్మరాజ్యం నుంచి పతితుడైన మానవుడు నేటివాడు అంటారు.

కొంతమంది సత్యయుగానికి చెందిన రాజధర్మాలను లాంక్ – రూసో చెప్పిన 'ప్రాకృతిక యుగం'తో పోల్చి చెబుతారు. 'ఆ సమయంలో రాజ్యాన్ని ఏర్పరుచుకునే విధానం, అలాంటి విజ్ఞానం ప్రజలకు ఉండేదికాదు' అని చెబుతుంటారు. ఆ కాలానికి చెందిన మానవులకు రాజనీతితో కూడిన జీవనంపై అవగాహన ఉండేది కాదంటారు. రూసో – మార్క్స్ కూడా ప్రాచీన యుగాన్ని స్వర్ణయుగ ఉన్నతికి పరాకాష్ఠ స్థితిగా భావించారు.

దానికంటే కూడా భీష్ముడు చెప్పిన స్థితి ఉత్కృష్ట గుణాలతో కూడినది. అక్కడ అప్పుడు ధర్మరాజ్యం, సర్వజ్ఞత, బ్రహ్మనిష్ఠలను ఆధారభిత్తిగా తీసుకున్న స్థితిగా ఉండేది. దానివల్లనే రాజదండాదుల నుంచి ముక్తులై ఉండేవారు. ఎందుకంటే అప్పటివారందరూ వివేకులు. వేదం వారికి కంఠస్థమై ఉండేది. వారికి ఏదైనా ఒక విషయం తెలియనే తెలియదు అని చెప్పడానికి వీల్లేదు.

'ఒకవేళ వారంతా అంతటి జ్ఞానసంపన్నులైతే, ఇంత ఘోరంగా అనాచారులై, మత్స్య న్యాయానికి ఎరగా వారెందుకు మారారు?' అనే సందేహం తలెత్తవచ్చు. ధర్మవాది అయిన భీష్ముని అభిప్రాయంలో జీవుడు అనాది. కనుక దీనిని వ్యతిరేకించే లాంక్ – రూసోల అభిప్రాయాన్ని విశ్వసిస్తే... ఈ సందేహానికి సమాధానం లభించదు. జీవుడే కాదు; అతని కర్మల పరంపర కూడా అనాదియే. ఆ కర్మలను అనుసరించే సత్త్వ, రజస్, తమోగుణాల ఆధారంగా వికసనం జరుగుతుంది. కాలక్రమేణా అట్టి కర్మల నుంచి పుట్టినవాడైన మానవుడికి... ఆ కర్మల వల్లనే ఖేదం, తమస్సు, మోహం, ప్రతిపత్తి, వినాశం, రాగం, కామం, ధర్మలోపం మొదలైనవన్నీ పెరుగుతున్నాయి. ఫలితంగా ప్రాణి పతితుడు అవుతున్నాడు.

మంచివాడు కూడా ఒక్కొక్కప్పుడు పరిస్థితుల వల్ల, సంఘటనల వల్ల కర్మకు వశుడై చెడిపోతూ ఉండడమూ... చెడ్డవాడు కూడా మంచివాడిగా మారడమూ నేడు కూడా మనం చూస్తూనే ఉన్నాం. మార్క్స్ చెప్పినట్లు స్వర్ణయుగ కల్పనలో, 'రాజ్యం-రాజ్యవాదం' లేకపోవడం అనేది అజ్ఞానమూలకంగా కాకుండా ఆ కాలంలో విజ్ఞతా కారణంగా జరిగింది. లాంక్ రచించిన 'సివిల్ గవర్నమెంట్' అనే పుస్తకంలో వర్ణితమైన, 'ఒరిజినల్ స్టేట్ ఆఫ్ నేచర్' అనేది భీష్ముడు చెప్పిన ధర్మరాజ్య విస్తరణతో పోల్చి చెప్పడానికి సుతరామూ వీల్లేనంత అంతరం ఉంది. హాబ్స్ చెప్పిన ప్రాకృతిక యుగంతో అయితే భీష్ముడు చెప్పిన దానికి చాలానే భేదం ఉండనే ఉంది. హాబ్స్ చెప్పిన ప్రాకృతిక యుగానికి... భీష్ముడు చెప్పిన వికృత యుగానికి చెందిన మత్స్యన్యాయానికి కొంత సామ్యం కనిపిస్తుంది.

రూసో చెప్పిన ప్రాకృతిక యుగంలోని మనుష్యులు భావుకులు. వివేక హీనులైన కారణంగా వారికి సుఖదుఃఖాలనేవి లేనే లేవు. కానీ భీష్ముడు చెప్పిన ఆదిమ పురుషుడు పూర్ణవివేకం,సుఖం కలిగినవాడు. భారతీయ శాస్త్రాలలో రెండు విధాలైన పురుషులు సుఖజీవనులుగా ఉండగలుగుతారని చెప్పారు. అత్యంత వివేకహీనుడైన మూఢుడు మొదటి విధం కాగా, పరమ వివేకి, తత్త్వవేత్త రెండో విధానికి చెందినవారు. మిగిలిన వారందరూ మధ్యస్థులు, దుఃఖ భాజనులుగానే ఉంటారు...

రూసో చెప్పిన 'ప్రాకృత పురుషుడు' మొదటి తరగతికి చెందినవాడు. భీష్ముడు చెప్పిన 'కృతయుగ పురుషుడు' రెండో తరగతికి చెందినవాడు. లాంక్-రూసోలు చెప్పిన 'ప్రాకృత స్వర్ణయుగానికి చెందిన సమాజంలోని మానవులు', హాబ్స్ చెప్పిన 'ప్రాకృతిక మానవులు' వారి సుఖశాంతుల కోసం వారికి తెలియవచ్చిన విధంగా రాజ్యనిర్మాణం కావించుకున్నారు. కానీ భీష్ముడు చెప్పిన, 'ధర్మరాజ్యం నుంచి పతితుడైన మానవుడు' బ్రహ్మదేవుడిని శరణుజొచ్చి రాజనీతి శాస్త్రాన్ని పొందాడు. విష్ణువు నుంచి యోగ్యుడైన పాలకుడిని కూడా పొందాడు. వారిని గౌరవిస్తూ ఎప్పుడూ కూడా నీతిశాస్త్రాలలో పేర్కొన్న నియమాలను ఉల్లంఘించేవాడు కాదు.

రూసో కథనం ప్రకారం, రాజ్యంపై ఆధారపడిన మానవులకు ఉమ్మడి ప్రయోజనాలుండేవి. కానీ భీష్ముడు చెప్పిన రాజ్యంపై ఆధారపడిన వారికి బ్రహ్మ ద్వారా నిర్మితమైన 'విధిశాస్త్రం' ఉండేది. ఈ విధంగా భీష్ముడు చెప్పిన రాజ్యానికి ఆధారం పవిత్రమైనది; శ్రేష్ఠతమమైన విధిగా ఉండేది.

మొదట కృతయుగంలో వేదాది శాస్త్రాలుండేవి. వాటిని నేర్చిన జ్ఞాన, విజ్ఞాన సంపన్నులైన మానవులు రాజ్యం వంటివి లేని ధర్మరాజ్య కాలంలో నివసిస్తుండేవారు. అందరూ ధర్మనియంత్రితులైన వేదజ్ఞులు, ధర్మబ్రహ్మజ్ఞులే. అందరూ సుఖశాంతులతో సంతుష్టిగా వివిధ వైభవాలతో తులతూగుతుండేవారు. కాలక్రమంలో ప్రాక్తన కర్మానుసారంగా ఆసురీ వృత్తులు జాగృతం అయ్యాయి. దైవీ ప్రవృత్తులు అణగారిపోవడంతో వారు పతనం అయ్యారు. అట్టి అవస్థతో ఖిన్నులైన మానవులు మళ్లీ ధర్మ నియంత్రితమైన రాజ్యాన్ని స్థాపించడం కోసం బ్రహ్మదేవుని వద్దనుంచి రాజనీతి శాస్త్రాన్ని పొందారు. ఆ శాస్త్రాన్ని పరిపూర్ణంగా అమలు చేయడం కోసం విష్ణువు నుంచి రాజ్యభావనను పొందారు. అట్టి రాజ్యాన్ని, తమను తాము కూడా వచనబద్ధులనుగా చేసుకుని, కొన్ని పరిమితులకు లోబడిన షరతులతో సామాజిక ఒప్పందం లేదా సోషల్ కాంట్రాక్ట్ థియరీని అనుసరించి... ధర్మ నియంత్రితుడైన రాజును రాజ్యమందు స్థాపించుకున్నారు.

తూర్పు – పడమర

హిందీమూలం : కరపాత్రీ స్వామి
అనువక్త : నేతి సూర్యనారాయణశర్మ

ASVINS
Specialty Hospitals
Care+Cure+Comfort

40+ Years of Oncology Expertise
Over 7,00,000 Patients Treated
75,000 Successful Surgeries

Dr. G. Suryanarayana Raju
M.S. Mch, FRCS, FUICC
Chief of Surgical Oncology
40+ Years of Experience

Dr. D. Raghunadharao
MD, DM, FRCP (London), FACP
Chief of Medical Oncology
40+ Years of Experience

Expert Treatment At Affordable Prices

We Expertise in Treating All Cancers

Asvins Specialty Hospitals

6-3-903/A&B, Raj Bhavan Road, Somajiguda, Hyderabad, Telangana 500082.
www.asvinshospitals.com Ph: +91 94404 45775

Book Your Consultation Now +91 9440445775

We do all types of Radical, Organ Sparing and Laparoscopic Surgeries

SERVICES

SURGICAL SPECIALTIES: Anaesthesiology • Breast Surgery • Bone & Soft Tissue Tumors • Gynaecology & Gynaec Oncology Head & Neck Oncology • Minimal Access Surgery • Neurosurgery • Plastic & Reconstructive Surgery • Surgical Oncology Thoracic Oncology • Transplant Surgery • Urology, Andrology & Endo Urology • Vascular Surgery

MEDICAL SPECIALTIES: Bone Marrow Transplant • Cardiology • Chest Medicine • Endocrinology • Gastroenterology Hematology & Hemato Oncology • Internal Medicine • Intensive Care • Medical Genetics • Medical Oncology • Nephrology & Dialysis • Neurology • Orthopaedic & Rheumatology

అశ్విన్ క్యాన్సర్ కేర్, భీమవరంలో

ప్రతి నెల మొదటి ఆదివారం

ప్రముఖ సర్జికల్ ఆంకాలజిస్ట్
డా॥ జి. సూర్యనారాయణ రాజు
M.S. MCh, FRCS, FUICC సర్జికల్ ఆంకాలజీ అధినేత
వ్యవస్థాపక డైరెక్టర్, అశ్విన్స్ స్పెషలిటీ హాస్పిటల్స్
మాజీ సభ్యుడు, MARB, NMC, న్యూఢిల్లీ
మాజీ సహచరుడు. రీసెర్చ్ & ప్రాజెక్ట్స్ డీన్, రిజిస్ట్రార్, ప్రొఫెసర్
మరియు సర్జికల్ ఆంకాలజీ వ్యవస్థాపక అధిపతి, నిమ్స్

ప్రముఖ గైనో ఆంకాలజిస్ట్
డా॥ రమణి GSV
MS, OBG
కన్సల్టెంట్ గైనకాలజీ, గైనక్ ఆంకాలజీ &
ప్రివెంటివ్ ఆంకాలజీ

ఈ దిగువ లక్షణాలు కలవారు డాక్టర్ గారిని సంప్రదించగలరు.
తెల్ల బట్ట, అధిక నెలసరి, PCOS లక్షణాలు, గర్భసంచి క్యాన్సర్, అండాశయ క్యాన్సర్, అండాశయపు గడ్డలు & నీటి గడ్డలు, గర్భ సంచి కణితులు, గర్భాశయ క్యాన్సర్ వ్యాక్సిన్ (HPV), రుతువిరతి తర్వాత సమస్యలు, వీర్యకాలిక దగ్గు, దగ్గేటప్పుడు రక్తం పడటం, మూత్రంలో రక్తం, ఆహారం మింగలేకపోవడం, నోటి పూతలు, మెడలో గడ్డలు, రొమ్ము లో గడ్డలు, వాంతులు, రక్తపు వాంతులు, కామెర్లు, వీర్యకాలిక అతిసారం, మలబద్ధకం, రక్తస్రావం, తెల్లబట్ట

అభినవ్ డయగ్నోస్టిక్స్, జెపి రోడ్, ఆనంద బ్లడ్ బ్యాంకు దగ్గర, భీమవరం
08816 224338

ప్రతి నెల రెండవ ఆదివారం

ప్రముఖ హేమాటో ఆంకాలజిస్ట్
డా॥ గెంటే. విక్రమ్ కుమార్
MBBS, MD ఇమ్యునో- హెమటాలజీ మరియు రక్త మార్పిడి (JIPMER),
పోస్ట్ డాక్టోరల్ ఫెలోషిప్ ఇన్ క్లినికల్ హెమటాలజీ (CMC వెల్లూర్)
కన్సల్టెంట్ హెమటాలజీ మరియు
హెమటో- ఆంకాలజీ

ఈ దిగువ లక్షణాలు కలవారు డాక్టర్ గారిని సంప్రదించగలరు.
బ్లడ్ క్యాన్సర్, అధిక రక్తస్రావం (Bleeding Problem), రక్తహీనత (Anaemia), ప్లేటెలెట్స్ కణాలు తగ్గడం, రక్త కణాలు సమస్య, రక్తం అధికంగా గడ్డకట్టడం, పసకలు (Jaundice), ప్లీహం పెద్దగా అవడం (Splenomegaly), బోన్ మ్యారో మార్పిడి

లోటస్ డయగ్నోస్టిక్స్, జెపి రోడ్, ఆనంద బ్లడ్ బ్యాంకు దగ్గర, భీమవరం
08816 230555

ఉదయం గం॥ 10:30ల నుండి గం॥ 2:00ల వరకు

గమనిక పేషెంట్స్ తమ పాత రిపోర్టులతో సంప్రదించండి

అన్ని రకాల క్యాన్సర్ల కు చికిత్స మరియు సలహాలు ఇవ్వబడును.

అపాయింట్మెంట్ కొరకు అచ్చయ్య: **98858 45775** సీత: 9618161032

గణపతి దేవుడు

35

కరువు సమస్య తీరాక మళ్లీ వీరశైవులు, వీరవైష్ణవులు ఒకరినొకరు చంపుకోవడం ప్రారంభించడంపై తిక్కన, కేతన చర్చించుకుంటున్నారు.

కరువులో కూడా మతఘర్షణలు ఆగలేదు తెలుగు రాజ్యాలలో ఏడేళ్ల కరువు కొందరిని మొదటి ఏడాదే పొట్టన పెట్టుకుంటే.. కొందరిని రెండో ఏడాది, మూడో ఏడు నుంచి ఎక్కువమంది మూకుమ్మడిగా చావడం మొదలయ్యాక మతఘర్షణలు కొంచెం తగ్గాయి. ఏడేళ్లూ ప్రాణాలు కాపాడుకోవడమే గగనం కాబట్టి మతప్రసక్తి ప్రభావం బాగా తగ్గింది. కాస్త గంజి కడుపులో పడ్డాక గంజి పోసేవాడు మన శైవుడా? గంజి వండేవాడు మన వైష్ణవుడా? అనేవి మెల్లగా మొదలయ్యాయి. గంజి కేంద్రాలు ఆగిపోయి మళ్లా అందరూ తమ తమ వృత్తులలోకి, పనిపాటల లోకి వెళ్లడం మొదలవ్వగానే మత తీవ్రవాదులు ముఖాన విబూధి, తిరునామాలు దిద్దడం ప్రారంభించారు.

''గత మానం అమావాస్యనాడు మన వెనుకవీధిలో నలుగురు వైష్ణవులను చంపేశారు. తెలిసిందిగా..''

''నువ్వే చెప్పావు కేతనా..!' అన్నాడు తిక్కన నిర్వేదంగా.

ఆయన ముఖమంతా చిరాకు, అసహనం, కోపం, అసహ్యం.. తదితర స్పందనల తేనెతుట్టె కదిలినట్లుంది.

మత్తి భానుమూర్తి

ఆ అసహనం వల్ల కూర్చుంటున్నాడు.. మళ్లీ లిప్తలలోనే లేచి తిరుగాడుతున్నాడు.

''అదే.. అది చేసినవాళ్లు ఎవ్వరో విచారించమని మన పుర దండనాథుడు సామలప్పను అభ్యర్థించాను. ప్రభువు తిక్కమహారాజుగారికి కూడా విన్నవించాను. ఆయన గూఢచార నియోగాధిపతికి పురమాయించాడు. కాని ఇవి రాజ్యమంతా కాకపోయినా అక్కడక్కడా జరుగుతూనే ఉన్నాయి. ఇతర రాజ్యాల్లో కూడా చెదురుమదురు సంఘటనలు వినవస్తున్నాయి. ఒకప్పుడు వైష్ణవులు సౌమ్యంగా ఉండేవారు. శైవులు రెచ్చగొట్టినా తలవంచుకుని విష్ణునామం స్మరిస్తూ సాగిపోయేవారు. ఇప్పుడు వాళ్లల్లో కూడా వీరవైష్ణవ వర్గం తయారయ్యింది. దాంతో అగ్నికి ఆజ్యం పోసినట్లయ్యింది.''

తిక్కన, కేతన చాలా చింతాక్రాంతులై ఆలోచనల్లో ఉండిపోయారు.

శైవం, వైష్ణవం అనే మత భావనలు అనాదిగా ఉన్నాయి. శైవం ఎప్పుడూ ఉద్రేక భావనమే. ఆదిమ కాలంలో రౌద్రం రాజ్యమేలినప్పుడు ఆ రౌద్రానికి దైవరూపమే రుద్రుడు. వైష్ణవానికి ఇంద్రుడు ప్రధాన దైవంగా ఉన్నప్పుడు వైష్ణవం కూడా ఉద్రిక్తంగానే ఉంది. యజ్ఞయాగాదులు తగ్గి భక్తి అనే కొత్త భావన వచ్చాక సమాజంలో రౌద్రం కాస్త తగ్గినప్పుడు రుద్రుడు కంటే శివుడు ముందుకొచ్చాడు. అలాగే ఇంద్రుడు తగ్గి విష్ణువు ముందుకొచ్చాడు.

ఇదిఇలా ఉండగా జైనం.. ఆ తర్వాత బౌద్ధం.. ముఖ్యంగా బౌద్ధం తెలుగు రాజ్యాల ప్రజలంతా.. వారూ వీరూ అని లేదు అందరూ బౌద్ధులే అన్నట్లుగా బౌద్ధం తెలుగునాట పూర్తిగా విస్తరించింది.

అప్పుడు కూడా వైదికదైవాలను పూజించే వర్గాలు కూడా ఉన్నాయి. కాని ఉద్రిక్తతలు చెప్పుకో తగ్గంతగా లేవు.

మళ్లీ శంకరభగవత్పాదులు వచ్చాక బౌద్ధం వెనుకపట్టు పట్టగా వైదికం మళ్లీ విజృంభించ సాగింది. ఇటీవల బనవణ వచ్చాక ఆయన ప్రభావంతో.. కొందరు వీరశైవ కవి, పండితులు.. వీరశైవులనే గుంపులను రెచ్చగొడుతున్నారు. శైవాన్ని ఎవరైనా ఏమైనా అంటే చాలు వాళ్లను తిట్టడం కొట్టడం. ఇటీవల అది మరింత పెరిగి చంపడం కూడా ఎక్కువయ్యింది.

ఆ తర్వాత రామానుజులు రావడంతో వైష్ణవం అధికమయ్యింది. శైవానికి విరుద్ధంగా దానిని పెంచి పోషించారు కొందరు వైష్ణవవాదులు. ఇక అక్కడి నుంచి రెండు వర్గాలు బాహాబాహీ.. ముష్టాముష్టి. కొట్టుకోవడంతో మొదలై చంపుకోవడం వరకు వెళ్లింది.

ఈ ధోరణి అన్నిరాజ్యాలలో అన్నిమండలాలలో, అన్ని స్థలాల్లో, గ్రామాలలో లేదు. కొందరు సమయ పెద్దలు గట్టిగా ఈ పెడ ధోరణులను అణచివేస్తున్నారు. అలాంటి వారిని కూడగట్టి తిక్కన హరహర దళాలను ఏర్పాటు చేశాడు.

ఈ అంశానికి సంబంధించి ఆయనకు చిన్నరాజ్యాల పాలకులు కూడా సహకరిస్తున్నారు. ఈ ఏడేళ్ల కరువు కాలంలో చిన్న రాజ్యాలలో కూడా గణపతి దేవుడు గంజి కేంద్రాలు తెరిపించి ఆకలిచావులను నివారించాడు.

ఆయా రాజ్యాల తెలుగుప్రజలే కాదు పాలకులు కూడా గణపతిదేవుని నామస్మరణ చేయడం ఉద్ధృతమైంది.

తిక్కనార్యుడు రెండు పడవలపై కాదు.. నాలుగు పడవలపై ప్రయాణం చేస్తున్నాడు. తెలుగు సాహిత్య రచన మొదటిది అయితే మంత్రి నియోగ నిర్వహణ రెండవది. మూడవది తెలుగుజాతి ఏకత్వం. నాలుగవది సమాజాన్ని పట్టి పీడిస్తున్న మత మౌఢ్యాన్ని రూపుమాపడం.

ఇప్పుడు తెలుగుభాషా జాతి ఏకత్వం కనుచూపు మేరలోకి వచ్చేసింది. అన్ని దక్షిణావర్తపు రాజ్యాలు భాషా రాజ్యాలుగా రూపాంతరీకరణ చెందుతున్నప్పుడు సహజంగా ఏ భాషవారు ఆ ప్రాంతాలకు వెళ్లిపోతున్నారు.

కాని ఈ మధ్యలో ఈ మత దుర్మార్గాలు రోజురోజుకూ తీవ్రమౌవడం ఆయనను చింతాక్రాంతుడ్ని చేస్తోంది. పనిపాటాలేని నీచులే శైవ, వైష్ణవ వర్గాలుగా తయారై సమాజాన్ని చీల్చి పైశాచిక ఆనందాన్ని పొందుతున్నారు. ఈ సమస్య నివారణకు అహోరాత్రులు ఆలోచించి ఆయన సమాజం ముందుకు తెచ్చినదే హరహరతత్వం.

అంటే హరి,హరుడు.. లేదా శివుడు, కేశవుడు ఒక్కటే అనే భావన. ఇది కూడా ప్రాచీన భావనే అయినా దానిని ఇప్పుడు తిక్కనార్యుడు చేపట్టడంతో అది బాగా సమాజంలో చొచ్చుకుపోతోంది. శాంతికాముకులై తమ పనేదో తాము తలవంచుకుని చేసుకుంటూ బతికే రైతులకు, వృత్తిదారులను ఈ హరిహర తత్వం బాగా ఆకర్షిస్తోంది.

'జాగృతి' నిర్వహించిన స్వర్గీయ కొండపాక కిషన్‌రావు స్మారక నవలల పోటీలో ప్రథమ బహుమతి పొందిన రచన

ఆయా బృందాలు ఎప్పటికప్పుడు అన్ని రాజ్యాల్లో జరుగుతున్న మత ఘర్షణలు ఆయనకు చేరవేస్తున్నారు.

అప్పుడే ప్రాంగణం వద్ద ఓ ఆశ్వికుడు వచ్చి ఆగాడు. అతడు కపర్దిభట్టు. తిక్కన ఏర్పరచిన హరిహరదళాలకు అత్యున్నత నాయకుడు. అశ్వాన్ని జంతు చావిడి నిర్వాహకుడికి అప్పగించి భవంతి పైకి వచ్చి, తిక్కనకు సాగిలపడి నమస్కరించాడు. ''విష్ణురూపాయ.. నమశ్శివాయ..'' అన్నాడు పలకరింపుగా.

అది తిక్కనార్యుడు నిర్దేశించిన ఊతపదం. అదే ఆ దళ సభ్యుల పలకరింపు విశేషం.

తిక్కన, కేతన కూడా తిరిగి అదే మాటతో స్పందించారు.

''చెప్పు కపర్ది.. ఏవిటి విశేషాలు. ఏయే రాజ్యాలలో ఎలా ఉన్నాయి పరిస్థితులు? మన కార్యకలాపాలు ఏవిటి?''

''కరువు తగ్గాక వీళ్లకు మత కరువు పెరిగింది గురుదేవా. వీరశైవులు, వీర వైష్ణవులు కూడా విజృంభిస్తున్నారు. ఏది ఏమైనా వైష్ణవులను నిర్జించాలని శైవులు.. శైవులను అంతమొందించాలని వైష్ణవులు తీవ్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తూనే ఉన్నారు.

''సరే! సరే.. మరి మన కార్యకలాపాల విశేషా లేమిటి?హరిహరతత్వం పట్ల ప్రజలలో స్పందన ఎలా ఉంది?''

''అద్భుతం. ఎన్నో గ్రామాల్లో మన తత్వం పట్ల అద్భుతమైన స్పందన వస్తోంది. అయితే...మీకు చెప్పకుండా ఓ అడుగు ముందుకు వేసి.. ఓ అంశం నిర్వహించాం.. అందుకు నన్ను క్షమించాలి..'' అన్నాడు కపర్ది.

తిక్కనామాత్యుడు, కేతన కూడా ఆశ్చర్యంగా చూశారు కపర్దిని.

కపర్ది నసుగుతూనే శైవకవి నీలకంఠమయ నివాసంలో జరిగిన వృత్తాంతాన్ని తిక్కనామాత్యునికి జరిగింది జరిగినట్లు వివరించి తలవాల్చి నిలుచున్నాడు.

తిక్కనామాత్యుని కంటే ముందుగా స్పందించిన వాడు కేతనామాత్యుడు.

''అంటే జరుగుతున్న వీరశైవుల దుష్కృత్యాలకు శివకవులే కారణమని నీ అభిప్రాయమా? అభిప్రాయం సరే.. అంటే కవులనే చంపేస్తావా? హమ్మో హమ్మో.. ఎంత దారుణానికి సిద్ధమయ్యా వయ్యా కపర్ది?'' అన్నాడు.

కపర్ది చెప్పినదంతా సాలోచనగా వింటున్న తిక్కనామాత్యుడు కదిలి కేతన భుజం సున్నితంగా పట్టి ఇవతలకు లాగి.. అనంతరం కపర్ది భుజం తట్టాడు.

''కవి పండితుల వల్లనే సమాజంలో ఈ మత వైపరీత్యాలు పెరిగిపోతున్నాయని మనం చర్చించుకున్న అంశాన్ని కపర్ది నిజంగానే సమాజంలో చూశాడు కాబట్టి స్పందించాడు. ఇందులో తప్పు పట్టడానికేముంది కేతనా?'' అన్నాడు నింపాదిగా సాలోచనగా.

కవులపై దండెత్తడం అనేది కేతనకు నచ్చలేదు కాని కవులు ఈ మత జాడ్యానికి ఆజ్యం పోస్తున్నారన్న భావనను కేతన కూడా అంతరంగంలో అంగీకరించిన అంశమే.

''మధ్య ప్రాచ్యంలో పుట్టిన కొత్త మతం.. అదే.. మహమ్మదీయ మతం.. అది కూడా ఆ మతాన్ని విశ్వసించినివాళ్లు..అంటే ఇతర మతస్తులు.. అసలు మనుష్యులే కాదన్నట్లు.. వాళ్లను నిర్జించాలని ఆ మతం చెబుతుందని తెలిసినప్పుడు ఆశ్చర్యపోయాను కాని మన వీరశైవులు చెబుతోంది కూడా అదే కదా.. ప్చ్..'' అన్నాడు తిక్కనార్యుడు.

కేతన, కపర్ది కూడా సాలోచనగా ఉండిపోయారు.

మరి కాసేపటి తర్వాత కపర్దిభట్టు, ''మరొక్క సంగతి మీ చెవిన వేయాల్సి ఉంది మహామాత్యా! ఈ కరువు తర్వాత.. ఇప్పుడు వీళ్లకు తోడుగా మన గ్రామాలకు ఓ కొత్త దేవుడొచ్చాడండి..'' అన్నాడు

తిక్కన, కేతన కూడా ఒక్కసారే ''కొత్త దేవుడా??''అన్నారు ఆశ్చర్యంగా.

''ఆ.. కొత్త దేవుడే వచ్చాడు. ఈ కొత్త దేవుడు అటు వీరశైవులకు, ఇటు వీరవైష్ణవులకు.. నాకైతే.. ఈ రెండు వర్గాలకు ఈ కొత్త దేవుడు సహాయ పడుతున్నట్లే ఉంది. ఎవరో ఆర్థిక సాయం, రాజ్య ప్రోత్సాహం కూడా అందిస్తున్నారని నా అనుమానం..''

దిగ్గున లేచాడు తిక్కన. రాజపోషణ?? కొత్త కోణం!!

''ఏమిటి నువ్వు చెబుతున్నది?!.. నిజమా??''

''సందేహం గురుదేవా! కాస్త పొగ కనిపించింది. నిప్పు ఎక్కడో వెదకాలి. వెదికి ఎక్కడ ఎవరు ఆ నిప్పు పెట్టారో తమరికి నివేదిస్తాను..''

* * *

కోరాడ గ్రామం, కోన రాజ్యం..

ఉదయం ఇంకా పూర్తిగా తెల్లవారలేదు. సమయ శెట్టి కలభానాయడు చాలా హడావిడిగా ఉన్నాడు. ఒకవైపు దూరంగా వీధి చివరి వరకు చూస్తూ.. మరోవైపు గ్రామస్తులంతా అక్కడకు వచ్చారో లేదో విహంగవీక్షణం చేస్తున్నాడు.

పొలాలకు పోవాల్సిన కాపులు తప్పనిసరై వచ్చారు. అవతల పొలంలో వాళ్లకు చాలా పని ఉంది. అది వదలుకుని ఇక్కడ ఉండటం వాళ్లకు చాలా చిరాగ్గా ఉంది. అలాగే చాకలి మానప్ప, కమ్మర జాలయ, పంచాణం గిరయ్య.. తమ పని ఆగిపోయిందని కోపంగా ఉన్నారు. 'తప్పకుండ రావాలి.. రాకుంటే బాగోదు' అని సమయసెట్టి బెదిరిస్తూ చాటింపు వేయించడం వల్ల అందరూ పనులు

మానుకుని ఉన్నారు కానీ చాలామందికి ఆసక్తి లేదు.

వీళ్లంతా సాధారణ రైతులు, వృత్తిదారులు. ఈ వ్యవస్థను మోసే అసలు సిసలు పల్లకి బోయీలు. వీళ్లందరకూ పనే పరమాత్మ. వృత్తే దైవం.

కాని ఈ అధికారులు, పూజారులు వాళ్ల మానాన వాళ్లను బతకనివ్వరు. శైవ గురువులు, శైవ గాయకులూ, శైవ నటకులు, శైవ ప్రవచనకారులు.. గ్రామానికి వచ్చిపడుతుంటారు. కారణం గ్రామ సమయశెట్టి శైవుడు. వీర శైవుడుగా చెప్పుకుంటాడు కూడా. వైష్ణవ గురువులను గ్రామంలోకి అడుగు పెట్టనివ్వడు.

ప్రక్క గ్రామం మోదుమూడిలో సమయశెట్టి వైష్ణవుడు. అక్కడ అంతా వైష్ణవ భజన.. పూజలు, ప్రతాలు అన్ని వైష్ణవమే. శైవులకు ఆ గ్రామ ప్రవేశం లేదు.

"వస్తోంది సాక్షాత్తూ దేవత. గిరిరాజమ్మవారు. ఆమె శైవదేవత కాదు వైష్ణవ దేవత కాదు. కేవలం దేవత.."

ఊరంతా ఆశ్చర్యపోయి కాస్త ఊపిరి పీల్చుకుంది. ముఖ్యంగా శైవం, వైష్ణవం కాదు అంటే గొడవలు ఉండవని ఆ రాబోయే దేవతపై కొంత ఆసక్తి ఏర్పడింది.

గ్రామదేవత పోకలమ్మ అంటే గ్రామజను లందరికి ఇష్టం. ఆ యమ్మ జాతరలకు ఊరు ఊరంతా పనులు మానుకుని పూనుకుంటుంది. మరే దేవుడి పేరు చెప్పినా వింటారు. దండలు పెడతారు. అంతేకానీ తమ నిత్య వ్యవసాయ కార్యకలాపాలు మానుకోరు. వృత్తిదారులు కూడా మౌనంగా తమ పనిలోకి పోతారు. పూర్తి స్థాయిలో అన్నిపనులు వదులుకుని తిరేగేవారే ఈ వీరశైవులు.. లేదా వీర వైష్ణవులు.

కోన రాజ్యంలోని కోరాడ గ్రామానికి గిరిరాజమ్మ అనే దేవత వస్తోందని.. అందరూ ఆమె దర్శనార్థ తప్పక సమయభవనం వద్దకు రావాలని సమయ శెట్టి చాటింపు వేయించాడు.

సమయ భవన చావిడి వద్ద చేరిన జనులంతా ఎవరి ఆలోచనలో వాళ్లున్నారు.

ఉదయం మెల్లగా ఎండ పెరుగుతోంది. మరి కొంతసేపటికి మేళతాళాలు వినవచ్చాయి.. అంతా చురుకయ్యారు.

సమయశెట్టి బాట వెంట ముందుకు పరిగెత్తాడు. మేళతాళాలవారి వెనగ్గా ఓ పల్లకి.. ఆ వెనకగా కొందరు చేతులు జోడించి అమ్మవారి భజనలు చేస్తూ రావడం కనిపిస్తోంది.

పల్లకి ఆగింది. క్రిందికి దించారు బోయీలు.

లోపలి నుండి ఓ అమ్మవారి విగ్రహ రూపంలో ఉన్న బలిష్టమైన మహిళా కారం అందరికి కనిపించింది. నుదుటిపై విభూతి లేదు, నామాలు లేవు. నిండుగా గంధపు పూత.. దానిపై గుండ్రని ఎర్రెర్రని బొట్టు.. కళ్ల చుట్టూ కాటుక. ముక్కుకు ముక్కెర.. పెదాలకు లత్తుక.. మెడనిండా నిండుగా నాలుగైదు వరసలలో నిమ్మకాయల దండలు.. కంచుకం లేదు. కానీ నిమ్మకాయల దండలు శరీరాన్ని కప్పెట్టాయి. కాషాయ చీరే నిండుగా ధరించి ఉంది. పసుపురంగు నడబంధం.. కాళ్లకు వెండి, బంగారు పట్టీలు, అశీంలు. పాదాలకు పావుకోళ్లు.. మొత్తంగా చూపులను లాగేసే నిండైన ఆకారం.. అలంకరణ.

ముందుగా సమయశెట్టి ఆమె కాళ్లపై సాష్టాంగ పడిపోయాడు. వెంటనే భార్యాపిల్లలు. ఆ వెనగా ఆయన అనుయాయులు.. మేళతాళాలు ఉద్రేకంగా ఉద్వేగంగా మోగుతుండగా అమ్మవారు కదిలి అందరిని చిరునవ్వుతో చూస్తూ చావిడివద్ద కాసేపు నిలబడింది.

ఆ రూపాన్ని సంభ్రమంగా చూస్తూ గ్రామజనులు యావత్తూ చేతులెత్తి ఆమెకు నమస్కరించారు. కొందరు ఆమె చుట్టూ కొబ్బరికాయలు గిరగిరా తిప్పి ఆమెకు తాకించారు. ఆమె చేతితో తాకాక వాటిని ఆమె ముందు కొట్టారు. ఒకరు రెండు మేకలను ఆమె చుట్టూ తిప్పి ఆమె తాకాక పక్కకు తీసుకు పోయారు. తర్వాత గ్రామ శివాలయంలో ఉండే పెద్ద హారతిపళ్లెం తెచ్చి అందులో మూడు నాలుగు వీసెల కర్పూరం వేసి వెలిగించి ఆమెకు అఖండహారతి పట్టారు. అలా కాసేపు ఆమె వద్ద పూజ, ప్రసాద వితరణ.. తతంగాలు జరిగాయి.

ఆ రూపాన్ని సంభ్రమంగా చూస్తూ గ్రామజనులు యావత్తూ చేతులెత్తి ఆమెకు నమస్కరించారు. కొందరు ఆమె చుట్టూ కొబ్బరికాయలు గిరగిరా తిప్పి ఆమెకు తాకించారు. ఆమె చేతితో తాకాక వాటిని ఆమె ముందు కొట్టారు. ఒకరు రెండు మేకలను ఆమె చుట్టూ తిప్పి ఆమె తాకాక పక్కకు తీసుకు పోయారు. తర్వాత గ్రామ శివాలయంలో ఉండే పెద్ద హారతిపళ్లెం తెచ్చి అందులో మూడు నాలుగు వీసెల కర్పూరం వేసి వెలిగించి ఆమెకు అఖండహారతి పట్టారు.

అలా కాసేపు ఆమె వద్ద పూజ, ప్రసాద వితరణ.. తతంగాలు జరిగాయి.

అప్పటివరకూ అక్కడకు రావడానికి ఆసక్తి లేని.. ఆమె కోసం ఎదురు చూడటం ఇష్టంలేని.. గ్రామస్తులు కూడా ఇప్పుడు ఆమె గొప్ప మహిమలున్న దేవత అని గాఢంగా నమ్మేశారు. అనంతరం ఆ దేవతను సమయశెట్టి వినయంగా లోపలికి తీసుకువెళ్లాడు.

తిరిగి బయటకు వచ్చి చెప్పాడు సమయశెట్టి.

"అమ్మవారు గిరిరాజమ్మ.. మహాదేవత. గొప్ప మహిమలున్న దేవత. ఒక్కొక్కరు లోపలికి వెళ్లి ఆమె కాళ్లకు నమస్కరించి ఆమె ఆశీర్వాదం తీసుకోండి. మీ కష్టాలన్నీ తీరిపోతాయి. మీరు కోరుకుంటున్న కోర్కెలు నెరవేరుతాయి.." అంటూ ఆమె మహిమలు వర్ణించి వర్ణించి చెప్పాడు.

దేవతలను గుడులలో విగ్రహాలుగా మాత్రమే చూసిన గ్రామీణులు దేవత అనే ఆమెను ప్రత్యక్షంగా చూడటం..

వారి కంటికి ఆమె ఊహించిన దాని కంటే మరింత దర్పంగా, నిజంగానే మహిమగల దేవతగా కనిపించడంతో అంతా వరునకట్టి లోపలికి వెళ్లసాగారు. దర్శనానంతరం బయటకు వచ్చి ఆమె పాదధూళితో తరించామంటూ ఆనందంతో తిరిగి ఇళ్లకు వెళ్లసాగారు అంతా.

వెళుతున్నప్పుడు ఓ ఇంటామే పొరుగింటామెతో "అనకూడదు కాని ఆ దేవత.. ఏంటో.. ఆడ మగా కాని నపుంసకుడల్లే ఉంది కదూ?! అయినా దేవత కదా.. అనకూడదులెమ్మా.." అని గుసగుసగా అంటూ, లెంపలేసుకుంటూ ముందుకు సాగింది.

విన్నామె బుగ్గలు నొక్కుకుంది. బుగ్గన చేయి పెట్టుకుని ఆ దేవత రూపాన్ని ఊహిస్తూ కాసేపు నిలబడిపోయింది. ఆనక అంది, "అవును వదినా.. నాకూ అలాగే అనిపించింది. అయినా నువ్వన్నట్లు నాకెందుకులే. దేవత కదూ అనకూడదులే.."

ఈ సంగతి ఆ నోటా ఈ నోటా ఊరంతా చెప్పుకున్నారు.

గిరిరాజమ్మ దేవత ఆ రోజంతా ఆ గ్రామంలోనే ఉంది. రాత్రి కూడా సమయశెట్టి ఇంట బస చేసిందట.

ఆ తర్వాత దగ్గర గ్రామాలలోని వీరవైష్ణవులను ఎవరో తెలియని దుండగులు చంపేస్తున్నారని, దాదాపు యాభై మంది వరకు వీరవైష్ణవులు హత్యకు గురి అయ్యారని గ్రామస్తులకు తెలిసింది. ఒకరికొకరు చెప్పుకున్నారు.

అందులో కోటికుప్పల ఒక గ్రామం. ఆ గ్రామంలో హత్యకు గురి అయినవాడు శ్యామలయ.

ఆయన ఇంటికి మా బృందం వెళ్లింది. ఆయన భార్య, తల్లిదండ్రులు, పిల్లలు, చుట్టుపక్కల వాళ్లను అందరిని కలిసి ఎన్నో ప్రశ్నలు అడిగాము. మాకు అర్థమైంది ఏవిటంట..ఈ గిరిరాజమ్మ పేరుతో వచ్చిన గ్రామదేవత ఎవరో సృష్టించి పంపిన ఓ దుర్మార్గం అని.

మరికొన్ని రోజుల తర్వాత..

చింతలమడక గ్రామం..

గ్రామ సమయశెట్టి కొంగరనాయుడు చాటింపు వేయించాడు. ఆయన వీర వైష్ణవుడు.

"రేపు ఉదయం మన గ్రామానికి గిరిరాజమ్మ అమ్మవారు వస్తున్నారు. ఆమె శైవ దేవత కాదు. వైష్ణవ దేవత కాదు. పూర్తిగా గ్రామదేవత మాత్రమే. అందరూ ఆమె దర్శనానికి రావాలి."

ఆ గిరిరాజమ్మ దేవత చింతలమడక గ్రామం వచ్చింది. కోరాడ గ్రామంలో జరిగిన దృశ్యమంతా చింతలమడక గ్రామస్తులు కూడా అనుభూతించారు. ఆ రాత్రి ఆమె కూడా ఆ సమయశెట్టి ఇంటనే బస చేసింది. ఆ తర్వాత చుట్టుప్రక్కల కొన్ని గ్రామాలలో వీరశైవులను ఎవరో హత్య చేయడం జరిగింది.

అలాంటి గ్రామాలలో పెసరపాడు ఒకటి. ఆ గ్రామంలో వీరభద్రప్ప హత్యకు గురి అయ్యాడు. ఎందుకు ఎవరు హత్య చేశారో అర్థంకాక కుటుంబ సభ్యులు, ఆయా గ్రామాల సమయ పెద్దలు అయోమయంలో ఉన్నారు. తమ వారు హత్య కావడంతో వీర శైవులు మరింత తీవ్రంగా వీర వైష్ణవులపై దాడులకు దిగుతున్నారు. అలాగే వీర వైష్ణవులు కూడా తమవారు పతులు కావడంపై పగతో రగిలిపోతున్నారు.

రానురానూ ఈ మత ఘర్షణలు మరింత తీవ్ర రూపం దార్చుతున్నాయి.

* * *

కపరిభట్టు నివాసం, మరకతంపాడు గ్రామం

హరిహర బృందం సభ్యులు ఒక్కరొక్కరుగా ఆ నివాసానికి చేరుతున్నారు. అందరి ముఖాలలో ఒకటే ప్రశ్నార్థకం.. ఈ గిరిరాజమ్మ దేవత ఓ శైవ గ్రామం వెళితే ఆ చుట్టుప్రక్కల వైష్ణవులు చనిపోతున్నారు. వైష్ణవ గ్రామం వెళితే దగ్గరి గ్రామాలలో శైవులు చనిపోతున్నారు. ఇదేమిటి?

ఆమె నపుంసకుడు అని గ్రామస్తులు స్పష్టంగా గుర్తుపడుతున్నారు. అదేవిటి?

కొన్ని గంటలలోనే కపర్ది నివాసం హరిహర బృంద సభ్యులతో నిండిపోయింది.

ఎవరు ఆ గిరిరాజమ్మ దేవత? ఆమె కాలు పెట్టిన గ్రామం చుట్టువక్కల తప్పకుండా హత్యలు జరుగుతున్నాయి. కేవలం వీర శైవులే కాదు.. వీర వైష్ణవులే కాదు.. వాళ్లు వీళ్లు అని తేడా లేకుండా ఇద్దరూ చనిపోతుండగా ఇరు వర్గాలు కత్తులు నూరుతున్నాయి. ఎప్పుడో పెద్ద యుద్ధం లాంటిది ఈ తెలుగు రాజ్యాలలో జరగవచ్చు.. కాబట్టి కిం కర్తవ్యమ్?

అంతా కూర్చుని తీవ్రంగా చర్చించారు. ప్రణాళిక సిద్ధం చేసుకున్నారు.

ముందు ఆ దేవత కదలికలు గుర్తించాలి.. ఆమె ఎక్కడ బస చేస్తోంది.. తర్వాతి బస ఏ గ్రామం.. ఇత్యాది వివరాలన్నీ సేకరించి ఆమె ఎవరో ఆమె వెనుక ఎవరు ఉన్నారో.. మొత్తం గుర్తించాలి. ఇకపై ఆమె బస చేసిన గ్రామం పరిసరాల్లో ఎవరూ హత్యకు గురికాకూడదు!!

హరిహర బృందం సభ్యులు ఒక్కరొక్కరుగా ఆ నివాసానికి చేరుతున్నారు. అందరి ముఖాలలో ఒకటే ప్రశ్నార్థకం.. ఈ గిరిరాజమ్మ దేవత ఓ శైవ గ్రామం వెళితే ఆ చుట్టుప్రక్కల వైష్ణవులు చనిపోతున్నారు. వైష్ణవ గ్రామం వెళితే దగ్గరి గ్రామాలలో శైవులు చనిపోతున్నారు. ఇదేవిటి?

ఒక బృందం ఆమెను నిశ్శబ్దంగా అనుసరించాలి..

రామప్ప నాయకత్వంలో ఆ బృందం ఆమెను అనుసరించింది. ఆమె ఆ రోజు బస చేసిన పడుగుపాడు గ్రామంలో కొందరు హరిహర అభిమానుల ఇంటికి ఈ రామప్ప బృందం చేరుకుంది.

ఆ గ్రామ సమయశెట్టి వీర వైష్ణవుడు. అంటే ఆ చుట్టుప్రక్కల గ్రామాలలోని వీర శైవుడిని వెళ్లు హత్య చేస్తారన్నమాట.

పగలల్లా ఆమెను ఊరు ఊరంతా కలిసేలా సమయశెట్టి నిర్వహించాడు. ఆ రాత్రి.. అర్ధరాత్రి దాటాక కొందరు వీరు వైష్ణవులు.. పరాయి గ్రామాల వాళ్లు ఆ సమయశెట్టి ఇంటికి రావడం రామప్ప బృందం గుర్తించింది. రహస్యంగా ఆ ఇంటిని చుట్టుముట్టి వారి సంభాషణలను విన్నారు. వారి మాటలు విన్నాక వారికి మూర్ఛ వచ్చినంత పనయ్యింది.

వెంటనే రామప్ప ఒకరిని కపర్ది వద్దకు పంపాడు.

"ఒక పెద్ద శైవ వైష్ణవ మతయుద్ధానికి ఈ సమయశెట్టి నాయకత్వంలో వీర వైష్ణవ వర్గం సిద్ధపడుతున్నది. తెలుగురాజ్యాల్లో ముసలం పుట్టించాలని వాళ్ల పన్నాగం."

"అంటే.. వాళ్లు.. అదే ఆ దేవత వెనుక ఉన్నవాళ్లు ఎవరు?!" కపర్ది ప్రశ్న.

"వాళ్లు మంరాఠం, కన్నడ కలిపి మాట్లాడుతూ మధ్య మధ్య తెలుగు మాట్లాడు తున్నారు.వాళ్లకు ఎవరో రాచమహిళ ప్రణాళిక, సహాయం, సహకారం అంది స్తోంది. ఈ దేవతకు కొందరు వణిజులు కూడా సహాయంగా ఉన్నారు. వీళ్ల గమ్యం తెలుగు రాజ్యాలలో మత ఘర్షణలు సృష్టించడం."

అది విన్న కపర్ది నోట మాట రాక నిలబడి పోయాడు.

ఆ మర్నాడు గిరిరాజమ్మ దేవత.. ఆమె బృందం అక్కడి నుండి దూరంగా మరో రెండు మూడు రాజ్యాలు దాటి దక్కను రాజ్యం ఒకటి ఎంచుకుని.. ఆ రాజ్యంలోని ఓ గ్రామంలోకి ప్రవేశించింది.

రామప్ప బృందం కూడా వెనకనే వెళుతూ ఆ గ్రామం పక్క గ్రామంలో ఎవరైనా హరిహరతత్వ అనుయాయులు ఉన్నారేమో వాకబు చేసి అక్కడ సంఘమిశ్రుడు అనే పేరున్న తిక్కనార్యుని పండిత శిష్యుని గుర్తించి ఆయన ఇంట బస చేశారు.

మరునాడు అన్నిగ్రామాలలో జరుగుతున్నట్లే గిరిరాజమ్మదేవతకు అట్టహాసంగా పూజా పునస్కారాలు జరిగాయి.

ఆ గ్రామ సమయశెట్టి శైవుడు.

ఆ రాత్రి చాలామంది వీరశైవులు దేవతను కలవడానికి రావడం రామప్ప బృందం గుర్తించింది. ఎవ్వరికి అనుమానంరాని రీతిలో దేవత బస చేసిన ఇంటివైపు వెళ్లి లోపల జరుగుతున్న చర్చలను వినడానికి సమయత్తమయ్యారు.

అయితే అక్కడే తప్పటడుగు పడింది.

(సశేషం)

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలవేళ ఇటీవల కీలక పరిణామం చోటుచేసుకొంది. మే 1 నుంచి చమురు ఉత్పత్తి చేసే దేశాల కూటమి ఆర్గనైజేషన్ ఆఫ్ ది పెట్రోలియం ఎక్స్‌పోర్టింగ్ కంట్రీస్- ఒపెక్, ఒపెక్‌ం నుంచి బయటకొస్తున్నట్లు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ప్రకటించింది. ఒపెక్ నుంచి బయటకు వచ్చినప్పటికీ మార్కెట్ డిమాండ్, పరిస్థితులకు అనుగుణంగా చమురు ఉత్పత్తిని క్రమంగా పెంచుతూ బాధ్యతాయుతంగా వ్యవహరిస్తామని, దేశీయ ఇంధన ఉత్పత్తిపై పెట్టుబడులను మరింత వేగవంతం చేస్తామని ఆ దేశం వెల్లడించింది. 1967 నుంచే ఒపెక్ సభ్యురాలిగా యూఏఈ, సౌదీ అరేబియా, ఇరాక్ తర్వాత మూడో అతిపెద్ద చమురు ఎగుమతిదారు. ఒపెక్ నిర్ణయాల్లో కీలకంగా వ్యవహరిస్తోంది కూడా.

ఒపెక్ నుంచి ఉపసంహరణ

చమురు ఉత్పత్తి కోటాలపై ఒపెక్ కూటములు విధించే పరిమితుల వల్ల యూఏఈ తన పూర్తి ఉత్పత్తి సామర్థ్యాన్ని వాడుకోలేకపోతోంది. తమ చమురు ఆదాయాన్ని పెంచుకోవాలంటే కూటముల నుంచి బయటకు రావడం తప్పనిసరని ఆ దేశం భావించింది. ప్రస్తుతం యూఏఈ రోజుకు సుమారు 5 మిలియన్ బారెళ్ల చమురును ఉత్పత్తి చేయగలదు. విజన్ 2031లో భాగంగా తమ ఆర్థిక వ్యవస్థను చమురుతో పాటు టెక్నాలజీ, టూరిజం లాంటి రంగాలకు విస్తరించాలని యూఏఈ భావిస్తోంది. ఈ రంగాల ప్రాజెక్టులకు అవసరమైన భారీ నిధుల సమకూర్చుకునేందుకు చమురును అధిక మొత్తంలో విక్రయించాలని నిర్ణయించుకుంది. యూఏఈ తన మార్కెట్ వాటాను పెంచుకోవడానికి తక్కువ ధరకే చమురును విక్రయిస్తే, ఇతర దేశాలూ ధరలు తగ్గించాల్సి రావచ్చు. కానీ ప్రస్తుతం అమెరికా – ఇరాన్ యుద్ధం వల్ల సముద్ర మార్గంలో చమురు సరఫరాలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. ఈ పరిస్థితుల్లో ఇప్పటికిప్పుడు యూఏఈ చమురు ఉత్పత్తిని పెంచినా, చమురు సరఫరాలో పెద్దగా తేడా ఏదీ రాకపోవచ్చు. యూఏఈ ఉత్పత్తిని పెంచే ప్రభావం చమురు ధరలపై కనిపించడానికి మరో 12 నుంచి 18 నెలల సమయం పడుతుందని పరిశీలకులు అంచనా వేస్తున్నారు.

కారణం ఇదేనా?

కాగా భౌగోళిక ఉద్రిక్తతలు, ఉత్పత్తి పెంపు విషయంలో ఒపెక్‌లో తలెత్తిన అంతర్గత కలహాల నేపథ్యంలో ఒపెక్ నుంచి బయటకు రావాలని, పొరుగు దేశం సౌదీ అరేబియాతో విభేదాల కారణంగా యూఏఈ నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఒపెక్ కూటమి దేశాల చమురు ఉత్పత్తి కోటాల కేటాయింపు విషయంలో గత కొన్నేళ్లుగా యూఏఈ, సౌదీ మధ్య విభేదాలు కొనసాగుతున్నాయి. చమురు ధరల నియంత్రణ, ఉత్పత్తి తగ్గింపు విషయంలోనూ ఈ రెండు దేశాల మధ్య ఏకాభిప్రాయం కుదరడం లేదు. మరోవైపు ఇరాన్ దాడుల విషయంలో సౌదీ అరేబియా వంటి తన ప్రాంతీయ మిత్రదేశాలు నరైన రీతిలో స్పందించకపోవడం పట్ల యూఏఈ అసంతృప్తితో ఉంది. కాగా, ఒపెక్ నుంచి యూఏఈ బయటకు రావడం దానికి నాయకత్వం వహిస్తున్న సౌదీ అరేబియాకు ఇది అతిపెద్ద దెబ్బగా విశ్లేషకులు భావిస్తున్నారు. ఇప్పటికే హార్మూజ్ జలసంధి మూసివేతతో చమురు ఎగుమతిలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఒపెక్ దేశాలకు యూఏఈ నిర్ణయం ఆందోళన కలిగిస్తోంది.

ప్రస్తుతం ఒపెక్ కూటమిలోని 11 దేశాల వద్ద దాదాపు 1,210 బిలియన్ బారెళ్ల చమురు నిల్వలు ఉన్నాయి. ప్రపంచంలోని మొత్తం ముడి చమురు నిల్వల్లో ఇవి 70 నుంచి 75 శాతానికి సమానం. వీటిలోనూ వెనెజువెలా, సౌదీ అరేబియా వద్దే అత్యధిక నిల్వలు ఉన్నాయి. యూఏఈ నిష్క్రమిస్తే ఒపెక్ కూటమి తన చమురు ఉత్పత్తి సామర్థ్యంలో సుమారు 15 శాతం కోల్పోతుంది. కూటమిలోని మొత్తం దేశాల వద్ద దాదాపు 1,350 నుంచి 1,400 బిలియన్ బారెళ్ల చమురు నిల్వలు ఉన్నాయి. ప్రపంచ మొత్తం నిల్వల్లో ఇది 80శాతానికి సమానం. ఒపెక్ కూటమిలోని దేశాలూ ఇందులో భాగస్వాములుగా ఉన్నాయి.రష్యా చేరికతో ఈ కూటమి చమురు సరఫరాపై అపారమైన నియంత్రణను కలిగి ఉంది.

భారత్‌కు మేలు చేస్తుందా?

యూఏఈ మన దేశానికి మూడో అతిపెద్ద వాణిజ్య భాగస్వామి. ఒపెక్ కూటమి నుంచి యూఏఈ వైదొలగడం భారత్‌కు ప్రయోజనకరంగా ఉంటుంది. ఎందుకంటే 2027 నాటికి తన చమురు ఉత్పత్తి సామర్థ్యాన్ని రోజుకు 5 మిలియన్ బ్యారెళ్లకు పెంచుకోవాలని యూఏఈ యోచిస్తోంది. మార్కెట్లో యూఏఈ చమురు లభ్యత పెరిగితే ముడి చమురు ధరలు తగ్గొచ్చు. బ్యారెల్‌కు 5 నుంచి 10 డాలర్ల వరకు ధర తగ్గినా భారత్‌కు బిలియన్ల రూపాయలు ఆదా అవుతాయి. భారత్ ఇప్పుడు రాయితీ ధరలపై నేరుగా యూఏఈ నుంచి చమురు కొనొచ్చు. అమెరికా – ఇరాన్ యుద్ధం ప్రారంభం కావడానికి ముందువరకు, భారత్ ఎల్‌పీజీ దిగుమతులలో ఎక్కువ భాగం హార్మూజ్ జలసంధి మీదుగా యూఏఈ నుంచే వచ్చేవి. భారత్‌లోని ప్రభుత్వ రంగ రిఫైనరీలు ఇండియన్ ఆయిల్, భారత్ పెట్రోలియం, హిందుస్థాన్ పెట్రోలియం ప్రధాన రిఫైనింగ్ ప్రాజెక్టులపై యూఏఈకి చెందిన అడ్నాక్, ఇతర కంపెనీలతో కలిసి పనిచేస్తున్నాయి. చమురు అన్వేషణ, మూల్యాంకనం కోసం అడ్నాక్ ఈ భారతీయ రిఫైనరీలతో ఒప్పందాలపై సంతకాలు చేసింది. ఇండియన్ ఆయిల్, భారత్ పెట్రోలియంలు ఏర్పాటుచేసిన సంయుక్త భాగస్వామ్య సంస్థ అడ్నాక్ ద్వారా అబుదాబిలోని ఆన్‌షోర్ బ్లాక్ 1లో చమురు అన్వేషణ హక్కులను పొందింది. మొత్తం మీద ఒపెక్ కూటముల నుంచి యూఏఈ వైదొలగడం అనే అంశం చమురు రంగాన్ని ప్రభావితం చేస్తుంది. అమెరికా – ఇరాన్ యుద్ధం ముగిసిన తర్వాత ఈ పరిణామం ప్రభావం చమురు మార్కెట్లలో కనిపించే సూచనలు ఉన్నాయి.

ట్రంప్ హర్షం

ఒపెక్ కూటముల నుంచి యూఏఈ వైదొల గడంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హర్షం వ్యక్తం చేశారు. యూఏఈ నిర్ణయం వల్ల అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు, గ్యాస్ ధరలు తగ్గుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

ది ఎమిరేట్స్
ణ?

ఇరాన్ ఓడరేవుల మీద అమెరికా నౌకాదళ నిర్బంధం కారణంగా ఆదేశ చమురు నిల్వలు నిండిపోతున్నాయి. దిగ్బంధంతో ఎగుమతులు నిలిచిపోవడంతో ఉత్పత్తి అయిన చమురును ఎక్కడ నిల్వ చేయాలో తెలియక తలలు పట్టుకుంటోంది. ఒకవేళ ఉత్పత్తి ఆపివేస్తే చమురు బావులు శాశ్వతంగా దెబ్బతినే ప్రమాదం ఉంది. దీంతో నిల్వ సామర్థ్యాన్ని పెంచుకోవడానికి ఇరాన్ తన సముద్రంపై నిల్వ కేంద్రం 30 ఏండ్ల పాత చమురు ట్యాంకర్ 'నషా'ను రంగంలోకి దించింది.

ఒకవేళ పశ్చిమాసియాలో సైనిక సంక్షోభం తీవ్రరూపు దాలిస్తే యూఏఈకి ఆర్థిక, సైనిక సహాయాన్ని అందిస్తామని వెల్లడించారు. ఒపెక్ నుంచి బయటకు రావడం వల్ల యూఏఈపై ఎలాంటి ఒత్తిడి పడకుండా అమెరికా చూసుకుంటుందని భరోసా ఇచ్చారు. ఇందులో భాగంగా అమెరికా, యూఏఈ కేంద్ర బ్యాంకులు కరెన్సీలను సమాన మొత్తంలో మార్పిడి చేసుకునే అవకాశం ఉంది.

పేరుకుపోతున్న ఇరాన్ చమురు

ఇరాన్ ఓడరేవుల మీద అమెరికా నౌకాదళ నిర్బంధం కారణంగా ఆ దేశ చమురు నిల్వలు నిండిపోతున్నాయి. దిగ్బంధంతో ఎగుమతులు నిలిచిపోవడంతో ఉత్పత్తి అయిన చమురును ఎక్కడ నిల్వ చేయాలో తెలియక తలలు పట్టుకుంటోంది. ఒకవేళ ఉత్పత్తి ఆపివేస్తే చమురు బావులు శాశ్వతంగా దెబ్బతినే ప్రమాదం ఉంది. దీంతో నిల్వ సామర్థ్యాన్ని పెంచుకోవడానికి ఇరాన్ తన సముద్రంపై నిల్వ కేంద్రం 30 ఏండ్ల పాత చమురు ట్యాంకర్ 'నషా'ను రంగంలోకి దించింది. ఇరాన్ చమురు ఎగుమతుల్లో 90 శాతం వాటా ఖర్గ్ ద్వీపం నుంచే వస్తోంది. ప్రస్తుతం అక్కడ నిల్వలు గరిష్ఠ స్థాయికి చేరాయి.

నషా ట్యాంకర్‌ను 'ఫ్లోటింగ్ స్టోరేజీ (సముద్రంపై నిల్వ కేంద్రం)ని అందుబాటులోకి తెచ్చినా.. ఇది తాత్కాలిక ఉపశమనం మాత్రమేనని తెలుస్తోంది. నషా ట్యాంకర్లలో చమురును నింపాలని నిర్ణయించినప్పటికీ.. ఇవి పూర్తి స్థాయిలో ఉపశమనం కల్పించలేవు. నిల్వ సామర్థ్య పరిమితుల వల్ల జూన్ మధ్యలో ఇరాన్ ఉత్పత్తిని తగ్గించాల్సి రావచ్చని ఎఫ్‌జీఈ నెక్స్ట్ ఈసీఏ కన్సల్టెన్సీ అంచనా వేసింది.

సముద్ర కేబుల్స్ కత్తిరించేస్తాం..

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కారప్స్ ఇటీవల ప్రపంచాన్ని కలవరపెట్టే హెచ్చరిక చేసింది. పర్షియన్ గల్ఫ్‌లోని కీలక డిజిటల్ మౌలిక సదుపాయాలే లక్ష్యంగా దాడులు జరగొచ్చని చెప్పింది. హార్ముజ్ జలసంధి ఇంధన రవాణాకే గాక ప్రపంచ డేటా ప్రవాహానికీ అత్యంత కీలకం. ఇక్కడి సముద్రంలోని భారీ కేబుల్స్ ద్వారా ప్రపంచంలోని అత్యధిక ఇంటర్నెట్ ట్రాఫిక్ ప్రయాణిస్తోంది. ఎర్ర సముద్రం, హార్ముజ్ జలసంధి గుండా సముద్రగర్భ ఇంటర్నెట్ కేబుల్స్ భారీ నెట్‌వర్క్ ఉంది. ఇది ఆసియా, యూరప్, ఆఫ్రికా మధ్య కీలక అనుసంధానంగా నిలుస్తుంది. ఈ కేబుల్స్‌కు ముప్పు వాటిల్లితే దాని నష్ట ప్రభావం ప్రపంచవ్యాప్తంగా ఉండనుంది. అనేక దేశాల డిజిటల్ ఆర్థిక వ్యవస్థలకు ఈ కేబుల్సే అత్యంత కీలకం. పశ్చిమ దేశాలతో భారత్‌ను అనుసంధానించే ఐదు ప్రధాన సముద్రగర్భ కేబుల్ వ్యవస్థలు మన దేశ డిజిటల్ కమ్యూనికేషన్లకు మూల స్తంభాలుగా ఉన్నాయి. ఇందులో ఫాల్కన్ నెట్‌వర్క్, ఆసియా-ఆఫ్రికా-యూరప్-1, టాటా టీజీఎన్-గల్ఫ్, సౌత్‌ఈస్ట్ ఆసియా-మిడిల్ ఈస్ట్-వెస్టర్న్ యూరప్-4, ఇండియా-మిడిల్ ఈస్ట్-వెస్టర్న్ యూరప్ ఉన్నాయి. కేవలం ఎర్ర సముద్రం గుండానే 15-20 కేబుల్స్ వెళ్తున్నాయి. రిలయన్స్ అభివృద్ధి చేస్తున్న ఇండియా-యూరప్-ఎక్స్‌ప్రెస్, ఇండియా-ఆసియా-ఎక్స్‌ప్రెస్, గూగుల్‌కు చెందిన ధివారు సముద్ర కేబుల్ ప్రాజెక్టులు ప్రస్తుతం నిర్మాణంలో ఉన్నాయి.

కేబుళ్ల ల్యాండింగ్ స్టేషన్స్, క్లౌడ్ హబ్‌లను శత్రువుపై ఒత్తిడి పెంచే వ్యూహాత్మక కేంద్రాలని ఐఆర్జీసీ తెలిపింది. వీటికి ఎలాంటి అంతరాయం కలిగినా ఆయా దేశాల ఆర్థిక, సమాచార వ్యవస్థలపై తీవ్ర ప్రతికూల ప్రభావాన్ని చూపుతుందని హెచ్చరించింది. గల్ఫ్ దేశాల్లో అమెజాన్, మైక్రోసాఫ్ట్, గూగుల్ డేటా సెంటర్లు కేంద్రీకృతమై ఉన్నాయి. ఒకటి లేదా రెండు కేబుల్స్ దెబ్బతింటే ఆ అంతరాయాన్ని సాధారణంగా సరిచేయొచ్చు. అనేక కేబుల్స్ తెగిపోతే ఇంటర్నెట్ వేగం తగ్గడం, వెబ్‌సైట్స్ పనిచేయకపోవడం, బ్యాంకింగ్, క్లౌడ్ సిస్టమ్స్, డిజిటల్ పేమెంట్స్ వంటి సేవలపై తీవ్ర ప్రభావం పడుతుంది. తరచుగా నౌకల లంగర్ల వల్ల జరిగే ప్రమాదవశాత్తు నష్టాలు కూడా ఇంటర్నెట్ అంతరాయాలకు కారణమవుతాయి. భారీ స్థాయిలో నష్టం జరిగితే వాటిని సరిచేయడానికి వారాలు లేదా నెలల సమయం పట్టవచ్చు.

మన దేశ ఇంటర్నెట్ ట్రాఫిక్‌లో సుమారు 60% ముంబై నుంచి గల్ఫ్ ప్రాంతం మీదుగా యూరప్ వైపు వెళ్లే మార్గాల ద్వారానే ప్రయాణిస్తుంది. మిగిలిన ట్రాఫిక్ చెన్నై నుంచి సింగపూర్ మీదుగా పసిఫిక్ మహాసముద్రం వైపు సాగే మరో మార్గం ద్వారా నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ రికార్డుల నుంచి ఆసుపత్రి డేటా వరకు అన్నీ 'క్లౌడ్'లో భద్రపరచి ఉన్నాయి. కనెక్టివిటీ పోతే ఈ సేవలు పూర్తిగా నిలిచిపోతాయి. రిలయన్స్ జియో, భారతీ ఎయిర్‌టెల్, టాటా కమ్యూనికేషన్స్, వొడాఫోన్ ఐడియా వంటి టెలికం దిగ్గజాలు తమ అంతర్జాతీయ డేటా ప్రసారం కోసం ఈ హార్ముజ్ జలసంధి, ఎర్ర సముద్ర మార్గాలపైనే పూర్తిగా ఆధారపడుతున్నాయి. హార్ముజ్ గుండా వెళ్లే కేబుల్స్‌కు ఎటువంటి ముప్పు వాటిల్లకుండా చూడటానికి ఇరాన్ ప్రభుత్వంతో దౌత్యపరమైన చర్చలు జరపాలని ఈ సంస్థలు కేంద్ర ప్రభుత్వాన్ని కోరాయి. ఈ విజ్ఞప్తుల నేపథ్యంలో టెలికం శాఖ ఆపరేటర్లందరినీ తమ డేటా మార్గాల భద్రతపై 'రిస్క్ అనాలిసిస్' నివేదికను సమర్పించాలని ఆదేశించింది. ఒకవేళ కేబుల్స్ దెబ్బతింటే డేటాను ప్రత్యామ్నాయ మార్గాలు అంటే సింగపూర్ లేదా పసిఫిక్ రూట్ ద్వారా ఎలా మళ్లించాలో ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ప్రభుత్వం ఇప్పటికే సూచించింది.

క్రాంతిదేవ్ మిత్ర
సీనియర్ జర్నలిస్ట్

ఈ మహనీయులు కాల

'సరైన సమయంలో చేసే చిన్న ప్రయత్నం, ఆలస్యంగా చేసే పెద్ద ప్రయత్నం కంటే ఎంతో మేలైనది'. సమయం భగవంతుడు మనకు ఇచ్చిన అమూల్యమైన వరం. ప్రతి క్షణం ఆయన కృపతోనే అది మనకు లభిస్తోంది. ఆ సమయాన్ని సద్వినియోగం చేసుకోవడం అంటే భగవంతుని ఆశీస్సులను గౌరవించినట్లే. సమయాన్ని వృథా చేయడం అనేది ఆయన ప్రసాదాన్ని నిర్లక్ష్యం చేసినట్లుగా భావించాలి. అందుకే సమయ పాలనకు భక్తి భావనతో కూడిన జీవితం అవసరం.

మన పురాణాలు, ఇతిహాసాలు, చరిత్ర సమయ ప్రాముఖ్యతను స్పష్టంగా తెలియజేస్తాయి. శ్రీరాముడు తన సమయాన్ని ప్రజాసేవకు, ధర్మ పరిరక్షణకు అంకితం చేసి ఆదర్శంగా నిలిచాడు. శ్రీకృష్ణుడు కర్మయోగాన్ని బోధిస్తూ, ప్రతి క్షణాన్ని ధర్మ మార్గంలో వినియోగించాలని ఉపదేశించాడు. వీరి జీవితాలు సమయ పాలనకు ఉత్తమ ఉదాహరణలు.

రామచంద్రుడితడూ..

శ్రీరాముని దృష్టిలో సమయపాలన అంటే కేవలం గడియారం చూసి పని చేయడం కాదు, అది ఒక ధర్మబద్ధమైన బాధ్యత. ఇచ్చిన మాటను సరైన సమయానికి నిలబెట్టుకోవడం. తండ్రి కైకేయికి ఇచ్చిన వరాన్ని నెరవేర్చడం కోసం, పట్టాభిషేకానికి సిద్ధమైన రాముడు క్షణం కూడా ఆలస్యం చేయకుండా, ఏమాత్రం తటపటాయించకుండా అడవికి బయలుదేరాడు. 'తర్వాత వెళ్తాను' అని వాయిదా వేయకుండా, నిర్దేశించిన సమయానికే అరణ్య వాసానికి వెళ్లడం ఆయన సమయ నిబద్ధతకు నిదర్శనం. విభీషణుడు రావణుడిని విడిచి రాముడి శరణు కోరినప్పుడు, సుగ్రీవుడు మొదలైనవారు అనుమానించినా రాముడు ఆలస్యం చేయలేదు. 'శరణు కోరిన వారిని రక్షించడంలో కాలయాపన చేయకూడదు'అని తక్షణమే విభీషణుడికి అభయమిచ్చాడు. ఆపదలో ఉన్నవారికి సాయం చేయడంలో సమయం ఎంత కీలకమో ఆయన ఆచరణలో చూపాడు. వాలి వధ తర్వాత సుగ్రీవుడు తన రాజభోగాలలో మునిగిపోయి, సీతమ్మ వెతుకులాట కోసం ఇచ్చిన మాట మర్చిపోతాడు. అప్పుడు రాముడు లక్ష్మణుడి ద్వారా సుగ్రీవుడికి సమయం విలువను, గతంలో చేసుకున్న ఒప్పందాన్ని గుర్తు చేస్తాడు. వర్షాకాలం ముగియగానే కార్యాచరణ మొదలుపెట్టాలనే రాముడి ఆలోచన ఆయన వ్యూహాత్మక సమయపాలనను తెలియజేస్తుంది. రావణుడితో యుద్ధం చేసేటప్పుడు, రావణుడు అలిసిపోయి ఆయుధాన్ని కోల్పోయినప్పుడు 'ఇవాళ వెళ్ళి రేపు రా' (నాల్గవ రోజు యుద్ధంలో) అని పంపిస్తాడు. శత్రువు బలహీనంగా ఉన్నప్పుడు చంపడం వీరధర్మం కాదని, అతనికి తగిన సమయం ఇచ్చి మళ్లీ యుద్ధం చేయడం ఆయన సంస్కారం. శ్రీరాముడు తన జీవితంలో ఎప్పుడూ అతిగా, వేగంగా వెళ్లలేదు, అలాగని వాయిదా వేయలేదు. ఏ సమయానికి ఏది ధర్మమో, ఆ సమయానికి ఆ పనిని పూర్తి చేసేవాడు. రాముని సమయపాలన మనకు నేర్పే పాఠం ఒక్కటే 'కాలం విలువ

తెలిసినవాడే ధర్మాన్ని కాపాడగలడు. శ్రీరాముని జీవితం ధర్మానికి ప్రతిరూపం అయితే, ఆ ధర్మాన్ని ఆచరించడంలో ఆయన పాటించిన సమయపాలన మనందరికీ ఆదర్శనీయం'. రాముడు తన జీవితంలో ప్రతి ఘట్టంలోనూ సమయానికి ఇచ్చే విలువ ఆయనను 'మర్యాద పురుషోత్తముడిగా' నిలబెట్టింది.

కాలాతీతుడు గీతాకారుడు

శ్రీకృష్ణుని దృష్టిలో సమయం అంటే 'కాలస్వరూపుడైన దైవం'. సమయాన్ని గౌరవించే వ్యక్తిని విజయం వరిస్తుందని ఆయన జీవితం మనకు నేర్పుతుంది. మనం కూడా మన జీవితాల్లో అనవసరమైన పనులకు స్వస్తి చెప్పి, కృష్ణుడి వలె సమయస్ఫూర్తిని, సమయపాలనను అలవర్చుకుంటే అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చు. మహాభారత యుద్ధానికి ముందు రాయబారిగా వెళ్లినప్పుడు, సంధి కోసం ఆయన ఎంత సమయం కేటాయించాలో అంతే కేటాయించాడు. పాండవుల తరఫున రాయబారం విఫలమవుతుందని తెలిసినా, శాంతి కోసం చివరి నిమిషం వరకు వేచి చూశాడు. ఒకసారి యుద్ధం అని నిర్ణయమైన తర్వాత, క్షణం కూడా ఆలస్యం చేయకుండా వ్యూహరచనలో నిమగ్న మయ్యాడు. కురుక్షేత్ర యుద్ధంలో శ్రీకృష్ణుడి సమయ పాలన అత్యంత అద్భుతంగా ఉంటుంది. యుద్ధరంగంలో అర్జునుడు విషాదంలో ఉన్నప్పుడు, సరిగ్గా యుద్ధం ప్రారంభం కావడానికి ముందే గీతను బోధించి అతనిని సిద్ధం చేశాడు. జయద్రథుని వధ సమయంలో మాయా సూర్యాస్తమయాన్ని సృష్టించి, సమయాన్ని తనకు అనుకూలంగా మార్చుకుని అర్జునుడి ప్రతిజ్ఞను నెరవేర్చాడు. శిశుపాలుడు చేసే వంద తప్పుల వరకు వేచి చూడటం కృష్ణుడు విధించుకున్న ఒక గడువు. వంద తప్పులు పూర్తి కాగానే, ఒక్క క్షణం కూడా ఆలస్యం చేయకుండా సుదర్శన చక్రాన్ని ప్రయోగించాడు. ఇది మనకు ఏం నేర్పుతుందంటే ఓర్పుకు కూడా ఒక సమయం ఉంటుంది, అది దాటినప్పుడు తక్షణమే చర్య తీసుకోవాలి. జరాసంధుడి దాడుల నుండి యాదవులను రక్షించడానికి, రాత్రికి రాత్రే సముద్రం మధ్యలో ద్వారక నగరాన్ని నిర్మించడం కృష్ణుడి కార్యదక్షతకు నిదర్శనం. ఆపద రాకముందే సమయాన్ని వృథా చేయకుండా సురక్షితమైన ప్రదేశాన్ని ఏర్పాటు చేసుకోవడం ఆయనలోని దార్శనికుని చూపిస్తుంది. గతాన్ని గురించి చింతించకుండా, భవిష్యత్తు గురించి భయం లేకుండా ప్రస్తుత క్షణంలో తన బాధ్యతను (ధర్మాన్ని) నిర్వహించడం. కొన్నిసార్లు ఏమీ చేయకుండా కాలం కోసం వేచి చూడటం కూడా సమయ పాలనే (ఉదాహరణకు, సరైన సమయం వచ్చే వరకు బలరాముడిని యుద్ధానికి దూరంగా ఉంచడం). ఏ పని ఎప్పుడు చేయాలో, ఏది ముఖ్యమో నిర్ణయించుకోవడంలో కృష్ణుడు అత్యంత నిపుణుడు. కృష్ణుడి భాషలో సమయం అంటే 'కర్మ'. సమయం ఎవరికోసం ఆగదు, కానీ సమయాన్ని సరిగ్గా వాడుకున్నవాడు చరిత్రను మారుస్తాడని ఆయన జీవితం నిరూపిస్తుంది. ఆయన చేతిలోని సుదర్శన

పురుషుడి కీర్తి కిరీటాలు

చక్రం నిరంతరం తిరుగుతూ, కాలచక్ర గమనాన్ని, దాని వేగాన్ని మనకు గుర్తు చేస్తూనే ఉంటుంది. ఒక యుగం ముగిసి మరో యుగం ప్రారంభమయ్యే సంధి కాలంలో ధర్మాన్ని నిలబెట్టేవాడు కాబట్టి శ్రీకృష్ణుని యుగపురుషుడు అంటారు. ద్వాపర యుగం ముగింపులో ఆయన తీసుకున్న ప్రతి నిర్ణయం తదుపరి కలియుగ గమనాన్ని నిర్దేశించింది.

కార్యసాధకుడు అంజనీపుత్రుడు

రామాయణంలో హనుమంతుడు తమ పనులను నిర్దేశించిన సమయంలో పూర్తి చేయడం ద్వారా విజయాన్ని అందుకున్నాడు. సముద్రాన్ని లంఘించేటప్పుడు సురస, మైనాకుడు, సింహిక వంటి అడ్డంకులు ఎదురైనా, ఎక్కడా

అనవసరంగా సమయాన్ని వృథా చేయలేదు. మైనాకుడు విశ్రాంతి తీసుకోమని కోరినప్పుడు, "రామకార్యం పూర్తి కాకుండా విశ్రాంతి లేదు" అని సున్నితంగా తిరస్కరిస్తాడు. ఇది మనకు 'పని పూర్తయ్యే వరకు విరామం తీసుకోకూడదు' అనే సమయపాలన సూత్రాన్ని నేర్పుతుంది. లక్ష్మణుడు మూర్ఛపోయినప్పుడు, సూర్యోదయానికి ముందే సంజీవని మూలికను తీసుకురావాలని వైద్యుడు సుషేణుడు చెబుతాడు. మూలికను గుర్తించడంలో సమయం వృథా అవుతుందని గ్రహించి, ఏకంగా పర్వతాన్నే ఎత్తుకొచ్చాడు. రావణ వధ తర్వాత, రాముడు వనవాసం ముగించుకుని తిరిగి రావడానికి ఒక్క రోజు ఆలస్యమైనా తాను అగ్ని ప్రవేశం చేస్తానని భరతుడు ప్రతిజ్ఞ చేస్తాడు. రాముడి కంటే ముందే హనుమంతుడు అయోధ్యకు వెళ్లి, భరతుడికి సమాచారం అందిస్తాడు. ఇక్కడ హనుమంతుడు ఒక 'సమాచార వారధి'గా మారి, క్షణాల వ్యవధిలో ఒక ప్రాణాన్ని, ఒక వంశగౌరవాన్ని కాపాడాడు. సమయ పాలనలో మాటతీరు కూడా ముఖ్యమే. హనుమంతుడు లంక నుండి తిరిగి వచ్చినప్పుడు "సీతమ్మను చూశాను" అని చెప్పకుండా, 'చూశాను సీతను'(దృష్టా సీతా) అని అంటాడు. మొదటి ముక్కలోనే ఫలితాన్ని చెప్పడం వల్ల రాముడి ఆందోళన తక్షణమే తగ్గుతుంది. అనవసరమైన వివరణలతో సమయాన్ని వృథా చేయకుండా, అత్యంత ముఖ్యమైన సమాచారాన్ని ముందుగా చెప్పడం ఆయన ప్రత్యేకత. సుగ్రీవుడి మంత్రిగా ఉన్నప్పుడు గానీ, రాముడి సేవలో ఉన్నప్పుడు గానీ హనుమంతుడు ఎప్పుడూ అప్రమత్తంగా ఉండేవాడు. శత్రువు ఎప్పుడు దాడి చేస్తాడో, ఎప్పుడు ఏ నిర్ణయం తీసుకోవాలో ఆయనకు కచ్చితంగా తెలుసు. సమస్యలు వచ్చినప్పుడు సమయం వృథా చేయకుండా ప్రత్యామ్నాయ మార్గాలను (పర్వతాన్ని ఎత్తడం వంటివి) వెతకాలి. హనుమంతుడు మనకు నేర్పిన పాఠం ఏమిటంటే –సమయం పట్ల గౌరవం ఉన్నవాడికి అసాధ్యమైనది ఏదీ లేదు. అందుకే ఆయన్ని 'కార్యసాధకుడు' అని పిలుస్తాం.

చరిత్రకారులు

శ్రీకృష్ణదేవరాయల కాలంలో కూడా శత్రువులు కోటపై దాడి చేసే లోపే, ఆ సమాచారాన్ని వేగుల ద్వారా సకాలంలో అందుకోవడం వల్లనే రాయలు అనేక యుద్ధాల్లో విజయం సాధించాడు. సమాచారం చేరడంలో ఒక్క గంట ఆలస్యమైనా చరిత్ర మరోలా ఉండేది. సమయం మించిపోయాక చేసే పోరాటం ఎంత గొప్పదైనా అది ఫలితాన్ని ఇవ్వదు. అందుకే ప్రతి క్షణాన్ని ఒక యుద్ధ తంత్రంలాగే గౌరవించాలి. నెపోలియన్ ఓటమికి ఒక చిన్న ఆలస్యమే కారణమని చెబుతారు. యుద్ధ భూమిలో నెపోలియన్ సేనలు వర్షం కారణంగా బురద వల్ల కొన్ని గంటలు ఆలస్యంగా దాడిని ప్రారంభించాయి. ఆ కొద్దిపాటి విరామమే ప్రత్యర్థి సేనలు వచ్చి బ్రిటిష్ సైన్యంతో కలవడానికి సమయాన్ని ఇచ్చింది. ఫలితంగా నెపోలియన్ సామ్రాజ్యం కూలిపోయింది.

అదిగదిగో చత్రపతి

శివాజీ మహారాజ్ జీవితం సమయపాలన – క్రమశిక్షణకు ఒక నిఘంటువు వంటిది. ఆయన సాధించిన విజయాల వెనుక కేవలం ధైర్యసాహసాలే కాదు, క్షణాల వ్యవధిలో ఆయన తీసుకునే నిర్ణయాలు, కచ్చితమైన సమయపాలన ప్రధాన పాత్ర పోషించాయి. శివాజీ వ్యూహాల్లో 'సమయం' అత్యంత కీలకమైన ఆయుధం. శత్రువు ఊహించని సమయంలో దాడి చేయడం(గెరిల్లా యుద్ధ తంత్రం), వారు తేరుకునే లోపే మెరుపు వేగంతో మాయమవ్వడం ఆయన శైలి. కొండపైకి ఎప్పుడు ఎక్కాలి, శత్రువు ఏ సమయంలో నిద్రపోతాడు అనే అంశాలను నిశితంగా గమనించి, కచ్చితమైన సమయానికి దాడులు చేసేవాడు. ప్రతాప్‌గఢ్ దిగువన అఫ్జల్ ఖాన్‌ను కలిసేటప్పుడు శివాజీ ప్రతి నిమిషాన్ని లెక్క వేసుకున్నాడు. ఖాన్‌ను కలవడానికి ఎంచుకున్న సమయం, ఆ సమయంలో తన సైన్యం అడవుల్లో ఎక్కడెక్కడ సిద్ధంగా ఉండాలి అనే విషయంలో శివాజీ పక్కా ప్రణాళికతో ఉన్నాడు. అఫ్జల్ ఖాన్ అంతం కాగానే, అప్పటికే సిద్ధంగా ఉన్న తన సైన్యానికి సంకేతాలు పంపి, క్షణాల వ్యవధిలో శత్రు సైన్యంపై దాడి చేయించాడు. ఇక్కడ సమయపాలన తప్పి ఉంటే ఫలితం మరోలా ఉండేది. ఔరంగజేబు చెర నుండి తప్పించుకునే సమయంలో పండ్ల బుట్టలలో దాక్కుని బయటకు వెళ్లడం, ఆ తర్వాత మారు వేషంలో వేగంగా ప్రయాణించడం, కాపలాదారులు అనుమానించే లోపే నిర్దిష్ట ప్రాంతాలను దాటిపోవడం ఇవన్నీ క్షణాల మీద ఆధారపడి జరిగినవి. కోటల నిర్మాణంలో శివాజీ ఒక కాలపట్టికను పాటించేవాడు. వర్షాకాలం రాకముందే మరమ్మతులు పూర్తి చేయడం, ధాన్యం, మందుగుండు సామాగ్రిని నిల్వ చేయడం వంటి పనులలో ఆయన కచ్చితమైన గడువులను విధించేవాడు. శివాజీ సైన్యంలో ఒక కఠినమైన నియమం ఉండేది. యుద్ధం ముగిసిన తర్వాత నిర్దిష్ట సమయానికి మించి ఎవరూ బయట ఉండకూడదు. అలాగే, యుద్ధంలో గెలిచిన సంపదను సకాలంలో ఖజానాకు చేర్చాలి. ఈ క్రమశిక్షణే ఆయనను ఒక గొప్ప పాలకుడిగా నిలబెట్టింది. శివాజీ మహారాజ్ దృష్టిలో సమయం అంటే 'అవకాశం'. శత్రువు బలహీనంగా ఉన్న సమయాన్ని గుర్తించడం, తన బలాన్ని సరైన సమయంలో ప్రయోగించడం ఆయనకు తెలిసినట్లుగా మరెవరికీ తెలియదు. 'ఆయుధం కంటే సమయస్ఫూర్తి, సమయపాలన గొప్పవి' అని ఆయన తన జీవితం ద్వారా నిరూపించాడు. అందుకే నేటికీ మేనేజ్‌మెంట్ విద్యార్థులకు శివాజీ వ్యూహాలు ఒక పాఠంగా నిలుస్తున్నాయి.

వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయి

ఝాన్సీ లక్ష్మీబాయి జీవితంలో సమయపాలన అనేది కేవలం ఒక అలవాటు కాదు, అది ఆమె పోరాట పటిమలో ఒక అంతర్భాగం. 1857 ప్రథమ స్వతంత్ర సంగ్రామంలో ఆమె ఆంగ్లేయులకు సింహస్వప్నంగా మారడానికి ఆమె అనుసరించిన కచ్చితమైన సమయపాలన, క్రమశిక్షణే ప్రధాన కారణాలు. రాణి లక్ష్మీబాయి తెల్లవారుజామునే (బ్రాహ్మీ ముహూర్తంలో) నిద్రలేచేది. సూర్యోదయానికి ముందే వ్యాయామం, గుర్రపు స్వారీ,కత్తి సాము వంటి యుద్ధ విద్యలను అభ్యసించేది. ఒక రాజ్యానికి రాణి అయి ఉండి కూడా, ఆమె తన వ్యక్తిగత క్రమశిక్షణలో ఎప్పుడూ ఆలస్యం చేయలేదు. ఈ తెల్లవారుజామున అలవాటే ఆమెను శారీరకంగా, మానసికంగా అత్యంత ధృడంగా ఉంచింది. ఆంగ్లేయ సేనాని 'హ్యూ రోజ్' ఝాన్సీ కోటను ముట్టడించినప్పుడు, లక్ష్మీబాయి ప్రతి క్షణాన్ని వ్యూహాత్మకంగా వాడుకుంది. కోట గోడలు బద్దలైనప్పుడు లేదా శత్రువు లోపలికి ప్రవేశిస్తున్నప్పుడు, ఆమె కుంగి పోకుండా సెకన్ల వ్యవధిలో తదుపరి కార్యాచరణను నిర్ణయించుకునేది. కోట నుండి తప్పించుకోవాల్సి వచ్చినప్పుడు, ఆ అర్ధరాత్రి వేళ తన దత్తపుత్రుడిని వీపున కట్టుకుని, గుర్రంపై కోట గోడ నుండి దూకడం అనేది ఆమె సమయస్ఫూర్తికి, వేగానికి నిదర్శనం.

ఆమె తన ప్రజల సమస్యలను వినడానికి ఒక నిర్దేశిత సమయాన్ని కేటాయించేది. పరిపాలనలో ఆలస్యం జరిగితే న్యాయం జరగదని ఆమె నమ్మేది. ఝాన్సీని వదిలిన తర్వాత ఆమె గ్వాలియర్‌ను ఆక్రమించుకోవడం భారత స్వతంత్ర చరిత్రలో ఒక కీలక మలుపు. శత్రువు కోలుకోక ముందే, అతి తక్కువ సమయంలో తన సైన్యాన్ని పునర్వ్యవస్థీకరించి, వ్యూహాత్మక ప్రాంతాలను స్వాధీనం చేసుకోవడంలో ఆమె చూపిన వేగం అద్వితీయం. ఆమె తన సైన్యానికి, ముఖ్యంగా 'దుర్గాదళ్' అనే మహిళా సైన్యానికి శిక్షణ ఇచ్చేటప్పుడు సమయపాలనను కఠినంగా అమలు చేసేవారు. యుద్ధసమయంలో ఏమరుపాటుగా ఉండటం అంటే మరణాన్ని ఆహ్వానించడమే అని ఆమె హెచ్చరించేది. రాణి లక్ష్మీబాయి కేవలం వీరనారి మాత్రమే కాదు, ఆమె ఒక గొప్ప వ్యూహకర్త. సమయం అనుకూలంగా లేనప్పుడు కూడా, మన సమయపాలన ధైర్యంతో ఆ సమయాన్ని మనకు అనుకూలంగా మార్చుకోవచ్చని ఆమె నిరూపించింది. ఆమె గుర్రపు స్వారీ చేసేటప్పుడు గానీ, యుద్ధం చేసేటప్పుడు గానీ చూపిన ఆ వేగం వెనుక సంవత్సరాల తరబడి ఆమె పాటించిన 'సమయపాలన' దాగి ఉంది. అందుకే చరిత్రలో ఆమె ఒక వెలుగులీనే నక్షత్రంలా నిలిచిపోయింది.



లక్ష్మీబాయి ప్రతి క్షణాన్ని వ్యూహాత్మకంగా వాడుకుంది. కోట గోడలు బద్దలైనప్పుడు లేదా శత్రువు లోపలికి ప్రవేశిస్తున్నప్పుడు, ఆమె కుంగి పోకుండా సెకన్ల వ్యవధిలో తదుపరి కార్యాచరణను నిర్ణయించుకునేది. కోట నుండి తప్పించుకోవాల్సి వచ్చినప్పుడు, ఆ అర్ధరాత్రి వేళ తన దత్తపుత్రుడిని వీపున కట్టుకుని, గుర్రంపై కోట గోడ నుండి దూకడం అనేది ఆమె సమయస్ఫూర్తికి, వేగానికి నిదర్శనం.

కాలం ఒక నియంత

కాలాన్ని దాచుకోవడం సాధ్యంకాదు కాబట్టి ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉపయోగించుకోవాలి. కాలాన్ని నియంత అన్నాడొక తాత్వికుడు. నిజమే. కాలపురుషుడు ఎప్పుడు ఎవరికి ఆనందం పంచుతాడో, విషాదం కలిగిస్తాడో ఊహించలేం. కాలమే జీవితం గనక. మనిషి జీవితంలో ప్రతి క్షణానికి ఒక విలువ ఉంది. విద్యార్థి దశలో కాలాన్ని సద్వినియోగం చేసుకుంటే విజ్ఞానం పెరుగుతుంది, వ్యక్తిత్వ వికాసం జరుగుతుంది. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొంటూ తమ సమయాన్ని సమతుల్యంగా వినియోగించాలి. ఏ యాగం చేసినా, ఏ పూజ చేసినా దానికి ఒక 'ముహూర్తం' ఉంటుంది. ఆ నిర్దేశిత సమయంలో చేసే పనికి మాత్రమే సరైన ఫలితం దక్కుతుందని నమ్ముతారు. ఇది మనకు ఒక ముఖ్యమైన పాఠాన్ని నేర్పుతుంది. 'పని ముఖ్యం, కానీ దాన్ని సరైన సమయంలో చేయడం అంతకంటే ముఖ్యం'. సమయపాలన అంటే కేవలం వేగంగా వెళ్లడం కాదు, ప్రకృతితో కలిసి, క్రమశిక్షణతో, ఏ పని ఎప్పుడు చేయాలో తెలుసుకుని జీవించడం. కాలమే దేవుడైనప్పుడు, సమయాన్ని వృథా చేయడం దైవత్వాన్ని అగౌరవపరచడమే అవుతుంది. ప్రపంచంలో గొప్పవారైన శాస్త్రవేత్తలు, నాయకుల విజయాల వెనుక ఉన్న రహస్యం వారి సమయ పాలనే. వారు ప్రతి నిమిషాన్ని లెక్క వేసుకుని, ప్రణాళికాబద్ధంగా పనులు పూర్తి చేస్తారు. వాయిదా వేసే అలవాటు లేకపోవడమే వారిని శిఖరాగ్రాన నిలబెడుతుంది.

'పేద కుటుంబంలో జన్మించిన మీరు ఇంత సంపన్నులెలా అయ్యార'ని ఒక కోటీశ్వరుణ్ని ప్రశ్నిస్తే 'కాలం ఇచ్చే అవకాశాలను ఉపయోగించుకునే కళ తెలిసినవాణ్ని' అని బదులిచ్చాడట. కాలం ఒక ప్రవాహం వంటిది. దాన్ని నిలువరించలేం.చాలా మంది గతాన్ని తలచుకుంటూ వర్తమానాన్ని పట్టించుకోరు. ఆలస్యం, నిర్లక్ష్యం వంటి అలవాట్లు కాలాన్ని వృథా చేస్తాయి. ఇవి భవిష్యత్తులో పశ్చాత్తాపానికి దారి తీస్తాయి. కాలం మన జీవితంలో అత్యంత విలువైన సంపద. ధనం పోయినా తిరిగి సంపాదించుకోవచ్చు, కానీ గడిచిపోయిన కాలం మాత్రం ఎప్పటికీ తిరిగి రాదు. అందుకే కాలాన్ని సద్వినియోగం చేసుకోవడం ప్రతి వ్యక్తి ప్రధాన బాధ్యత. కాలాన్ని సక్రమంగా వినియోగించుకున్న వారే జీవితంలో విజయశిఖరాలను అధిరోహిస్తారు. కాలాన్ని సద్వినియోగం చేసుకోవడానికి ప్రణాళిక చాలా అవసరం. రోజువారీ పనులకు ఒక పట్టిక తయారు చేసుకుని దాని ప్రకారం నడుచుకోవాలి. ముఖ్యమైన పనులకు ప్రాధాన్యత ఇచ్చి, అనవసరమైన పనులను దూరంగా పెట్టాలి. ఈ విధంగా క్రమశిక్షణతో జీవిస్తే సమయం మనకు అనుకూలంగా మారుతుంది. ప్రస్తుత యుగంలో సాంకేతిక పరిజ్ఞానం వల్ల కాలం వేగంగా గడుస్తోంది. మొబైల్ ఫోన్లు, సామాజిక మాధ్యమాలు ఉపయోగపడినా, అవి అధికంగా వాడితే కాలాన్ని వృథా చేస్తాయి. కాబట్టి సాంకేతిక సాధనాలను మన అవసరాలకు మాత్రమే పరిమితం చేయాలి.

సమయాన్ని సరిగ్గా పాటించడం వల్ల మన జీవితంలో ఒక క్రమశిక్షణ ఏర్పడుతుంది. ఏ పనిని ఏ సమయంలో చేయాలో ముందుగానే నిర్ణయించుకోవడం వల్ల మనసు ఇతర వ్యాపకాల వైపు మళ్లకుండా, చేసే పనిపైనే పూర్తి ఏకాగ్రత ఉంటుంది. చివరి నిమిషం వరకు వాయిదా వేయడం వల్ల మానసిక ఒత్తిడి పెరుగుతుంది. అదే సమయపాలన పాటిస్తూ, పనులను విభజించుకుని పూర్తి చేస్తే ప్రశాంతంగా ఉండవచ్చు. దీనివల్ల ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది.

తిరిగాప్పుల వి.ఎల్లెన్ మూర్తి
8008577834

వైజాగ్ నుంచి మెటా దిగ్గజం దాకా...

- టెక్నాలజీ అభివృద్ధే ఆమె లక్ష్యం
- మెటా దిగ్గజంగా ప్రత్యేక స్థానం
- నాయకత్వంలో వైవిధ్య భరితం...
- ఏ ఐ.. ని చేరువ చేయడమే సంధ్య దేవనాథన్ ధ్యేయం

ప్రస్తుత కాలంలో AI టెక్నాలజీ ప్రతి వారి జీవితంలో భాగం అయిపొయింది. అందులోను సోషల్ మీడియా వాడే ప్రతి వారికి AIతో అవినాభావ సంబంధం ఏర్పడి పోయింది. అటువంటి టెక్నాలజీ రంగంలో తనదైన ముద్ర వేసుకున్నారు సంధ్యా దేవనాథన్. ఫేస్‌బుక్, వాట్సాప్, ఇంస్టాగ్రామ్ యాప్స్‌లో ప్రత్యక్ష మౌతున్న టెక్ దిగ్గజం 'మెటా' కు ఇప్పటి వరకు ఇండియా విభాగ వైస్ ప్రెసిడెంట్‌గా ఉన్న ఆమె.. ఇటీవల ఆగ్నేయాసియా బాధ్యతలను కూడా స్వీకరించి మహిళా సాధికారతను చాటారు. ముఖ్యంగా మెటా నాయకత్వంలో కీలకమైన మార్పులు, వినూత్నమైన కార్యక్రమాలతో దూసుకు పోతున్నారు. భారతీయ వినియోగదారులకూ AI చేరువ చేయడమే ధ్యేయంగా ఎంతో కీలకంగా వ్యవహరిస్తున్నారు.

తెలుగు జాతి కీర్తిని ప్రపంచ పటాన నిలిపారు సంధ్యా దేవనాథన్. 2026లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(AI)ని భారతీయ మార్కెట్‌లోకి తీసుకురావడంలోనే కాక తన నాయకత్వ పరిధిని విస్తరించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు.

దేవనాథన్ ఆంధ్ర విశ్వవిద్యాలయంలో అండర్ గ్రాడ్యుయేట్ విద్యను అభ్యసించి, ఢిల్లీలోని ఎఫ్ఎంఎస్ విశ్వవిద్యాలయం నుండి ఎంబీఏ పట్టా పొందారు.తర్వాత సిటీబ్యాంకులో పనిచేశారు. 2009 డిసెంబరులో స్టాండర్డ్ చార్టర్డ్‌లో ఉద్యోగానికి సింగపూర్ వెళ్లారు. అక్కడి నుంచి ఆమె అంచెలంచెలుగా ఎదుగుతూ వచ్చారు. జనవరి 2016లో ఈకామర్స్, ట్రావెల్, ఫిన్‌సర్వ్ ఆగ్నేయాసియా గ్రూప్ డైరెక్టర్‌గా "మెటా"కు మారారు. ఆదే సంవత్సరం ఆగస్టులో ఫేస్బుక్ సింగపూర్ కంట్రీ మేనేజింగ్ డైరెక్టర్ పదవికి చేరుకున్నారు. దీనితో పాటు 2018 లో సంధ్య వియత్నాం బిజినెస్ హెడ్ పాత్రను కూడా చేపట్టారు. 2020లో ఫేస్‌బుక్ సింగపూర్‌కు నాయకత్వం వహించడంతో పాటు ఆసియా పసిఫిక్ ప్రాంతంలో గేమింగ్ ఉపాధ్యక్షురాలయ్యారు.

సంధ్య టెక్ పరిశ్రమలో వైవిధ్యం కోసం ప్రత్యేక కృషి చేస్తున్నారు. మెటా 'గ్లోబల్ డైవర్సిటీ ఈక్విటీ కౌన్సిల్'లో సభ్యురాలిగా ఉంటూ, ఆసియా-పసిఫిక్ ప్రాంతంలోని మహిళల కోసం ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. 2023, 2024 సంవత్సరాల్లో ఫార్చ్యూన్ ఇండియా 'అత్యంత శక్తిమంతమైన మహిళల' జాబితాలో స్థానంకూడా సంపాదించారు. అంతేకాక 2024లో ఫార్చ్యూన్ ఆసియా జాబితాలో దేవనాథన్ ఆసియాలో 95వ అత్యంత శక్తిమంతమైన మహిళగా కూడా స్థానం సంపాదించుకున్నారు . 2024లో విశాఖపట్టణం చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ వీసీసీఐ దేవనాథన్‌ను ఘనంగా సత్కరించింది. జనవరి 2018 నుండి ఫేస్‌బుక్ మెటాలో మహిళల కోసం లీప్ లీడర్షిప్ కార్యక్రమానికి కోచ్‌గా చేశారు. మెటాలోని గ్లోబల్ డైవర్సిటీ ఈక్విటీ కౌన్సిల్‌లో కూడా ఆమె ప్రత్యేక స్థానంలో ఉన్నారు.ఆంధ్రప్రదేశ్‌లోని అసెంబ్లీ నియోజక వర్గ ప్రాంతాల్లో ముఖ్యంగా మహిళల కోసం చేపట్టే కార్యక్రమాలకు ప్రస్తుత ఎగ్జిక్యూటివ్ స్పాన్సర్‌గా వ్యవహరిస్తున్నారు.

గతంలో సంధ్యా దేవనాథన్ మెటా ఇండియా హెడ్‌గా మాత్రమే ఉండేవారు. తాజాగా 2026లో ఆమె... ఇండియా మరియు ఆగ్నేయాసియా వైస్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు చేపట్టారు. ఇప్పుడు ఆమె మెటా కంపెనీకి చెందిన అతిపెద్ద వ్యూహాత్మక విభాగాన్ని పర్యవేక్షిస్తున్నారు. మన దేశంAI వాడకంలోనూ, దానిని ప్రోత్సహించడంలోను ముందంజ లో ఉందని చెప్తారామె. ముఖ్యంగా భారతీయ స్టార్టప్ కంపెనీల్లో అవసరాలకు అనుగుణంగా AI పరిష్కారాలను రూపొందించేందుకు ఆమె తన వంతు మద్దతు అందిస్తున్నారు.

ఈ యేడాది ఏప్రిల్ 28న మెటా మన దేశంలో వినూత్న అధ్యాయానికి తెర తీసింది. విరాట్ కోహ్లీ ప్రచారకర్తగా 'ఓక్లే మెటా పెర్ఫార్మెన్స్ AI' గ్లాసెస్‌ను ఇండియాలో విడుదల చేసింది. ఇది కేవలం కళ్లజోడు మాత్రమే కాదు, వ్యాయామం లేదా శిక్షణ సమయంలో అథ్లెట్లకు అవసరమైన సూచనలను "అథ్లెటిక్ ఇంటెలిజెన్స్" ద్వారా అందిస్తాయి. అలాగే చిన్న వ్యాపారస్తులు తమ కస్టమర్లతో నేరుగా సంభాషించి, ఆర్డర్లు తీసుకునేలా AI బిజినెస్ ఏజెంట్స్‌ను వాట్సాప్‌లో ప్రవేశపెట్టారు. ఇది వినియోగదారుల షాపింగ్ అనుభవాన్ని పూర్తిగా మార్చేస్తోంది. అంతే కాదు భారత్‌లోని డెవలపర్లు మెటా ల్యామా AIమోడల్స్‌ను ఉపయోగించి స్థానిక సమస్యలకు పరిష్కారాలు కనుగొనేలా దేవనాథన్ ప్రోత్సహిస్తున్నారు. ఈ సంవత్సరం మే 29-30 తేదీల్లో జరగనున్న ముంబై టెక్ వీక్‌లో సంధ్య కీలక ప్రసంగం చేయనున్నారు. కేవలం ప్రయోగాల దశ నుండి వ్యాపార ఉత్పత్తి స్థాయికిAIని తీసుకువెళ్లడం ధ్యేయంగా ఈ సదస్సు దృష్టి సారించనుంది.

మెటా ఇండియా హెడ్‌గా ఉన్న సంధ్యా దేవనాథన్ బాధ్యతలు ఇప్పుడు మరింత పెరిగాయి. ప్రస్తుతం ఆమె భారతదేశంతో పాటు ఆగ్నేయాసియా మార్కెట్‌లకు కూడా నాయకత్వం వహిస్తున్నారు. ఇండోనేషియా, థాయ్‌లాండ్, వియత్నాం వంటి దేశాల్లో మెటా వ్యాపార వ్యూహాలను ఆమె పర్యవేక్షిస్తున్నారు. దీనివల్ల ఆసియా-పసిఫిక్ రీజియన్‌లో ఆమె అత్యంత శక్తిమంతమైన టెక్ లీడర్‌గా ఎదిగారు.

విశాఖపట్నంలో చదువుకున్న ఆమె, నేడు ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది వాడే ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్ వంటి ప్లాట్‌ఫారమ్‌ల వృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారు. సమాజంలో వివిధ రంగాల్లో తనదైన ముద్ర వేస్తూ, ఎంతోమందికి స్ఫూర్తిగా నిలుస్తున్నారు.

– జయశ్రీ అచంట



ఏడు చేపల కథ అనేది తెలుగులో తరతరాలుగా చెప్పుకునే ఒక ప్రసిద్ధ పిల్లల జానపద కథ. ఏడుగురు కొడుకులు తెచ్చిన ఏడు చేపల్లో ఒక చేప ఎండక పోవడానికి పిల్లవాడికి చీమ కుట్టిందనే కారణంతో ముగిసే కథ. ఈవేళ జరుగుతున్న యుద్ధాలకు ఈ కథ అతికినట్లు సరిపోతుంది. చీమ చిన్న ప్రాణే కావచ్చు, దాని పుట్టలో వేలు పెడితే అది ఎందుకు ఊరుకుంటుంది? అలాగే ఇరాన్ చిన్న దేశమే కావచ్చు కాని దాని పుట్టలో వేలు పెడితే అది తప్పక కుడుతుంది. దాని పరిధిలో అది హోర్మోజ్‌ను మూసివేసింది. దీనివల్ల ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అతలాకుతలం అయ్యింది. ఇరాన్‌తో భారతదేశానికి వేల సంవత్సరాల అనుబంధం వుంది. అలెగ్జాండర్ (క్రీ॥పూ॥ 326) దండయాత్రకు రావడానికి పూర్వం పెర్షియా రాజులు డరయస్, సైరస్‌లు భారత్‌పై దాడి చేసారు. తద్వారా భారత్-ఇరాన్‌కు సంబంధాలు ఏర్పడ్డాయి. ఇది వేల ఏళ్ల అనుబంధం.

హోర్మోజు (హురుమంజి) గుర్రాల వ్యాపారి అవచి

మధ్యయుగ కాలంలో ప్రధాన యుద్ధ వాహనం అశ్వాలు (గుర్రాలు). గుర్రపు దళానికి ప్రపంచ వ్యాప్తంగా ప్రాధాన్యం ఉండేది. మేలు జాతి గుర్రాలు హోర్మోజ్ జలసంధి ద్వారా భారత్‌లోనికి దిగుమతి అయ్యేవి. అందుకే ఈ హోర్మోజ్ జలసంధి తెలుగు సాహిత్యంలో తెలుగు కవుల రచనలలో పదిలంగా ఉంది. అయితే దీనిని "హురుమంజి"గా పిలిచేవారు. చరిత్రలో రాజవంశాలకు సేవలు చేసిన గుర్రాలు, అపాయాలనుండి యజమానులను రక్షించిన గుర్రాలు ఎన్నో ఉన్నాయి. వాటిలో ముఖ్యంగా రాణాప్రతాప్ గుర్రం చేతక్, అక్బరు గుర్రం రాహ్‌బర్ (రాహ్‌బర్ అంటే నమ్మకం), అలెగ్జాండర్ గుర్రం బుచేపోలస్, శివాజీ గుర్రం పేరు విశ్వాస్. ఝాన్సీ లక్ష్మీభాయి పవన్, బాధల్, సారంగి అనే గుర్రాలపై స్వారీ చేసింది. ఉయ్యలవాడ నరసింహరెడ్డి దగ్గర పంచకళ్యాణి గుర్రం ఉండేదట.

"గొప్ప హురుమంజి సుప్పాణి కూర్చడంపు పగడంబు జగడంబు సంబరంబు" అంటూ కృష్ణరాయ విజయంలో దూర్జటి హురుమంజీని ప్రస్తావించాడు. హురుమంజి బలు తేజిహరులు దెచ్చి (హార విలానము 24వ పద్యము) అనగా హురుమంజి నుండి తేజి (గుర్రాలు) తెచ్చి ఇక్కడ అమ్ముచున్నాడు. అవచి దేవయ్య, ఈయన కుమారుడు అవచి తిప్పయ్యశెట్టి శ్రీనాథునికి "బాలనఖ". ఈ తిప్పయ్యశెట్టి (చిన్ననాటి స్నేహితుడు), కుమార గిరిరెడ్డి ఆ స్థానంలో సుగంధ బాంధాగారాధ్యక్షుడుగా పనిచేస్తున్నాడు. శైవ ప్రబంధమగు హర విలాసమును తన బాల్యమిత్రుడు అవచి తిప్పయ్యసెట్టికి అంకితమిచ్చాడు శ్రీనాథుడు.

అవచి తిప్పయ్యసెట్టి తాతలు నెల్లూరు మండలమున జీవించి ఉన్నట్లు, వారు కాంచీపురం మందలి వరదరాజస్వామి వారికి బాలార్కమను పద్మరాగమును దానమిచ్చి, తిరువళ్లూరులో చెరువు తవ్వించి, కావేరికి గట్టు కట్టించారు. ఏకామ్ర నాథునకు వేయి కర్పూర దీపములు వెలిగించుట కేర్పాటు చేశారు. తిప్పయ్యశెట్టి తన తమ్ములైన తిరుమలశెట్టి, చామిశెట్టీలను కలువుకొని ద్వీపాంతరవాస వ్యాపారము నడిపించాడు. సుగంధ భాండాగారము నింపి కుమారగిరి నెరవు వసంతోత్సవములను జయప్రదంగా నడిపించారు. తిప్పయసెట్టి భార్య మాచన. విశ్వనాథ, చెనమల్లులు వీరి కుమారులు.

పెద్దన గారు మనుచరిత్రలో స్వారోచిషుణ్ణి హురుమంజి గుర్రం ఎక్కించారు. "పచ్చని హురుమంజి పని వాగె పక్కెర" అలాగే ఆ గుర్రానికి మంచి అలంకరణ అమర్చిన రక్షణా కవచాలను గురించి వర్ణించారు. రాయలవారు కూడా హురుమంజి గుర్రాలు శత్రువుల చేతికి చిక్కకుండా చూడాలని తనవారికి హెచ్చరించాడు. హురుమంజి రేవు నుండి కోటిపల్లి రేవుకు నేరుగా సరుకు రవాణా జరిగేదట.

పర్షియన్లు హోర్మోజ్ అనీ, పోర్చుగీసువారు ఓర్మోజ్ అనీ, భారతీయులు హురుమంజీ అనీ పిలిచారు. ఈనాటి ఇరాన్ ఒకనాడు పర్షియాగా పిలిచేవారు. ఇరాన్‌లో వారు జొరాష్ట్రియన్ మతానికి చెందినవారు. వారి ప్రధాన దేవత "అహుర్మజ్దా" పేరున వెలసిన నగరం ఈ హోర్మోజ్.

సుమారు ఒక శతాబ్దం పాటు (1324-1434) హోర్మోజ్ రేవు ద్వారా ప్రధానంగా రెడ్డిరాజులు, మరీ ముఖ్యంగా కుమారగిరి తన రాజ్యాన్ని మంత్రి అయిన కాటయ్య వేమునకు అప్పగించి, తాను వర్తక వాణిజ్యంపై శ్రద్ద పెట్టి విదేశీ వ్యాపారం చేశాడు. ప్రతీ ఏటా వసంతోత్సవాల పేరుతో ట్రేడ్‌ఫేర్‌లు నిర్వహించేవాడు. ఈ రాజ్యానికి అధిక మొత్తంలో ఆదాయం ఎగుమతి, దిగుమతుల ద్వారా వచ్చేది. ఆదాయంతోపాటు ఆంధ్రా-పర్షియా మధ్య సంస్కృతిక సంబంధాలు కూడా బాగా బలపడ్డాయి. ఎన్నో పార్సీ పదాలు తెలుగులోకి వచ్చాయి. ఓమర్ ఖయ్యాం మీర్జా ఘాలిబ్, సాదీ షిరాజీ లాంటి పర్షియన్ కవుల ప్రభావం కూడా తెలుగు నేలపై ప్రభావాన్ని చూపాయి. హరికథా పితామహులు ఆదిభట్ల నారాయణదాసు పర్షియన్ భాష నేర్చుకుని ఉమర్ ఖయ్యాం రుబాయితుల్ని తెలుగులోనికి తర్జుమా చేశారు.

తెలుగులోకి వచ్చిన అనేక పార్సీ పదాలు కళాసీ, ఖాకీ, కిరాయి, కూజా, కుస్తీ, ఖర్చు, ఖరీదు, గల్లా పెట్టె, గులాబీ, జమా ఖర్చు, తాకట్టు, దస్తావేజు, పహరా, ఫలానా, బేజారు, బొంగు (వెదురు), బొత్తాం (బటన్), భరోసా, మావటీ, మాలీసు, రహదారి, రాజీనామా, రోజు (దినము), లాహిరి (మైకం) శాలువా, వాపసు, సన్నాయి, సాంబ్రాణి, శిస్తు, ఇలా ఎన్నో పదాలు తెలుగులో స్థిరపడ్డాయి. వేల సంవత్సరాల అనుబంధం మరి.

రెడ్డి రాజుల కాలంలో వసంతోత్సవాలు విరివిగా జరిగాయి. కుమారగిరి రెడ్డి (1386-1402) గొప్ప సంగీత నృత్య కళాపోషకుడు. ఆయన ప్రతి సంవత్సరం 9 రోజులపాటు అద్భుతమైన వసంతోత్సవం చేయించేవాడు. కొండవీడులో ఈ 9 రోజులు అలా పరిమళ ద్రవ్యాలు చల్లుతూ ఉండేవారు. పంజాబ్ నుండి కర్పూరం, గోవా నుండి కుంకుమపువ్వు, పై దేశాల నుండి రోజ్ వాటర్ దీనిలో పసుపు కలిపేవారు. దేశదేశాల నుండి

వర్తకులు సరుకులతో ముందుగా వచ్చేవారట. ఆస్థాన నర్తకి లకుమాదేవి ఈ వసంతోత్సవాలలో ప్రధాన ఆకర్షణ. రంగులు చల్లుకోవడం, నృత్యాలు చేయడం ద్వారా విదేశీయులు స్థానిక ప్రజలతో కలిసిపోయి భిన్నత్వంలో ఏకత్వం ప్రదర్శించేవారు.

"హరివంశ" గ్రంథకర్త శ్రీనాథుడు రెడ్డిరాజుల కాలంలో జరిగిన అంతర్జాతీయ వాణిజ్య ప్రదర్శనలను (వసంతోత్సవములను) నిశితంగా పరిశీలించి తన గ్రంథంలో రాసిన వచనం చదవండి...

"విలాతి బజారు దుకాణదారుల నుండి జలతారు కుల్లాయిలూ, జరీ శాలువాలు, ముఖమల్లు మోజాలు, లాలుజీబులు, పింగాణీ సామానులు, సుప్పారి ముత్యములు, గంజాయి, గసగసాలు మొదలగు లాహిరి దినుసులు, హురుమంజి తేజీలు, కప్పలి, జోగు, వల్లి, వల్లికా, సమ్మాన్లలో తెప్పించి సలీసు వెలలకు విక్రయించి, అసలు ఖర్చు వహితేల్చి, కోటికి పడగలెత్తినవాడు, జీల్మి పోసినపుడు జమ్ము భావనలు పరిచిన హజారపు సావిడిలో జాళువా పైడితఖ్తుపై తబల, సన్నాయి, డమాములు మోయ ఖునిమీరన్ నురధాణి నిండు కొలువై కూర్చుండెడివాడు. కోజాలు గులాములు సేవింప నకీబులు పరారు వెచ్చరింప, విలాతి ఖానులు, సరిహద్దు సహాలు పంపిన రాయబారులు వచ్చి కుందనపు కమ్మరి బందులు, చిలికి చేసిన అపరంజి మోళపు బాకులు, బిబ్బీల గాగరాలు, ఉలుపా చదివించెడివారు. జూటరులు గలబ జలుము, లూటీ సేయకుండా గస్తుకావలి వారు కాపుండెడివారు, కంఖాణి, కత్తలాని, సామ్రాణి, జిరాతేజీలపై చబుకు సేయు లక్ష పౌజు పౌజు బరాబరులు సేసెడిది" దీనిలో ప్రతీపదమూ చారిత్రక అంశాలే.

విలాతి బాజార్ = విదేశీ విపణి వీధి, జలతారు కుల్లాయు / కుల్లా, జర్=బంగారము, తార్= దారము (ఇరానియన్లు సాంప్రదాయంగా ధరించే చిన్న టోపీ) జరీ = వెండి, బంగారం సన్నపోగులతో నేసినది, ముఖమలు= మెత్తగా ఉండే పట్టుబట్ట, మోజాలు = ముందువైపు ఒంకీ తిరిగిన చెప్పులు, లాలూజీబులు = ఎర్రని వస్త్రం, నుప్పాణి ముత్యములు = మంచి ముత్యాలు లాహిరి దినుసులు = మైకం కలిగించే మాదకద్రవ్యాలు. కప్పలి = సరుకు రవాణా ఓడ, జోగు= పెద్ద తెరచాపలు కలిగిన ఓడ; వల్లి, వల్లికా = ఓడల పేర్లు, సమ్మాన్లు (పోర్చుగీసు పదం) = పడవ, సలీసు = చవకగా కొనగలిగిన ధర, జలపోసనం = బంగారు పూత; జిముమఖానములు = కార్పెట్లు, జాలువాడి = మేలిమి బంగారం దొరికే ప్రాంతం, గులాములు = ఉంపుడు గత్తెలు; నకీబులు = కోటలో హెచ్చరికలు చేసేవారు; కుందనపు కమ్మరు బందులు = బంగారు వడ్డాణాలు, చికిలి చేసిన=శుభ్రపరచిన, అపరంజి = మేలిమి బంగారం, బబ్బీలు = అంత:పుర స్త్రీలు, గాగరాలు = స్త్రీలు ధరించే వస్త్రం (గాగ్ర చోళీ), ఉలుపాలు = కానుకలు, జూటర్లు = మోసగాళ్లు; గలబ = అలజడి, జలుము = దౌర్జన్యం, లూటీ = దోపిడి, గస్తుకావలి = గస్తీ తిరుగుట, కంబాణీ = ఆఫ్గనిస్తాన్ మేలు జాతి గుర్రం, కత్తిలాని = కవచం, సామ్రాణీ = పర్షియన్ మేలు జాతి గుర్రం, జిరాతేజీలు = అంబారీ కట్టిన గుర్రం, చబుకుసేయు = చల్ చల్ అని అదిలించు, సవా లక్ష (మరాఠీ పదం) లక్షా పాతికవేలు, పౌజు=పటాలం (జి.వి.పూర్ణచందు గారి వ్యాసము నుండి).



తిప్పయ్య శెట్టి

శ్రీనాథ కవిసార్వభౌముడు పురాణేతిహాసములే గాక సాంఘిక ఇతివృత్తాలను కూడా రాశాడు. సామాన్య జనజీవనంలో మమేకమైనవాడు. అయినా పెక్కు రాజాస్థానాలను దర్శించి తన ప్రతిభతో ఎన్నో నత్కారాలను పొందాడు. వీరభద్రారెడ్డి రాజమహేంద్రవరానికి పిలిపించి "నిను బోలు సత్కవులు లేరీ నాటి కాలంబునన్" అని తనకు కాశీఖండ కావ్యమును అంకితం చేయమని కోరాడు.

శ్రీనాథుడు క్రీ॥శ॥ 1360-1380 మధ్య కాలంలో జన్మించి ఉండవచ్చు. కాశీఖండము శ్రీనాథుని ఈశ్వర భక్తిని తెలిపే గ్రంథం. హరవిలాసమును తన చిన్ననాటి మిత్రుడు అవచి తిప్పయ్యశెట్టికి అంకితమిస్తూ, అతని తమ్ముడైన తిరుమలశెట్టిని కూడా కృత్యవతిరకలో వర్ణించుచు "తిరుమల నాధసెట్టికిని ధీ గుణభట్టికి నెవ్వరీదగున్" అని రాశాడు. ఖండాంతర వ్యాపారస్తునకు తన గ్రంథాన్ని అంకితమిచ్చాడు గనుక అతని వ్యాపారము ఎగుమతులు, దిగుమతులు మొదలైన ఎన్నో విషయాలను హరవిలాసంలో వివరించాడు.

జి.వి.పూర్ణచందు చెప్పినట్లు భారతదేశాన్ని ఆక్రమించి, ఇక్కడి సంస్కృతిని విధ్వంసం చేసిన మహమ్మదీయ ప్రభువులలో పర్షియన్లే ఎక్కువ. ఆనాటి పాపం ఇరాన్నింకా వెంటాడుతోంది. సముద్ర గర్భంలోనికి వెళ్లి గంటల తరబడి ఊపిరి బిగబెట్టి పగడాలు ఏరితెచ్చే నిపుణులు తగ్గిపోయారు. చివరకు వ్యాపారం అంటే ఆయుధాల వ్యాపారమే అన్నట్టుగా మారిపోయింది. ఇద్దరు ఆయుధ వ్యాపారుల మధ్య జరుగుతున్న ఈ యుద్ధానికి యావత్ మానవాళి మూల్యం చెల్లిస్తున్నది. 250 సంవత్సరాల చరిత్ర కలిగిన అమెరికా చెప్పే చారిత్రక పాఠాలను వేల ఏళ్ల చరిత్ర నాగరికత కలిగిన దేశాలు వినాల్సి వస్తున్నది. నిజం గ్రహించు, వేలఏళ్ల నాగరికత సంస్కృతిని రాతియుగానికి తీసుకువెళ్లవద్దు మానవా, విజ్ఞతతో ఆలోచించు.

మూలం:

1. జి.వి.పూర్ణచందు : "700 యేళ్లనాటి తెలుగు సాహిత్యంలో "హోర్మోజ్" సంచిక మార్చి 2023
2. ఔచిత్యం : కర్పూర వసంతరాయల కావ్యంపై ఇతర కావ్యాల ప్రభావం డా॥ తాడ సీతాపతిరావు
3. హర విలాసము బై శ్రీనాథుడు
4. హర విలాస కావ్య విమర్శనము బై ఎమ్.కె.జయ భారతి (పి.హెచ్‌డి వర్కు)

డా. కాశింశెట్టి సత్యనారాయణ
విశ్రాంత ఆచార్యుడు

కార్యశూరులకు స్ఫూర్తి ప్రదాత

పటిష్టమైన గుండె దిటవు, దీక్షా దక్షతలు గలవారు నిరాటంకంగా ముందుకు సాగుతా రనేందుకు హనుమ సాధించిన విజయాలే నిదర్శనం. ఆయనలోని కార్యదీక్షా దక్షతలు, యుక్తాయుక్త విచక్షణాది గుణాలను వాల్మీకి మౌని అనేక విధాలుగా ఆవిష్కరించారు. హనుమను సద్గురువుగా, జానకీదేవి వరం వల్ల ఆయన అష్టసిద్ధులను, నవ నిధులను ప్రసాదించడగలడని తులసీదాస్ శ్లాఘించారు. దీక్ష, మనోనిగ్రహం, ధైర్యం, వినయం, త్యాగం, ఆత్మవిశ్వాసం, అంకితభావం, మనోబలం, బుద్ధికుశలత, కార్యసాఫల్యానికి ప్రధాన లక్షణాలు. ఈ లక్షణాలు సంపూర్ణంగా గల హనుమంతుడిని యువత ఆదర్శంగా తీసుకొని జీవితాలను తీర్చిదిద్దుకోవాలి' అన్నారు స్వామి వివేకానంద.

ఆరు కాండలతో విరాజిల్లే శ్రీమద్రామాయణంలో అయిదవది 'సుందరకాండ'. ఆంజనేయుని విజయ పరాక్రమాలు ఆహ్లాదకరంగా వర్ణితం కావడంతో ఈ 'కాండ' సౌందర్యానికి మారుపేరుగా నిలిచిందని ఆధ్యాత్మికవేత్తలు చెబుతారు. ఇందులో హనుమ సముద్ర తరణం, సీతాన్వేషణ, లంకాపురిలో హనుమ వీరవిహారం, 'కనుగొంటిన్..కనుగొంటిన్...' అంటూ జానకీ మాత ఆనుపానులు రాయయ్య చెవిన వేయడం వంటి వాటిని వాల్మీకి మౌని సుందరంగా వర్ణించారు.

ఉదయ భాస్కరుడిని కబళించబోయి ఇంద్రుడి పజ్రాయుధంతో దవడకు గాయం కావడం వల్ల హనుమ అని పేరు వచ్చిందంటారు. ఆ సంఘటనను అటుంచితే,సూర్యబింబాన్నే కబళించబోయాడంటే, బాల్యంలోనే ఆయన ప్రతాపం ఎలాంటిదో స్పష్టమవుతోంది.**'ఒక్కడే ఏకాంగ వీరు డుర్వికి దైవమౌనా/యెక్కడా హనుమంతుని కెదురా లోకము' అనీ, 'అన్నిటా నేరుపరి హనుమంతుడు/పిన్ననాడె రవినంటె పెద్ద హనుమంతుడు...'** అని పదకవితా పితామహుడు తాళ్లపాక అన్నమాచార్య కొనియాడారు.

కేవలం మాట్లాడే శక్తే వాక్కు కాదు. బుద్ధి,సునిశిత పరిశీలన, విశేష విజ్ఞానం, దాని గరిమను వెల్లడించ గలిగే నైపుణ్యం, సందర్భోచిత సంభాషణ వైఖరి వంటి సమాహారం వాక్కు. అవి సమృద్ధిగా కలిగి ఉన్న, హనుమ ప్రథమ దర్శనంలోనే రాముని మన్ననలు అందుకొని పరమభక్తుడయ్యాడు. కిష్కింధలో మారు వేషంలో కనిపించి సంభాషించిన అంజనీ సుతుని గురించి తమ్ముడు లక్ష్మణుడితో, 'ఇతడు నవ వ్యాకరణాలనూ చదివిన జ్ఞానసంపన్నుడు చతుర్వేదాలను అధ్యయనం చేసిన వారికి తప్ప ఇతరులకు ఇంతటి శ్రేష్ఠమైన వాక్చాతుర్యం అలవడదు (నాన్ ఋగ్వేద వినీతస్య నా యజుర్వేద ధారిణిః/నా సామవే విదుషః శక్యమేవం ప్రభాషితుమ్)' అని వివరించాడు.

జ్ఞానులలో అగ్రగణ్యుడు, సకల గుణనిధానుడు. అయినా పెద్దల ముందు అతి వినయశీలి. అదీ పవనసుతిని ఔన్నత్యం. ఆయన శ్రీరామ పాదసేవా దురంధరుడు...ప్రభుభక్తి పరాయణుడు. నవమ బ్రహ్మ పదవి కంటే రామ'బంటు'గా, సుగ్రీవ సచివుడిగా ఉండేందుకు ఇష్టపడిన పరమ భాగవ తోత్తముడు, రాజభక్తి పరాయణుడు. మంత్రిగా, స్వామిసేవకుడిగా తన విధులను అత్యుత్తమంగా నిర్వహించాడు. 'ఆంజనేయుడు లాంటి బంటు లభించడం తన అదృష్టంగా రామచంద్రుడే కొనియాడాడ'ని తులసీ దాస్ కీర్తించారు. 'యత్రయత్ర రఘునాథ కీర్తనమ్/తత్రతత్ర కృతమస్త కాంజలిమ్'-రామనామం వినిపించినచోటల్లా వినయాంజలితో నిలుచుండి పోతారట. 'జై శ్రీరామ్' అనే పిలుపుతో రాముడి కంటే ముందే చేరి తన తేజశ్శక్తిని ప్రసరిస్తూ కార్యోన్ముఖుడవుతాడట. అందుకే 'శ్రీరాముడి వంటి ప్రభువు, ఆంజనేయుడు వంటి సేవకుడు'అని పెద్దల మాట.

మంత్రి అంటే రాజు/ఏలిక మాటనే గుడ్డిగా శాసనంగా భావించేవాడు కాదని, అవసరాన్ని బట్టి మృదు మందలింపు ధోరణిలో హితవు పలకాలన్నది హనుమ మాట తీరును బట్టి వెల్లడవుతుంది. వాలి వధానంతరం గద్దెనెక్కిన సుగ్రీవుడు పదవీ భోగంలో సీతాన్వేషణ మాటనే మరచాడు. 'ప్రభూ! రాముని దయతో మీకు రాజ్యం దక్కింది. సీతాన్వేషణకు సంబంధించి మీరూ మాట దక్కించుకోవాలి. రాముని వైపు నుంచి సందేశం రాకముందే ఆ ప్రక్రియకు శ్రీకారం చుట్టాలి' అన్నాడు హనుమ.

అనుకున్నది దక్కలేదనే క్షణికావేశానికి హనుమా అతీతుడు కాడు. అయినా అంతలోనే తొందరపాటు ఆలోచనను విరమించి పునరాలోచనతో కార్య సాధనకు ఉద్యుక్తుడయ్యాడు. క్షణికావేశంలో అనుచిత నిర్ణయాలు తీసుకొనే వారికి, ముఖ్యంగా-యువతకు ఆయన విచక్షణ ఆదర్శం కావాలి. లంకలో సీతాన్వేషణ త్వరగా ఫలించకపోవడంతో, 'రాముడి మాటను నిలపలేని నేను బతికి ఉండి ప్రయోజనం ఏమిటి?' అనుకొని, ఆ వెంటనే 'నా మరణం ఎందరికో మనస్తాపం కలిగించవచ్చు, ముఖ్యంగా... రామ సుగ్రీవాజ్ఞలను వమ్ము చేసిన వాడిని అవుతాను' అనుకొన్నాడు. రామ కార్యాన్ని సాధించాడు. అప్పగించిన పనిని చిత్తశుద్ధితో చేయాలని, ఇంకా వీలైతే అదనపు కార్యాన్ని నిర్వహించి, సమస్య ఆనుపానులు తెలుసుకోవాలన్నది లంకాపురిలో ఆయన చేసిన వీర విన్యాసాలను బట్టి తెలుస్తుంది.

హనుమజ్జయంతికి సంబంధించి రెండు తిథులు (చైత్ర శుద్ధ పౌర్ణమి, వైశాఖ బహుళ దశమి) వ్యవహారంలో ఉన్నాయి. ఆయా ప్రాంతీయ ఆచార సంప్రదాయాలను బట్టి హనుమజ్జయంతిని జరుపుకుంటారు. తెలుగువారు పరాశర సంహిత ప్రకారం, వైశాఖ బహుళ దశమినాడు ఈ పండుకను నిర్వహించుకుంటారు. ద్వైత సంప్రదాయపరులకు హనుమజ్జయంతి ప్రధాన పండుగ.వారు ఆయనను 'ముఖ్య ప్రాణదేవుడు' సంభావిస్తారు. హనుమదుపాసకులు ఘనంగా ఈ పర్వదినాన్ని నిర్వహిస్తారు. తమలపాకులు, జిల్లేడు పూలు, పారిజాతాలతో స్వామిని అర్చిస్తారు. హనుమత్ పూజతో సర్వదేవతా పూజఫలం కలుగుతుందని మైత్రేయునితో పరాశర మహర్షి చెప్పినట్లు ('సప్తకోటి మహామంత్రాః సిద్ధ్యంత్యేవ, నసంశయం/ఆరాధితే కపిశ్రేష్ఠే సమస్తా ఆదిదేవతాః) అని పరాశర సంహిత తెలుపుతోంది.

'వైశాఖ మాసి కృష్ణాయాం దశమ్యాం మందవాసరే / పూర్వాభాద్ర ప్రభూతాయ మంగళమ్ శ్రీహనూమతే!!

డా॥ ఆరవేల్లి జగన్నాథస్వామి
సీనియర్ జర్నలిస్ట్

మానవాళికి దిక్సూచి



హనుమత్ సమేత సీతారాములవారు మానవాళికే ఒక పరిపూర్ణ సందేశం. అది మన జీవన మార్గాన్ని పరిశీలించుకునే ఒక పవిత్ర అవకాశం. శ్రీరాములవారు ధర్మానికి ప్రతిరూపం. ఆ ధర్మాన్ని జీవితంలో ఎలా ఆచరించాలో మనకు చూపించిన మహానుభావులు ఆంజనేయులవారు. రాములవారి సన్నిధిలో నిష్ఠగా, భక్తి శ్రద్ధలతో హనుమంతుని వినయం మనకు సంపూర్ణ జీవన తత్వాన్ని బోధిస్తుంది. మరి హనుమంతుని ఒక చేతిలో గద, హృదయంలో శ్రీరాముడు, మరొక చేతిలో సంజీవని పర్వతం, ఈ రూపం మనకు ఏమి చెబుతోంది? ఇది కేవలం దేవతా చిత్రణ కాదు, ఇది మనిషి ఎలా జీవించాలో చెప్పే జీవన గ్రంథం.

హనుమంతుని చేతిలో గద ఉంది. అది ఆయుధం మాత్రమే కాదు, అది శక్తి, ధైర్యం, కర్తవ్యబోధకు సంకేతం. ఆయుధం అంటే హింస కాదు. అది అవసరమైనప్పుడు ధర్మాన్ని కాపాడే సామర్థ్యం. ఈరోజు మన జీవితాల్లో గద అంటే ఏమిటి? అది మన సిద్ధత. తప్పును తప్పు అని చెప్పగలిగే ధైర్యం. అన్యాయాన్ని చూసి మౌనంగా ఉండకపోవడం. కుటుంబంలోనైనా, సమాజంలోనైనా, దేశంలోనైనా ధర్మానికి విరుద్ధంగా ఏదైనా జరుగుతుంటే "ఇది సరైనది కాదు" అని నిలబడే ధైర్యమే మన గద. ఉదాహరణకి ఒక ఉద్యోగి తన ఆఫీసులో అక్రమాలు జరుగుతున్నాయని తెలిసినా, భయం వల్ల మౌనంగా ఉంటే, అతని చేతిలో గద లేనట్టే. కానీ అదే వ్యక్తి తన పదవిని, సౌకర్యాన్ని పక్కనపెట్టి నిజం కోసం నిలబడితే, అదే హనుమంతుని గద.

మన దేశాన్ని ప్రేమించడం అంటే మాటలతో కాదు, మన ధర్మాన్ని పాటించడం, అవసరమైనప్పుడు దేశ హితానికి పనిచేయడం. సైనికుడిగా సరిహద్దుల్లో నిలబడటం, వైద్యులు మహమ్మారి సమయంలో ప్రాణాలను లెక్కచేయకుండా సేవ చేయడం, గురువులు వారి కర్తవ్యం నిష్పక్షపాతంగా చేయడం, పిల్లలని ఎల్లవేళలా కాపాడుకోవటం, దౌర్జన్యాలను అడ్డుకోవటం, ఆకలన్న వారికి అన్నం పెట్టడం, పేదలను ఆదుకోవడం, నిజాన్ని భయం లేకుండా ఒప్పుకోవటం.. ఇలా చేసే వారందరూ గదను పట్టుకున్న ఆధునిక హనుమంతులే.

హృదయంలో శ్రీరాముడు

హనుమంతుని గుండెల్లో శ్రీరాములవారు ఉంటారు. ఇది అత్యంత ముఖ్యమైన సందేశం. బయట ఎంత శక్తి ఉన్నా, లోపల భక్తి లేకపోతే అది అహంకారంగా మారుతుంది. అందుకే హనుమంతులవారు తమ శక్తికి మూలం తనది కాదని, అది రాముని కృప అని ఎప్పుడూ గుర్తుంచుకున్నారు. మన జీవితంలో రాములవారంటే ఎవరు? అది కేవలం ఒక నామం కాదు. అది ధర్మం, సత్యం, కరుణ, బాధ్యత. ప్రతి పరిస్థితిలో "నేను ఇది చేస్తే ధర్మమా?" అని మనసులో ప్రశ్నించుకోవడమే, రాముడిని హృదయంలో ఉంచుకోవడం. ఒక వ్యాపారి లాభం కోసం మోసం చేయకుండా న్యాయంగా వ్యాపారం చేయడం, అది రామస్మరణ. ఒక విద్యార్థి పరీక్షలో కాపీ చేయకుండా కష్టపడి చదవడం, రామభక్తి. ఒక తల్లి తన పిల్లలను విలువలతో పెంచడం అది కూడా రామసేవే. నిద్రలో ఉన్నా, పనిలో ఉన్నా, ఆనందంలో ఉన్నా, బాధలో ఉన్నా మన మనసు ధర్మాన్ని విడిచిపెట్టకుండా ఉంటే, అదే హనుమంతుని హృదయం.

సంజీవని- సేవా భావం

హనుమంతుని మరో చేతిలో సంజీవని పర్వతం ఉంది. అది ఒక ఔషధం మాత్రమే కాదు, అది సేవా భావానికి ప్రతీక. యుద్ధ సమయంలో లక్ష్మణుడు మూర్ఛపోయినప్పుడు, హనుమంతులవారు ఒక్క క్షణం కూడా ఆలస్యం చేయలేదు. "ఇది నా పని కాదు" అని అనలేదు. "ఇతను నా రామునికి ప్రియుడు" అన్న భావంతో ప్రాణాలను కాపాడాడు. సంజీవని అంటే మనలో ఉండాల్సిన పరోపకార దృష్టి. ఈరోజు మనం ఎంతమందికి ఉపయోగ పడుతున్నాం? మనకు వీలైనంత సహాయం చేస్తున్నామా? ఒక డాక్టర్ రాత్రి అయినా రోగిని చూసి చికిత్స చేయడం, సంజీవని. ఒక ఉపాధ్యాయుడు అదనంగా సమయం పెట్టి విద్యార్థిని ప్రోత్సహించడం, సంజీవని. రోడ్డుపై ప్రమాదం జరిగితే వీడియో తీయకుండా సహాయం చేయడం, అదే నిజమైన సంజీవని. సేవ చేయడానికి పెద్ద పదవులు అవసరం లేదు. చిన్న చిరునవ్వు, ఓదార్పు మాట, అవసరంలో ఉన్నవారికి చేయూత, ఇవన్నీ సంజీవని రూపాలే. హనుమంతుని సందేశం మనకు ఒక సంపూర్ణ జీవిత సందేశం. హనుమంతుని రూపం మనకు మూడు ప్రశ్నలు వేస్తుంది: నా చేతిలో గద ఉందా? నేను ధర్మానికి నిలబడగలనా? నా హృదయంలో రాములవారు ఉన్నారా? నా ఆలోచనలు శుద్ధంగా ఉన్నాయా? నా మరో చేతిలో సంజీవని ఉందా? నేను ఇతరులకు ఉపయోగపడుతున్నానా? ఈ ప్రశ్నలకు మనం సిద్ధంగా ఉన్నప్పుడు మన జీవితం సంపూర్ణమవుతుంది. భక్తి అంటే జీవితం మొత్తం ఒక పూజలా మారడం. మనం హనుమంతునిలా మారాలంటే అద్భుత శక్తులు అవసరం లేదు. ధైర్యం కావాలి, భక్తి కావాలి, సేవా భావం కావాలి. ఒక చేతిలో ధర్మానికి సిద్ధత, మరొక చేతిలో పరోపకారం, హృదయంలో రామనామం, ఇదే ఆదర్శ జీవితం. ఈ స్ఫూర్తితో మనలోని హనుమంతుని వేల్కొలిపే రోజు కావాలి. హనుమజ్జయంతి సందర్భంగా మనందరం హనుమంతునిపై భక్తిని మన జీవితానికి అవసరమయ్యే విధంగా అనువర్తింపజేసుకొందాం.

జయ శ్రీరామ్. జయ ఆంజనేయ.

డా॥ జె.పి. భారతి కొజా

ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన ప్రజాస్వామ్య దేశంలో 80 ఏళ్ల స్వాతంత్ర్యం, లౌకికవాదం, ఉదారవాదం వచ్చినా, భారతదేశంలోని ముస్లిం యువత తీవ్రవాద భావజాలం వైపు మళ్లుతూ, 'గజ్వా-ఎ-హింద్' (కొంతమంది మతగురువులు ప్రకటించే భారతదేశ ఇస్లామీకరణ) అనే మాయాజాలం వెంట పడుతున్నారని ఇటీవల జరిగిన రెండు ఆందోళనకర సంఘటనలు సూచిస్తున్నాయి. అంతే దిగ్భ్రాంతికరమైన విషయం ఏమిటంటే, దేశ జనాభాలో 80 శాతం, అంటే 100 కోట్లకు పైగా హిందువులు ఉన్నప్పటికీ, ముస్లిం మైనారిటీ వర్గానికి చెందిన వారు వారిని బలవంతం, హింస ద్వారా ఇస్లాంలోకి "మతమార్పిడి" చేయడానికి ప్రయత్నిస్తున్నారు.

హిందువులకు కనువిప్పు "కల్మా" పరీక్ష

ఇలాంటి సంఘటనలు పదేపదే జరుగుతుంటే, భారతదేశంలో మైనారిటీలు ముస్లింలా లేక హిందువులా అని ఆశ్చర్యపోవాల్సివస్తుంది! అంతే కాకుండా, ఇలాంటి సంఘటనలు మనం భారతదేశంలో ఉన్నామా లేక పాకిస్తాన్‌లో ఉన్నామా అని కూడా సందేహాన్ని కలిగిస్తాయి! వీటిలో మొదటిది, ఒక ప్రఖ్యాత అంతర్జాతీయ ఐటీ దిగ్గజం నడుపుతున్న బీపీఓ (BPO)లోని ముస్లిం ఉద్యోగులు సహోద్యోగులపై తమ మతాన్ని బలవంతంగా రుద్దుతూ, మతమార్పిడికి ప్రయత్నించిన దిగ్భ్రాంతికరమైన ఘటన.

మతోన్మాద సంఘటన

ఏప్రిల్ 2026లో దాఖలైన పలు ఎఫ్ఐఆర్‌ల ప్రకారం, టీమ్ లీడర్లు, సీనియర్ సహోద్యోగులు లైంగిక వేధింపులు, బ్లాక్‌మెయిల్, బలవంతపు మత మార్పిడి ప్రయత్నాలకు పాల్పడ్డారని ఆరోపణలు ఉన్నాయి. బాధితులను ఆఫీసు వేళల్లో కల్మా పఠించమని, నమాజ్ చేయమని, బీఫ్ తినమని బలవంతం చేశారని, వారి మతంపై అవమానకర మైన వ్యాఖ్యలు చేశారని ఆరోపణలు ఉన్నాయి. దీనికి తోడు, మహిళా ఉద్యోగులపై లైంగిక వేధింపుల ఆరోపణలు కూడా ఉన్నాయి. ఈ కేసును దర్యాప్తు చేయడానికి పోలీసులు ఒక వినూత్నమైన ఆలోచనను అవలంబించారు. లైంగిక వేధింపులు, మత మార్పిడుల ఆరోపణలపై విచారణ జరిపేందుకు, వారు ఒక హౌస్‌కీపింగ్ ఏజెన్సీ ఉద్యోగులుగా నటిస్తూ, మారువేషంలో ఉన్న మహిళా పోలీసు అధికారుల బృందాన్ని కంపెనీలోకి పంపారు. ఆఫీసులో ఒక మహిళను కల్మా పఠించమని, హిజాబ్ ధరించమని, నమాజ్ చేయమని అడిగి ఇస్లామిక్ పద్ధతులను పాటించేలా ప్రభావితం చేస్తున్నారని సమాచారం అందడంతో పోలీసులు ఈ రహస్య ఆపరేషన్‌ను ప్రారంభించారు. నెల రోజులకు పైగా సాగిన దర్యాప్తు అనంతరం, లైంగిక వేధింపులు, లైంగిక దాడి, వెంటపడటం వంటి ఫిర్యాదులు అందిన తర్వాత కంపెనీలో పనిచేస్తున్న ఏడుగురిని పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టు అయిన వారిలో ఆరుగురు పురుషులు, ఒక మహిళా హ్యూమన్ రిసోర్స్ మేనేజర్ ఉన్నారు. హెచ్ఆర్ మేనేజర్ బాధితులను తనతో ఒకే మతానికి చెందిన పురుష సహోద్యోగులకు పరిచయం చేసేవారని ఆరోపణలు ఉన్నాయి. ఈ దందా చాలా సంవత్సరాలుగా కొనసాగుతోంది. ఒక వ్యక్తిపై అత్యాచారం చేశాడని ఒక మహిళ చేసిన ఆరోపణతో పోలీసులు మొదటి కేసు నమోదు చేశారు. తదుపరి విచారణలో, 18 నుండి 25 సంవత్సరాల వయస్సు గల డజనుకు పైగా మహిళలు ఇలాంటి ఫిర్యాదులతో ముందుకు రావడంతో, లైంగిక వేధింపులు, మత విశ్వాసాలను ప్రభావితం చేయడానికి ప్రయత్నించారనే ఆరోపణలతో కూడిన అదనపు ఫిర్యాదులు వెలుగులోకి వచ్చాయి. ఫిర్యాదులు ఉన్నప్పటికీ, మత మార్పిడులను ప్రేరేపించే ఈ దుష్ట దందాలో భాగమైన హెచ్ఆర్ మేనేజర్ ఎటువంటి చర్యలు తీసుకోకుండా చూసుకున్నారు. ఇప్పటివరకు నమోదైన తొమ్మిది కేసులపై దర్యాప్తు చేయడానికి ఒక ప్రత్యేక దర్యాప్తు బృందం (SIT) ఏర్పాటైంది. కార్యాలయంలో మహిళలను లైంగిక వేధింపుల నుండి రక్షించడానికి దేశంలో ప్రస్తుతం అమల్లో ఉన్న పోస్కో వంటి కఠినమైన చట్టాలను కంపెనీ యాజమాన్యం పాటించిందా లేదా అని చూడటం పోలీసు దర్యాప్తులో ఒక కీలక అంశం. ప్రాథమికంగా చూస్తే, నాసిక్ బీపీఓలో ఏమి జరుగుతుందో కంపెనీ ఉన్నత యాజమాన్యానికి ఏమాత్రం తెలియదని అనిపిస్తోంది. అరెస్టు అయిన వారిలో ఏడుగురు ఉద్యోగులు ముస్లింలు. ఒక మహిళా హెచ్ఆర్ మేనేజర్‌ను ఈ కుట్ర వెనుక సూత్రధారులలో ఒకరిగా గుర్తించారు. ఆమె బాధితులను తన పురుష సహోద్యోగులకు పరిచయం చేసేది. వారు బాధితులను వేధించేవారు. అరెస్టు అయిన వారు భారత్‌ను "గజ్వా-ఎ-హింద్"(భారతదేశ ఇస్లామీకరణ)గా మార్చాలనే కలను సాకారం చేసుకునే క్రమంలో, భారతదేశంలో తీవ్రవాద ఇస్లాంను ప్రోత్సహిస్తున్న జాతీయ లేదా అంతర్జాతీయ సంస్థలో భాగమా కాదా అనే విషయాన్ని విచారించాల్సి ఉంది.

మహిళా హెచ్ఆర్ మేనేజర్‌తో పాటు పోలీసులు గుర్తించిన మరో ప్రధాన సూత్రధారి ఆ కంపెనీలో ఒక ఉన్నత పదవిలో ఉన్న ముస్లిం ఉద్యోగి. అతను రెండు సంవత్సరాల క్రితం మక్కా సందర్శన తర్వాత తీవ్రవాద భావజాలానికి ప్రభావితమైనట్లు తెలుస్తోంది. ఆ తర్వాత అతను ఆ ప్రైవేట్ కంపెనీలో మత ప్రచార, మత మార్పిడి కార్యక్రమాలను చేపట్టమని ఇతర ముస్లిం సహోద్యోగులను ప్రోత్సహించాడు.

మీడియా నివేదికల ప్రకారం, ఈ అంతర్జాతీయ సాఫ్ట్‌వేర్ కంపెనీకి 55కు పైగా దేశాలలో 500కు పైగా కార్యాలయాలు ఉన్నాయని చెబుతున్నారు. పోలీసులు అరెస్టు చేసిన వారందరినీ సస్పెండ్ చేసి, అంతర్గత విచారణ ప్రారంభించడం కంపెనీ మొదటి స్పందన. ఈలోగా, నాసిక్ కార్యాలయంలో జరుగుతున్న పరిణామాలపై వచ్చిన ఆరోపణలు "తీవ్ర ఆందోళనకరమైనవి, బాధాకరమైనవి" అని, కంపెనీ ఈ సంఘటనను "అత్యంత తీవ్రంగా" పరిగణిస్తోందని కంపెనీ ఛైర్మన్ బహిరంగంగా ప్రకటించారు. ఈ వాదనకు కంపెనీ ఎంతవరకు కట్టుబడి ఉంటుందో చూడాలి.

భారతదేశ ప్రజాస్వామ్యానికి, లౌకిక జీవన విధానానికి తీవ్రవాద భావజాలం గల ముస్లింల వల్ల కలిగే ప్రమాదాన్ని చూపే రెండవ సంఘటన ఇటీవల వెలుగులోకి వచ్చింది. ముంబైలో ''కల్మా'' పఠించలేదనే కారణంతో ఒక ముస్లిం యువకుడు ఇద్దరు వాచ్‌మెన్‌లపై కత్తితో దాడి చేసినట్లు వచ్చిన వార్త ఇది. "కల్మా" అనేది ఒక అరబిక్ పదం. దీని అర్థం ఒక ప్రకటన లేదా మరింత ప్రత్యేకంగా ఒక నిశ్చయాత్మక వాక్యం. ఇస్లాంలో ఇది ఒక ముఖ్యమైన విశ్వాస ప్రకటన. అది "లా ఇలాహా ఇల్లల్లాహ్, ముహమ్మదుర్ రసూలల్లాహ్" అని ఉంటుంది. అంటే "అల్లా తప్ప వేరే దేవుడు లేడు. అల్లా ప్రవక్త ముహమ్మద్" అని అర్థం. ముస్లింలు దీనిని విశ్వాస ప్రకటనగా పఠిస్తారు. ఇస్లాంలోకి మారే వ్యక్తి,

ఇస్లాంను తాను అంగీకరిస్తున్నట్లు ధృవీకరించడానికి ఈ ప్రకటనను పఠించాలి. దీనిని ముస్లింలు తమ రోజువారీ ప్రార్థనలలో కూడా పఠిస్తారు. మరో మాటలో చెప్పాలంటే, ఇస్లాం మతాన్ని అంగీకరించ డానికి, ఇస్లాంలోకి మారడానికి "కల్మా" పఠనం చాలా కీలకం.

ఇద్దరు వాచ్‌మన్‌లపై దాడి చేసిన వ్యక్తి, వారిద్దరూ హిందువులు లేదా వారి పేర్లను బట్టి ముస్లిమేతరులు అని నిర్ధారించుకోవడానికి వారిని 'కల్మా' పఠించమని డిమాండ్ చేశాడు. వారు తమకు తెలియదని లేదా ఇష్టం లేదని చెప్పడంతో, అతను వారిని కత్తితో పొడిచాడు. ఇద్దరూ గాయపడగా, వారిలో ఒకరి పరిస్థితి తీవ్రంగా ఉంది. పోలీసులు కొన్ని గంటల్లోనే నిందితుడిని పట్టుకున్నారు. నిందితుడు అమెరికాలో కెమికల్ ఇంజనీరింగ్ చదివాడని ఇప్పుడు వెల్లడైంది. భారతదేశానికి తిరిగి వచ్చిన తర్వాత, అతను కొన్ని చిన్నాచితకా పనులు చేసుకుంటూ, ఆన్‌లైన్‌లో బోధిస్తున్నాడు. అతను ఐసిస్ ద్వారా తీవ్రవాద భావజాలానికి ప్రభావితు డయ్యాడని మహారాష్ట్ర ఏటీఎస్ దర్యాప్తు అధికారులు కనుగొన్నారు. నిందితుడు ఐసిస్ ప్రచారంతో ప్రభావితుడయ్యాడని సూచించే సామాగ్రిని దర్యాప్తు అధికారులు కనుగొన్నారు. అంతేకాకుండా, ఆ ఉగ్రవాద సంస్థలో చేరాలనే తన కోరికను వ్యక్తం చేసిన పత్రాలను కూడా వారు కనుగొన్నారు.

ఏప్రిల్, 2025లో కశ్మీర్‌లోని పెహల్గామ్‌లో పర్యాటకులను కాల్చి చంపిన పాకిస్తానీ ఉగ్రవాదుల నుంచే కొంతమంది భారతీయ ముస్లింలు ఇప్పుడు స్ఫూర్తి పొందినట్లు కనిపిస్తోంది. ఆ ఉగ్రవాదులు 25 మంది ముస్లిమేతర పురుషులను (24 మంది హిందువులు, ఒక క్రైస్తవుడు) లక్ష్యంగా చేసుకుని చంపారు. ముగ్గురు ఉగ్రవాదులు బాధితులను 'కల్మా' పఠించమని అడిగారు. వారు అలా చేయడంలో విఫలమవడంతో వారిని కాల్చి చంపారు. అంతే కాకుండా, బాధితులకు సున్తి జరగలేదని నిర్ధారించు కోవడానికి వారి ప్యాంటును కిందకు లాగమని కూడా ఉగ్రవాదులు ఆదేశించారు. ఈ రెండు 'రుజువులు' చేతిలో ఉండటంతో, వారు బాధితులను కాల్చి చంపారు. ముంబైలో దాడి చేసిన వ్యక్తి, నాసిక్ బీపీఓ అధికారులు చేసింది కూడా సరిగ్గా ఇదే – ముస్లిమేతరులను 'కల్మా' పఠించమని డిమాండ్ చేసి, ఆ తర్వాత వారిని వేధింపులకు, హింసకు గురిచేయడం.

బీపీఓ సీనియర్ మేనేజర్లు, ముంబై దాడి చేసిన వ్యక్తి, హరియాణాలోని అల్ ఫలా విశ్వవిద్యాలయంలో ఉగ్రవాద చర్యలకు సూత్రధారులుగా ఉన్నవారితో సహా వారిలాంటి అనేకమంది నేపథ్యాలు పరిశీలిస్తే, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తీవ్రవాద సంస్థల ప్రభావాల నుండి ఉన్నత విద్య కూడా ముస్లిం యువతను కాపాడలేదని, ఈ దురుద్దేశం ఎంత లోతుగా పాతుకుపోయిందో స్పష్టమవుతోంది. నవంబర్ 10, 2025న ఎర్రకోటసమీపంలో జరిగిన శక్తిమంతమైన పేలుడు అనంతరం, పాకిస్థాన్ కేంద్రంగా పనిచేస్తున్న జైష్-ఎ-మొహమ్మద్ (JEM) ఉగ్రవాద సంస్థతో సంబంధం ఉన్న ఒక టెర్రర్ మాడ్యూల్‌ను విశ్వవిద్యా లయంలో కనుగొని దర్యాప్తు అధికారులు దిగ్భ్రాంతికి గురయ్యారు. ఈ ఉగ్రవాద కుట్రలో ప్రమేయం – న్నందుకు డాక్టర్ ఉమర్ ఉన్ నబీ (అసిస్టెంట్ ప్రొఫెసర్), డాక్టర్ ముజమ్మిల్ షకీల్, డాక్టర్ షాహీన్ షహీద్ (జీవవీ మహిళా విభాగం భారత కమాండర్‌గా ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి), డాక్టర్ అదీల్ అహ్మద్ రథర్‌లను అరెస్టు చేశారు. దిగ్భ్రాంతికరంగా, ఆ వైద్యులు అద్దెకు ఉంటున్న ఒక ఇంట్లో తుపాకులతో పాటు, అమ్మోనియం నైట్రేట్‌తో సహా 2900 కిలోల ఐఈడీ తయారీ సామగ్రిని దర్యాప్తు అధికారులు కనుగొన్నారు. ఆ తర్వాత, ఆర్థిక అవకతవకలకు సంబంధించి విచారణ నిమిత్తం విశ్వవిద్యాలయ వ్యవస్థాపక చైర్మన్‌ను అదుపులోకి తీసుకున్నారు. సరైన తనిఖీలు, ఎన్ఓసీలు లేకుండా అధ్యాపకులను నియమించారు. జాతీయ వైద్య కమిషన్ నిందితులైన వైద్యులను వైద్య రిజిస్టర్ నుండి తొలగించింది. భారతీయ విశ్వవిద్యాలయాల సంఘం (అసోసి యేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సి టీస్) విశ్వ విద్యాలయ సభ్యత్వాన్ని నిలిపివేసింది. విశ్వ విద్యాలయ వైస్-ఛాన్సలర్ తమకు సంస్థాగత సంబంధం ఏమీ లేదని ఖండించారు. కానీ ఇంత మంది అధ్యాపక సభ్యులు ఇటువంటి ఉగ్రవాద కార్యకలాపాలలో ఎలా పాలుపంచుకున్నారు? క్యాంపస్‌లో, దాని చుట్టుపక్కల ఇంత భారీ పరిమా ణంలో పేలుడు పదార్థాలు నిల్వ ఉన్నాయనే విషయం విశ్వవిద్యాలయానికి ఎలా తెలియ కుండాపోయింది? అనేదానికి ఎటువంటి వివరణ లేదు.

ఉన్నత విద్యారంగంలో, ఐటీ రంగంలోని అగ్రశ్రేణి కార్పొరేట్ సంస్థలలో ఇటువంటి భయానక పరిస్థితులు తలెత్తుతున్నప్పుడు, ఇస్లామిక్ ఉగ్రవాద సంస్థలకు నియామక కేంద్రాలు కేవలం మదర్సాలే అని చెప్పడం తప్పు. సోషల్ మీడియా రాకతో, విషపూరిత ప్రచారం రెక్కలు విప్పింది. అనేక తీవ్రవాద బృందాలు యువతీయువకులను ముఖ్యంగా బాధితులుగా నటించడానికి ఇష్టపడే వారిని, తమ సొంత లోపాలకు హిందూ మెజారిటీని నిందించేవారిని ఆకర్షించడానికి సోషల్ మీడియా వేదికలను ఉపయోగిస్తున్నాయి. ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన ప్రజాస్వామ్య దేశంగా ఉన్నా, రాజ్యాంగం స్వేచ్ఛాయుత ఎంపికకు, లౌకిక సమాజానికి హామీ ఇస్తున్నా, భారతదేశం హిందూ మెజారిటీ దేశంగా ఉన్నంత కాలం తమకు మోక్షం లేదని ముల్లాలు యువతలో నమ్మేలా చేస్తున్నారు. అందువల్ల, వారు ప్రలోభాల ద్వారా హిందువులను బలవంతంగా మతం మార్చి, భారతదేశాన్ని 'గజ్వా-ఎ-హింద్'గా మార్చాలని నమ్మడం ప్రారంభిస్తారు.

మన రాజ్యాంగాన్ని కాపాడుకోవాలంటే, హిందూ మెజారిటీ ప్రజలు, అలాగే పార్లమెంటు, ఉన్నత న్యాయవ్యవస్థ, ఇతర జాతీయ సంస్థలు మేల్కొని గమనించాలి. దేశ విభజనకు, భయంకరమైన రక్తపాతానికి దారితీసిన 1940ల నాటి రాజకీయాలు పునరావృతం కావడాన్ని మనం ఎవ్వటికీ అనుమతించకూడదు.

ఎ. సూర్యప్రకాశ్
మాజీ చైర్మన్, ప్రసారభారతి



ఆర్ఎస్ఎస్ పదజాలం

రాజకీయ, వలసవాద పదజాలాల నేపథ్యంలో చూసినప్పుడు, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్(ఆర్ఎస్ఎస్) భాషా సంస్కృతి ప్రత్యేకమైనదిగా మాత్రమే కాకుండా, మార్గదర్శకమైనదిగా కూడా కనిపిస్తుంది. అది ఆధిపత్యం, అధికారం, విభజన, అధికార భాషను స్పృహతో విస్మరించి, దాని స్థానంలో వినయం, సేవ, ఐక్యత అనే పదజాలాన్ని ప్రవేశపెడుతుంది.

ఇతర సంస్థలు అధికారం లేదా ఆధిపత్యపు వాక్చాతుర్యంపై ఆధారపడవచ్చు. కానీ ఆర్ఎస్ఎస్ సేవ, ఐక్యతాభావపు పదజాలంపై ఆధారపడుతుంది. దాయిత్వ వంటి పదాలు నిజమైన బాధ్యత అంటే ఆధిపత్యం కాదని, సున్నితమైన సంరక్షణ అని మనకు గుర్తుచేస్తాయి. శాఖ, పరివార్, సంఘ్ వంటి పదాలు ఐక్యతను ప్రతిబింబిస్తాయి. భారతమాత, రాష్ట్ర వంటి పదాలు తరతరాలను ఒకే నాగరిక గుర్తింపుగా బంధిస్తాయి. ఈ భాషా సంస్కృతే ఆర్ఎస్ఎస్ లక్షలాది మందికి ఎందుకు స్ఫూర్తినిస్తూనే ఉందో వివరిస్తుంది. దాని పదజాలం ఒక చైతన్యాన్ని సృష్టిస్తుంది. అక్కడ అహం సేవలో, ఏకాంతం సామూహికత్వంలో కరిగిపోతుంది. జాతీయత రాజకీయాలకు అతీతంగా పవిత్రమైన స్థాయికి చేరుకుంటుంది. ఇది ఐక్యతా భావపు పదజాలం. నిజానికి ఆర్ఎస్ఎస్ విశిష్ట పదజాలం వినయం, సున్నితత్వం, సామూహికత్వం, జాతీయత, ఐక్యతాభావపు భాషా సంస్కృతిని ప్రతిబింబిస్తుంది.

ఆర్ఎస్ఎస్ పదజాల స్వభావంపై ప్రస్తుత సర్‌సంఘచాలక్ మోహన్ భాగవత్ వ్యాఖ్యానిస్తూ, "ఆర్ఎస్ఎస్ అధికార భాషను మాట్లాడదు. అది ఐక్యతా భావాన్ని పలికించే భాషను మాట్లాడుతుంది. సేవా, పరివార్, దాయిత్వ వంటి మా పదాలు అరువు తెచ్చుకున్నవి కావు. అవి మా సంస్కృతి నుండి ఉద్భవించి, మమ్మల్ని ఒకే కుటుంబంగా బంధిస్తాయి. సంఘ్‌లో, పదాలు కేవలం ముద్రలు కావు, అవి సజీవ ఆచరణలు. ఒక స్వయంసేవకుడిని కేవలం పేరుతోనే కాకుండా, అతని ప్రవర్తనతో కూడా పిలుస్తారు" అని అన్నారు.

ఆర్ఎస్ఎస్ పదజాలంలో ముఖ్యమైన పదాలు

1. స్వయంసేవక్: దీని అర్థం 'నిస్వార్థ స్వచ్ఛంద సేవకుడు'. అధికారిక అనుబంధాన్ని సూచించే "సభ్యుడు" అనే పదానికి భిన్నంగా, ప్రతిఫలం ఆశించకుండా సేవకు తనను తాను ఇష్టపూర్వకంగా అంకితం చేసుకునేవాడే స్వయంసేవక్. ఇందులో వినయం ఇమిడి ఉంది. ఎందుకంటే ఒక స్వయంసేవక్ సేవా కార్యానికి దగ్గరగా ఉంటాడు. సమాజానికి అతను అందించే సేవ ద్వారానే అతని గుర్తింపు నిర్వచిస్తారు. ఇందులో సమ్మిళితత్వం ఇమిడి ఉంది.

ఎవరైనా స్వయంసేవక్ కావచ్చు; కులం, మతం, లేదా సంపదతో సంబంధం లేదు. ఇది సామూహిక తను కూడా ప్రతిబింబిస్తుంది. ఎందుకంటే ప్రతి స్వయంసేవక్ తనను తాను ఒక పెద్ద ఉద్యమంలో భాగంగా భావిస్తాడు.

2. ప్రచారక్: భారతదేశపు గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని పూర్తికాలం ప్రచారం చేయడానికి అవివాహితుడిగా ఉండాలని నిర్ణయించుకున్న వ్యక్తి. అతను క్రమశిక్షణ, బ్రహ్మచర్యం, అంకితభావంతో కూడిన జీవితాన్ని గడుపుతూ, భారతీయ సాంస్కృతిక, జాతీయ వైభవం భావాలను వ్యాప్తి చేయడానికి ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశానికి వెళ్తాడు. ప్రచారక్ వినయానికి నిదర్శనం, ఎందుకంటే అతను సామాజిక సేవ కోసం వ్యక్తిగత సౌకర్యాలను త్యజిస్తాడు. ఈ పదం, దేశమంతటా ధర్మాన్ని వ్యాప్తి చేసిన సంచార సన్యాసులు, గురువుల ప్రాచీన భారతీయ సంప్రదాయాలను సూచిస్తుంది.

3. సర్‌సంఘచాలక్: సర్‌సంఘచాలక్ అనేది మొత్తం సంఘ్ అధివతిని నూచించడానికి ఉవయోగించే వదం. ''అధ్యక్షుడు'' లేదా "నాయకుడు" వంటి పదాల లాగా కాకుండా, సర్ సంఘచాలక్ అంటే అక్షరాలా సమూహాన్ని (సంఘ్) నడిపించేవాడు (చాలక్). ఇది అధికార భావాలను నివారిస్తుంది. సర్‌సంఘచాలక్ ఒక పాలకుడు కాదు, కానీ ఒక మార్గదర్శి, సామూహిక సంకల్పాన్ని నిర్దేశించే ఒక నావికుడు.

అతను కూడా వారిలో ఒకడు కాబట్టి ఈ పదం వినయాన్ని ప్రతిబింబిస్తుంది.

4. శాఖ: శాఖ (కొమ్మ) అనేది "యూనిట్" లేదా "సెల్" కాదు, అది ఒక కొమ్మ. ఇది పెరుగుదల, పాతుకుపోవడం, జీవానికి ప్రతీక. ఒకే కాండానికి అనుసంధానమైన కొమ్మలవలె, స్వయంసేవ కులు

ఒకచోట చేరి, శిక్షణ పొంది, బంధాన్ని ఏర్పరచుకునే ప్రదేశమే శాఖ. ప్రతి కొమ్మ మొత్తం చెట్టు అభివృద్ధికి దోహదపడుతుంది కాబట్టి, ఇది సమగ్రతను తెలియజేస్తుంది.

5. రాష్ట్ర: పాశ్చాత్య పరిభాషలో, రాష్ట్ర అనే పదం (నాగరికతాపరంగా) జాతిని సూచిస్తుంది. "జాతి రాజ్యం"కు భిన్నమైనది. రాష్ట్ర అనే పదం ఉమ్మడి సంస్కృతి, చరిత్ర, సామూహిక స్మృతిని కలిగి ఉంటుంది. ఈ పదం స్వయంసేవకులకు జాతీయత అనేది అధికారికమైనది కాదని, అది ఆధ్యాత్మిక మైనదని, ఒక వారసత్వమని, ఒక బాధ్యత అని గుర్తు చేస్తుంది.

6. సంఘటన్: ఐక్యత, కలసికట్టుగా ఉండటం నుండి ఉద్భవించిన సంఘటన్ అనే పదం వ్యక్తికి కాకుండా సామూహికతకు ప్రాధాన్యత ఇస్తుంది. RSS పరిభాషలో, సంఘటన్ అంటే సంకుచిత

జాతీయతకు సంకేతం

విభజనలకు అతీతంగా సమాజాన్ని ఒక సామరస్య పూర్ణమైన సంపూర్ణంగా అల్లడం.

7. బలిదాన్: బలిదాన్ బలవంతంగా లేదా విషాదభరితంగా ఉండదు–ధర్మం కోసం తమ ప్రాణాలను అర్పించిన భారత వీరుల స్ఫూర్తితో ఇది వైభవోపేతంగా ఉంటుంది. త్యాగమే అత్యున్నతమైన సేవ అని ఇది స్వయంసేవకులకు బోధిస్తుంది.

8. పరివార్: సంఘ్ తరచుగా తనను తాను ఒక పరివార్ (కుటుంబం)గా అభివర్ణించుకుంటుంది. ఇది లాంఛనాలను తగ్గించి, ఆత్మీయతను, భావోద్వేగ అనుబంధాన్ని సృష్టిస్తుంది. ఇది అందరినీ కలుపుకొని

పోయేలా చేస్తుంది, ఎందుకంటే ఒక కుటుంబంలో ఎవరూ వెనుకబడి ఉండరు. అంతేకాకుండా, సంఘంలోని ప్రతి స్వయంసేవకుడికి, ఒక కుటుంబ సభ్యుడిలాగే, నిర్దేశించిన పరిమితులలో తన అభిప్రాయాన్ని వినిపించే హక్కు ఉంటుంది.

9. దాయిత్వ: RSS పదజాలంలో దీనికున్న విశిష్టమైన అర్థం, స్థానం కారణంగా ఈ పదం ప్రత్యేక శ్రద్ధకు అర్హమైనది. దీని అర్థం బాధ్యత, విధి లేదా అప్పగించిన పాత్ర. పాశ్చాత్య భావనలైన "శక్తి" లేదా "అధికారం" వలె కాకుండా, దాయిత్వ అంటే ఆజ్ఞాపించడం కాదు. ఇది వినయంతో, సున్నితత్వంతో నిర్వర్తించాల్సిన ఒక పాత్రను అప్పగించడం. సంఘ్‌లో ఒకరు శక్తిని కలిగి ఉండరు; దాయిత్వను కలిగి ఉంటారు. ఒక కార్యకర్తకు (పనిచేసే వ్యక్తికి) అహం ప్రదర్శించడానికి కాదు, సేవ చేయడానికి ఒక పని కోసం దాయిత్వ ఇవ్వబడుతుంది. దాయిత్వ వినయాన్ని కలిగి ఉంటుంది, తనకు అప్పగించిన పనికి తాను యజమానిని కాదని (సంరక్షకుడిని మాత్రమేనని) ఇది కార్యకర్తకు గుర్తు చేస్తుంది. ఇది సున్నితత్వాన్ని కలిగి ఉంటుంది, ఎందుకంటే ఇది సామూహిక అవసరాలపై అవగాహనను కోరుతుంది. ఈ తత్వం ఉన్న వ్యక్తి తప్పక వినాలి, సహకరించాలి, సామరస్యం పాటించాలి. పదజాలంలోని ఈ సూక్ష్మమైన మార్పు నాయకత్వాన్ని ఆధిపత్య స్థానం నుండి సేవా స్థానానికి మారుస్తుంది. ఈ విధంగా, సామూహిక స్ఫూర్తిని పెంపొందించడానికి, అహాన్ని కరిగించడానికి ఆర్ఎస్ఎస్ భాషను ఎలా ఉపయోగిస్తుందో చెప్పడానికి 'దాయిత్వ' అనే పదం ఒక ప్రకాశవంతమైన ఉదాహరణగా నిలుస్తుంది.

తులనాత్మక దృక్పథం

ఏ భాషా తటస్థమైనది కాదు – అది దానిని సృష్టించే వ్యవస్థ ప్రపంచ దృక్పథాన్ని కలిగి ఉంటుంది. ఆర్ఎస్ఎస్ పదజాలం ఈ మట్టి నుండి, అంటే భారత్ నుండి ఉద్భవించింది. అయితే రాజకీయ, వలసవాద పదాలు తరచుగా అధికారం, నియంత్రణ, విభజన వ్యవస్థలలో భాగంగా ఉంటాయి. "పార్టీ" అంటే విభజన. సాధారణంగా ఒక పార్టీకి మరొక పార్టీకి మధ్య ఉండే విభజన. పార్టీల భాష విరోధపూరితమైనది, ఘర్షణపూరిత మైనది. సంఘ్ తనను తాను ఒక పార్టీగా కాకుండా స్వయంసేవకుల కుటుంబంగా చూసుకుంటుంది, ఇందులో ప్రతి ఒక్కరికీ సామూహిక జీవితంలో ఒక పాత్ర ఉంటుంది. "పార్టీ" విభజిస్తుంది, అనైక్యతను కలిగిస్తుంది. కానీ పరివార్ ఏకం చేస్తుంది, సుసంపన్నం చేస్తుంది.

వలసవాద వైరుధ్యం

వలసవాద పాలకులు భారతీయులను వర్ణించడానికి "ప్రజలు," "శాంతిభద్రతలు," "విశ్వాసం", "జనాభా లెక్కలు" వంటి పదాలను ప్రవేశపెట్టారు. ఈ పదాలు (ప్రజాస్వామ్యానికి మూలస్తంభాలైన) ప్రజలను పరిపాలన, నియంత్రణ వస్తువులుగా మార్చాయి. ఆర్ఎస్ఎస్ ఈ పదజాలాన్ని తిప్పికొట్టింది. "ప్రజలు" అనే పదానికి బదులుగా, స్వయంసేవకులు అని ఉపయోగించింది. "శాంతిభద్రతలు" అనే పదానికి బదులుగా, అది ధర్మం గురించి మాట్లాడింది. "విశ్వాసం" అనే పదానికి బదులుగా, అది శ్రద్ధను (భక్తిని) ప్రస్తావించింది. "జనాభా గణన వర్గాల"కు బదులుగా, అది 'పరివార్' , 'సంఘ్' అనే పదాలను ఉపయోగించింది. వలసవాద భాష అమానవీయం చేస్తే, ఆర్ఎస్ఎస్ భాష వ్యక్తులను మనుషులుగా గౌరవించి, వారి స్వీయ నిర్ణయాధికారాన్ని పునరుద్ధరించి, తిరిగి మానవీయం చేస్తుంది. ఆర్ఎస్ఎస్ పదజాలం ఈ సంస్కృతిలో లోతుగా పాతుకు పోయింది. విస్తారమైన సంస్కృతి, దేశీయ జాతీయాల వాడకం దానిని భారతీయ స్మృతితో ప్రతిధ్వనించేలా చేస్తుంది. రెండవది, ఇది భావోద్వేగభరితమైనది, ఎందుకంటే 'మాతృభూమి' లేదా 'బలిదాన్' వంటి పదాలు హృదయాన్ని కదిలిస్తాయి. మూడవది, ఇది అధికారిక వద్ధతులు లేనిది, సరళమైనది, ఆత్మీయమైనది, మానవతావాద మైనది; నీరసమైనది లేదా చట్టపరమైనది కాదు. నాలుగవది, ఇది వ్యక్తివాదం లేదా అహంభావం కంటే సామూహిక వాదానికి సంబంధించిన భాష. దీనిలోని పదాలు వ్యక్తులను కీర్తించకుండా, సామూహిక లక్ష్యంపై దృష్టి పెడతాయి.ఐదవది, ఇది ఆధ్యాత్మిక కోణాలకు సంబంధించిన పదజాలం, దేశభక్తిని ధర్మంతో అనుసంధానించి, సేవను పవిత్రంగా నిలుపుతుంది.

ఆర్ఎస్ఎస్ పదజాలం భాషా తత్వం

ఆర్ఎస్ఎస్ పదజాలం, భాషా తత్వం ఈ కింది అంశాలను నొక్కి చెబుతుంది:

1. అహం కన్నా వినయం: స్వయంసేవక్, దాయిత్వ వంటి పదాలు ఆత్మస్తుతిని నివారిస్తాయి.

2. వ్యక్తిత్వం కన్నా సామూహికత్వం: సంఘ్, శాఖ, పరివార్ వంటి పదాలు ఉమ్మడి గుర్తింపును నొక్కి చెబుతాయి.

3. ఆధ్యాత్మిక రాష్ట్రీయత: రాష్ట్ర, మాతృభూమి, భారత మాత వంటి పదాలు జాతీయతను ఒక పవిత్రమైన బంధంగా ఉన్నతీకరిస్తాయి.

4. సంప్రదాయాలతో కొనసాగింపు: సంస్కృతం నుండి ఉద్భవించిన పదాల వాడకం, ఆధునిక క్రియాశీలతను ప్రాచీన వారసత్వంతో ముడిపెట్టేలా చేస్తుంది.

రాజకీయ, వలసవాద పదజాలాల నేపథ్యంలో చూసినప్పుడు, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ భాషా సంస్కృతి ప్రత్యేకమైనదిగా మాత్రమే కాకుండా, మార్గదర్శకమైనదిగా కూడా కనిపిస్తుంది. అది ఆధిపత్యం, అధికారం, విభజనలను నివారించి, దాని స్థానంలో వినయం, సేవ, ఐక్యత అనే పదజాలాన్ని ఉపయోగిస్తుంది. రాజకీయాలు నాయకులు, సభ్యుల గురించి మాట్లాడితే, సంఘ్ స్వయంసేవకులు బాధ్యత గురించి మాట్లాడుతారు. వలస పాలకులు ప్రజలను చూస్తే, సంఘ్ పరివార్‌ను చూసింది. ఆర్ఎస్ఎస్ పదజాలం కేవలం భావప్రసార సాధనం మాత్రమే కాదు, లక్షలాది మందిని ఐక్యత, జాతీయ పునరుజ్జీవనం అనే సామూహిక దార్శనికత వైపు నడిపించే ఒక నైతిక దిక్సూచి కూడా.

ప్రొఫెసర్ సురేష్ కుమార్ అగర్వాల్
(ఆర్గనైజర్ నుంచి)

అమెరికా నిధులతో మతమార్పిళ్లు ..

భారతదేశంలో మతమార్పిడుల కోసం విదేశీ నిధులు వస్తున్నాయని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) పక్కాగా ధ్రువీకరించింది. అక్రమంగా మతమార్పిళ్లు చేస్తూ అమెరికాతో ప్రత్యక్ష సంబంధాలున్న క్రైస్తవ మిషనరీ ముఠా అక్రమ కార్యకలాపాలను ఈడీ ఛేదించింది. అంతేకాకుండా ఛత్తీస్‌గఢ్‌లోని నక్సల్ ప్రభావిత ప్రాంతాలలో మత మార్పిడులను సులభతరం చేయడానికి ఈ నిధులను అక్కడికి మళ్లించారని కూడా ఈడీ కనిపెట్టింది. అమెరికాకు చెందిన మిషనరీ సంస్థ "ది తిమోతి ఇనిషియేటివ్" (TTI)తో సంబంధం పెట్టుకున్న భారత్‌లోని మిషనరీలు దేశవ్యాప్తంగా సుమారు 95 కోట్ల రూపాయల లావాదేవీలు జరిపినట్లు ఈడీ ఓ ప్రకటనలో పేర్కొంది. ఈ మొత్తం 95 కోట్లలో 6.5 కోట్లు ఛత్తీస్‌గఢ్‌లోని ధమ్తరి, బస్తర్ ప్రాంతాలకు పంపించారని కూడా తేల్చింది.

విదేశీ బ్యాంకు డెబిట్ కార్డులను ఉపయోగించి కూడా భారతదేశంలో పదేపదే నగదును విత్‌డ్రా చేస్తున్నట్లు కూడా ఈ దర్యాప్తులో వెల్లడైంది. ఈ నిధులపై దర్యాప్తు చేస్తున్న సమయంలో ఈడీ పలు రాష్ట్రాల్లో సోదాలు నిర్వహించింది. ఈ సమయంలోనే అమెరికా హస్తముందని బయటపడింది. ఈ ఆపరేషన్ సమయంలో, బెంగళూరు అంతర్జాతీయ విమానాశ్రయం వద్ద 'మికా మార్క్' అనే వ్యక్తిని అధికారులు అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుండి 25 విదేశీ డెబిట్ కార్డులు, రూ.40 లక్షల నగదును అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

అమెరికాకు చెందిన 'Truist Bank' డెబిట్ కార్డులను భారతదేశానికి తీసుకువచ్చి, వాటిని ఉపయోగించి ATMల ద్వారా నిరంతరాయంగా నగదును తీసేవారని కూడా ఈడీ తన పత్రికా ప్రకటనలో పేర్కొంది. గత కొన్నేళ్లుగా, ఛత్తీస్‌గఢ్‌లోని వామపక్ష తీవ్రవాద ప్రభావిత ప్రాంతాలలో ఈ కార్డులను ఉపయోగించి భారీ మొత్తంలో నగదును "అసాధారణ", "సందేహాస్పద" రీతిలో విత్‌డ్రా చేశారని కూడా పేర్కొంది. ఈ నిధులు, క్రైస్తవ మత ప్రచారం, విస్తరణ కార్యకలాపాలలో నిమగ్నమై ఉన్న 'The Timothy Initiative' అనే మిషనరీ సంస్థతో ముడిపడి ఉన్నాయని కూడా ఈడీ ప్రకటించింది. ఆ సంస్థ, విదేశీ విరాళాల నియంత్రణ చట్టం (FCRA) కింద నమోదు కానప్పటికీ, భారతదేశంలోని తన ఖర్చుల కోసం ఈ నిధులను వినియోగించుకుందని ఈడీ తెలిపింది. అంతేకాకుండా ఈ నిధులు ఇంకా ఏయే అవసరాలకు ఉపయోగించారో కూడా వెలికి తీసే పనిలో ఈడీ నిమగ్నమైంది.

ఈడీ దర్యాప్తును కాస్త పక్కన పెడితే, బస్తర్ పూర్తిగా నక్సల్స్ ఉండే ఏరియా (ఆపరేషన్ కగార్‌తో ఇప్పుడు నక్సల్స్ రహితంగా మారింది)కాగా, ధమ్తరి పాక్షికంగా నక్సల్స్‌కి పట్టున్న ప్రాంతం. చాలా సంవత్సరాల వరకు ఇక్కడ రహదారులు, విద్యుత్ సౌకర్యాలు కూడా వుండేవి కావు. కానీ.. అక్కడ చర్చిలు వెలిశాయి, పాస్టర్లు కుప్పలు తెప్పలుగా వచ్చిపడ్డారు. మావోయిస్టుల హింసతో అట్టుడికిపోయే ఈ ప్రాంతాల్లో అక్కడి స్థానికులు వెళ్లడానికి కూడా కాస్త జంకేవారు. కానీ.. క్రైస్తవ మిషనరీలు మాత్రం అక్కడికి ఎలా వెళ్లగలిగాయి? నిర్భయంగా ఎలా సంచరించేవారు? ఎవరి ఇళ్లల్లో ఉండేవారు? మావోలు వారికి సహకరించేవారా? అన్న ప్రశ్నలు సహజంగానే తలెత్తుతాయి. అలాగే క్రైస్తవ మిషనరీలకు, మావోలకు మధ్య ఆర్థిక లావాదేవీలు ఏమైనా సాగేవా? అన్న అనుమానాలు కూడా వస్తుంటాయి.

657 అపురూప

సుమారు 14 మిలియన్ డాలర్ల విలువైన 657 పురాతన కళాఖండాలను అమెరికా ప్రభుత్వం భారతదేశానికి తిరిగి స్వాధీనం చేసింది. ఈ చారిత్రక ప్రక్రియను న్యూయార్క్‌లోని మాన్‌హటన్ డిస్ట్రిక్ట్ అటార్నీ కార్యాలయం పూర్తి చేసింది. దశాబ్దాల క్రితం భారతదేశంలోని వివిధ దేవాలయాలు, పురావస్తు ప్రదేశాల నుండి అక్రమంగా తరలించిన ఈ అమూల్యమైన సంపదను అమెరికా దర్యాప్తు సంస్థలు వెలికితీశాయి. ప్రపంచానికి ఆధ్యాత్మిక గురువుగా వెలుగొందుతున్న భారత దేశం ఒడిలోని అపురూప శిల్పాలను అంతర్జాతీయ స్మగ్లింగ్ ముఠా నాయకుడు సుభాష్ కపూర్ నెట్‌వర్క్ ద్వారా అమెరికాకు తరలించినట్లు తెలుస్తోంది. దావూద్ ఇబ్రహీంకు చెందిన డి-కంపెనీ విదేశాల్లో నిర్వహించే డ్రగ్ ఆపరేషన్లకు డోలానే ప్రధాన సూత్రధారి.

మెఫెడ్రోన్ (మ్యావ్ మ్యావ్ డ్రగ్) కీలక సరఫరాదారు అయిన డోలాను 'ఆపరేషన్ గ్లోబల్-హంట్'లో భాగంగా అంతర్జాతీయ, భారత నిఘా సంస్థల సమన్వయంతో టర్కీలో జియో లొకేట్ చేసి అక్కడ అదుపులోకి తీసుకున్నారు. ఆసియా, దక్షిణ అమెరికా ఉత్పత్తిదారులను యూరోపియన్ మార్కెట్లకు అనుసంధానించే బాల్కన్ మార్గంలో కీలకమైన టర్కీ

దావూద్ ఇబ్రహీం అనుచరుడు పట్టివేత

అంతర్జాతీయ స్మగ్లర్ దావూద్ ఇబ్రహీమ్ అనుచరుడు సలీమ్ డోలా (59)ను డ్రగ్స్ కేసులో గత ఏప్రిల్ నెలలో టర్కీలో అరెస్ట్ చేసి భారత్‌కు తరలించారు. దీంతో ప్రపంచ అండర్‌వరల్డ్ డ్రగ్ మాఫియాకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. భారత్‌లో మాదకద్రవ్యాల స్మగ్లింగ్ కేసులో కీలక సూత్రధారిగా ఉన్న సలీమ్ డోలా టర్కీలోని ఇస్తాంబుల్‌లో అరెస్టయ్యాడు. అతడిని భారత్‌కు అప్పగించడంతో అధికారులు ఢిల్లీకి తీసుకొచ్చారు. డోలా కనుసన్నల్లో ఏడాదికి రూ.5 వేల కోట్ల డ్రగ్స్ వ్యాపారం సాగుతోందనే అంచనాలు ఉన్నాయి. కొన్ని నెలల క్రితం డోలా నెట్‌వర్క్‌కు చెందిన సలీమ్ సోహైల్ షేక్ అనే డీలర్ దుబాయ్‌లో దొరికాడు. అతడిని భారత్‌కు అప్పగించిన తర్వాత ఈ డ్రగ్ నెట్‌వర్క్ తీగ లాగితే గత ఏడాది జూన్‌లో సలీమ్ డోలా కుమారుడు తాహెర్ పట్టుకున్నారు. తాహెర్‌ను కూడా యూఏఈ నుంచి భారత్‌కు తీసుకొచ్చి విచారించారు. ఈ క్రమంలోనే సలీమ్ డోలా ఆచూకీ లభించినట్లు

కళాఖండాలు స్వదేశానికి...

దర్యాప్తులో తేలింది. సుభాష్ కపూర్‌పై సాగుతున్న సుదీర్ఘ దర్యాప్తులో భాగంగా అమెరికా హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ ఇన్వెస్టిగేషన్స్, భారతీయ దర్యాప్తు సంస్థలు సమన్వయంతో పనిచేసి ఈ చిరస్మరణీయ ఘటనకు మార్గం సుగమం చేశాయి.

భారతదేశానికి తిరిగి వచ్చిన ఈ కళాఖండాల్లో క్రీస్తుపూర్వం నుండి 19వ శతాబ్దం వరకు భారతీయ కళా వైభవాన్ని ప్రపంచానికి చాటిచెప్పే అరుదైన కళాఖండాలు ఉన్నాయి. వీటిలో 8వ శతాబ్దానికి చెందిన సుమారు 2 మిలియన్ డాలర్ల విలువైన కాంస్య అవలోకితేశ్వర విగ్రహం అత్యంత ప్రధానమైనది. దీనిని 1982లో ఛత్తీస్‌గఢ్‌లోని ఒక మ్యూజియం నుండి దొంగిలించారు. అలాగే 7.5 మిలియన్ డాలర్ల విలువైన ఎర్ర ఇసుకరాతి బుద్ధుడి విగ్రహం, మధ్యప్రదేశ్ ఆలయం నుండి దొంగిలించబడిన నృత్య గణపతి విగ్రహం వంటివి ఈ సేకరణలో ముఖ్యమైనవి.

అద్భుతమైన శిల్పకళకు నిలయమైన భారత్ గొప్పతనాన్ని ఈ వస్తువులు ప్రతిబింబిస్తున్నాయి. ఈ వస్తువులను అమెరికాలోని ప్రధాన ప్రైవేట్ మ్యూజియంలు, గ్యాలరీల నుండి స్వాధీనం చేసుకున్నారు.

భారత అంకితభావాన్ని ప్రశంసించిన అమెరికా...

మాన్‌హట్టన్ డిస్ట్రిక్ట్ అటార్నీ ఆల్విన్ ఎల్. బ్రాగ్ జూనియర్ ఈ అప్పగింత కార్యక్రమం సందర్భంగా మాట్లాడుతూ, దొంగిలించబడిన సాంస్కృతిక వారసత్వాన్ని తిరిగి వారి స్వదేశానికి చేర్చడం తమ బాధ్యత అని పేర్కొన్నారు. భారత ప్రభుత్వం తన వారసత్వ సంపదపై చూపిస్తున్న అంకితభావాన్ని అమెరికా ప్రశంసించింది. గడిచిన కొన్నేళ్లుగా భారత ప్రభుత్వం విదేశాల్లో ఉన్న ప్రాచీన విగ్రహాలను తిరిగి దేశానికి తీసుకురావడంలో ప్రపంచ దేశాల ముందు తిరుగులేని దౌత్య విజయం సాధించింది. ఈ క్రమంలోనే అమెరికా తాజాగా మూడు విడతల్లో ఈ 657 వస్తువులను అప్పగించింది. వీటిలో మెజారిటీ వస్తువులను నవంబర్ 2024లో అప్పగించగా, మిగిలిన వాటిని దశలవారీగా 2026 నాటికి పూర్తి స్థాయిలో అందించారు.

భారత్, అమెరికాల మధ్య కొనసాగుతున్న బలమైన దౌత్య సంబంధాలు, సాంస్కృతిక సహకారానికి ఈ అప్పగింత ఒక నిదర్శనంగా నిలుస్తుంది. దొంగిలించబడిన మరిన్ని వస్తువులను గుర్తించి వెలికితీసేందుకు ఇరు దేశాల దర్యాప్తు సంస్థలు ఇప్పటికీ కలిసి పనిచేస్తున్నాయి. ఈ పురాతన సంపద తిరిగి రావడం ద్వారా భారతీయ చరిత్ర, శిల్పకళా వైభవం, వారసత్వ సంపద మళ్ళీ స్వస్థలానికి చేరుకొని భారత గడ్డకు కొత్త శోభను ఇచ్చాయి.

చట్ట వ్యతిరేక సంస్థగా "దారుల్ ఉలూమ్ జామియా సిరాజ్ ఉల్ ఉలూమ్"..

కాశ్మీర్‌లోని షోఫియాన్‌లో ఉన్న "దారుల్ ఉలూమ్ జామియా సిరాజ్ ఉల్ ఉలూమ్" సంస్థను కాశ్మీర్ ప్రభుత్వం చట్ట వ్యతిరేక సంస్థ"గా ప్రకటించింది. చట్ట విరుద్ధ కార్యకలాపాల (నివారణ) చట్టం సెక్షన్ 8(1) కింద జమ్మూ కాశ్మీర్ ప్రభుత్వం ఓ ప్రకటన విడుదల చేసింది. "దారుల్ ఉలూమ్ జామియా సిరాజ్ ఉల్ ఉలూమ్" దక్షిణ కాశ్మీర్‌లోనే అతిపెద్ద మదర్సాగా పరిగణిస్తారు. ఈ చట్ట విరుద్ధ సంస్థ సుమారు 15 ఎకరాల విస్తీర్ణంలో ఉంది. ఇందులో 5 ఎకరాల్లో పండ్ల తోట కూడా వుంది. సుమారు 500 మంది విద్యార్థులు ఇక్కడ విద్యనభ్యసిస్తున్నారు. షోపియన్ SSP సమర్పించిన నివేదిక, అందుబాటులోని ఆధారాల మేరకు దీనిని చట్ట వ్యతిరేక సంస్థగా ప్రకటిస్తున్నామని కాశ్మీర్ డివిజనల్ కమిషనర్ అన్షుల్ గార్గ్ ప్రకటించారు. అలాగే మదర్సాను సీల్ చేసి, ఆస్తులను జప్తు చేసే ప్రక్రియను కూడా ప్రారంభిస్తున్నామని పోలీసులు ప్రకటించారు. అలాగే ఇక్కడి విద్యార్థులను సమీపంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చేరుస్తామని ప్రకటించారు. పాతికేళ్ల కిందట ప్రారంభమైన జామియా సిరాజుల్ ఉలూమ్‌ను జమాత్ ఎ ఇస్లామీ స్థాపించింది. ఈ సంస్థను కేంద్ర ప్రభుత్వం 2019 ఫిబ్రవరి 28న నిషేధించింది. పరిపాలన వర్గాల ప్రకారం, జమాత్-ఎ-ఇస్లామీతో అనుబంధం కలిగిన వ్యక్తులే మదరసాలోని అన్ని కీలక పదవులను నిర్వహిస్తున్నారు. ఉలూమ్ పూర్తిగా జమాత్-ఎ-ఇస్లామీ నియంత్రణలోనే పనిచేస్తోంది. అయితే.. ఇది విద్యను బోధించే కేంద్రంగా ఉన్నప్పటికీ లోపల మాత్రం ఇస్లామిక్ ఉగ్రవాద భావజాలాన్ని ప్రోత్సహిస్తూ ఉంటారని పలువురు పేర్కొంటున్నారు. ఇక్కడి పూర్వ విద్యార్థులు చాలామంది ఇస్లామిక్ ఉగ్రవాద సంస్థల్లో చేరారు. అంతేకాకుండా వేర్పాటువాద కార్యకలాపాలలో కూడా పాలుపంచుకుంటున్నారని తేలింది. ★

బల్గేరియాల దేశాలలోని దావూద్ ఇబ్రహీం డ్రగ్స్ నెట్‌వర్క్‌కు డోలా అరెస్టు ఒక పెద్ద దెబ్బ.

పలు రాష్ట్రాల్లోని మ్యావ్ మ్యావ్ ల్యాబ్స్‌పై జరిగిన దర్యాప్తులో డోలా పేరు వెలుగులోకి వచ్చిన తర్వాత, రెండేళ్ల కిందట భారత్ డోలాపై ఉచ్చు బిగించడం ప్రారంభించింది. 2024 మార్చిలో, భారత్ విజ్ఞప్తి మేరకు ఇంటర్‌పోల్ అతనిపై రెడ్ నోటీసు జారీ చేసింది. సీబీఐ సమన్వయంతో యూఏఈ నుంచి దేశ బహిష్కరణ/అప్పగింత తర్వాత, డోలా కొడుకు తాహిల్ డోలా, ఇతర సహచరులను ముంబై పోలీసులు అరెస్టు చేయడంతో ఈ కేసులో గతేడాది మొదటి పురోగతి లభించింది. ఆ తర్వాత ఏజెన్సీలు డోలా ఆచూకీ కనుక్కోవడానికి తమ ప్రయత్నాలను ముమ్మరం చేశాయి. అతనికి యూఏఈ పాస్‌పోర్ట్ ఉండటంతో భారత ఏజెన్సీలకు డోలా మరింత సులభంగా అందుబాటులోకి వచ్చాడు. ఏప్రిల్ ప్రారంభంలో ఇస్తాంబుల్‌లోని బేలిక్‌దుజు జిల్లాలో డోలా ఒక నకిలీ గుర్తింపుతో నివసిస్తూ, కార్యకలాపాలు నడుపుతున్న ఒక ఫ్లాట్‌ను ఏజెన్సీలు గుర్తించాయి.

భారతదేశంలో పలు మాదకద్రవ్యాల అక్రమ రవాణా కేసుల్లో నిందితుడైన డోలా ముంబైలోని డోంగ్రీ నివాసి. 2018 నుంచి ఇతను పరారీలో ఉన్నవారి జాబితాలో ఉన్నాడు.

కథ

శ్రీ రఘూన్సీని తన బైక్‌మీద ఎక్కించుకొని ఒకడూ, తన బండిమీద రెండోవాడూ–ఆ ఇద్దరు పెద్దలూ నాంపల్లి షి–టీమ్ పోలీసుస్టేషన్‌కొచ్చారు.

శ్రీరఘూన్సీ గబగబా లోపలికొచ్చి, "యస్ఐగారూ వాడు నన్ను చంపాలని ప్రయత్నించి, చిన్న కత్తితో నా చెయ్యికోసి, ఈ పెద్దవాళ్లు రాగానే పారిపోయాడు – వాణ్ణి మీరు అరెస్టు చెయ్యాలి" అంది.

ఆ ఇద్దరు పెద్దవాళ్లూ యస్ఐతో "యస్ ఐ మేడమ్, మేం సెక్రటేరియట్‌లో ఉద్యోగులం. ఆదివారం గదా అని వాకింగ్‌కు ఈ పబ్లిక్‌గార్డెన్స్ కొచ్చాం. ఈ అమ్మాయి "రక్షించండి, రక్షించండి, వీడు నన్ను చంపుతున్నాడు.... పారి పోతున్నాడు... ప్లీజ్ పోలీస్‌స్టేషన్‌ను నన్ను తీసుకెళ్లండి!" అని అరుస్తుంటే చూసి తీసుకొచ్చాం. ఈమె విషయం

మాకు ఏమీ తెలీదు– ఇవ్విగో మా నెంబర్లు. మీరు పిలిస్తే వస్తాం, మాకు వన్లున్నాయి'' అని వెళ్లిపోయారు.

ఆ షి–టీమ్ ఎస్, శ్రీ రఘూన్సీని విషయం వివరంగా చెప్పమంది. ప్రశ్నలడిగింది. శ్రీరఘూన్సీ ఇల్లా చెప్పింది :

"నా పేరు శ్రీరఘూన్సీ. నేను నాంపల్లిలో కాలేజీలో ఇంటర్ చదువుతున్నాను. నాకున్న కొద్దిమంది స్నేహితులూ గొప్పగా చదువుకోవాలని తాపత్రయం పడేవారే. వీడెవడో నాకు తెలీదు. నేను ఈ ఏడాది ఫస్టియర్‌లో చేరాక అప్పుడప్పుడు కాలేజీ బయట తచ్చాడుతుండటం చూసాను. నేను పట్టించుకోలేదు. కానీ ఒక పది రోజుల బట్టే నేను కాలేజీ బయటకొచ్చి నా సైకిలు ఎక్కగానే వీడు వచ్చి 'హాయ్' అంటున్నాడు. అట్లా నాలుగైదుసార్లయింది. నేను పట్టించుకోలేదు.

ఇవ్వాళ ఆదివారం కదాని బషీర్‌బాగ్‌లో ఉన్న మా క్లాస్‌మేట్ ఫ్రెండ్ దుర్గ ఇంటికి వచ్చాను. భోజనాలయ్యాక మేమిద్దరం ఆటోలో పబ్లిక్ గార్డెన్స్‌కు వచ్చి కూర్చుని మా సిలబస్‌ల గురించి, ఇంటర్ తర్వాత ఏం చదివి యు.పి.ఎస్.సి. ఎల్లా రాయాలి అన్న విషయం మాట్లాడుకున్నాం. దుర్గ వెళ్లిపోయింది. నేను కూడా వెళ్లబోతున్నాను. హఠాత్తుగా తన బండిమీద వీడు నా పక్కకొచ్చాడు. "లోపలికి రండి, మాట్లాడుకుందాం" అన్నాడు.

"మీరెవరు? మీతో నాకు మాటలేంటి?... మా అమ్మతో మాట్లాడండి, నెంబరిస్తాను" అన్నాను.

"అబ్బెబ్బే, అంత విషయం ఏం లేదండి. ఊరికే, హాబీస్ గురించి మాట్లాడుకుందాం...మీ హాబీ ఏమిటి?" అన్నాడు. ఇంకా, "నేను పూలదండలు గుచ్చగలను. వినాయక చవితికి గజమాలలు నా హైలైట్" అన్నాడు.

వాడిని "మీరు ఏం చదివారు?" అనడిగాను.

"బిటెక్. మా నాన్న లెక్చరర్ తెలుసా!" అన్నాడు. అయిష్టంగా నేను వాడితో నడిచాను. వెదురు గుబురు వెనకాల కెళ్లాం. అతను, నీ హాబీ ఏమిటి?" అన్నాడు. నాకు చిరాకనిపించింది నేను మాట్లాడలేదు. అతను నాకు దగ్గరగా వచ్చాడు. నా చెంప మీద చెయ్యి వేస్తూ అన్నాడు, "నీ మొహం చాలా బ్రైట్‌గా ఉంటుంది. అసలు నువ్వు చాలా అందగత్తెవి తెలుసా?... జస్ట్ చిన్న కిస్!"– ఇలా అంటూ నా మొహం పట్టుకుని నన్ను ముద్దుపెట్టుకోబోయాడు– నేను విదుల్చుకున్నాను. దూరంగా జరిగాను.

"డోంట్ టచ్ మి, యూ ఫూల్!" అని కోపంగా అన్నాను. అతని మొహంలో మార్పు వచ్చింది. కళ్లు ఎర్రబడ్డాయి. అటూ ఇటూ చూసాడు.

"అందగత్తెవని చెబితే ఇంత పొగరే నీకు!" అంటూ నా రెండు భుజాలు పట్టుకుని పక్కకు తిప్పి కింద పడెయ్యబోయాడు. నేను తమాయించుకున్నాను. అతని చెయ్యి పట్టుకుని బలంగా మెలి తిప్పాను. అతను గిరుక్కున వెనక్కి తిరిగాడు. నేను

నా మోకాలితో అతని వీపుమీద గట్టిపోటు పొడిచాను. అతను కింద పడిపోయాడు. తక్షణం నేను అతని మోకాళ్లమీద బలంగా తొక్కాను. వెంటనే అతని మోచేతుల మీద తొక్కాను. మళ్లీ కాళ్లమీదా, కడుపుమీదా, పొత్తి కడుపుమీదా కసాకసా తొక్కాను. ఇప్పటికి అతని సత్తువ సన్నగిల్లింది. మొహం మాత్రం చురుగ్గా ఉంది. నా రెండు కాళ్లతోటి మట్టిని తొక్కినట్టు అతని మొహం మీద ఎడాపెడా తొక్కాను.

అతను అతి కష్టంమీద పక్కకు తిరిగి కుడిచేత్తో పాంటు బాక్ పాకెట్‌లో పోచ్, అంటే మళ్లీ చిన్న పాకెట్, లోంచి ఆరంగుళాల కత్తి తీసాడు.

ఇది నాకు తెలుసు. ఫేస్‌బుక్‌లో వాట్సప్‌ల్లో చూస్తున్నవే. కనక నేను కూడా నా బాక్ పోచ్‌లోంచి నాలుగంగుళాల స్విస్ ఆర్మీ ఫోల్డబుల్ కత్తి తీసాను. వాడు పైకి లేవాలని అటూ ఇటూ తీవ్రంగా కదుల్తుండగా వాడి డొక్కలో కస్‌కస్‌మని కత్తితో రెండు పోట్లు పొడిచాను. వాడి చొక్కా చిరిగింది. లోపలి విషయం తెలీదు.

అలా పొడుస్తూనే నేను "రక్షించండి, రక్షించండి, నన్ను పొడుస్తున్నాడు, చంపేస్తున్నాడు, బాబోయ్, బాబోయ్!" అని గట్టిగా అరిచాను. వెదురు పొదల అవతల వాకింగ్ చేస్తున్న ఇద్దరు – ఇప్పుడు నన్ను తీసుకొచ్చినవాళ్లే– చటుక్కున మావైపు దూకారు.

నేను ఆగాను. వాడు చేతిలో కత్తితో పైకి లేచాడు. నేను నా స్విస్ నైఫ్‌ను నా పోచ్‌లో పెట్టుకుని ఈ ఇద్దరి పక్కకే పరుగెత్తాను.

ఆ లేచినవాడు ఈ ఇద్దర్నీ చూసాడు. గబగబా నా మీదికొచ్చేసి వాడి కత్తితో నన్ను పొడిచాడు. ఇదిగో ఈ ఎడమచేతి మీది ఈ అంగుళం గాటు చూడండి.

ఇంకా రక్తం కారుతోంది మేడమ్!....

వాడు తన కత్తిని దాచేసుకుని కుంటుకుంటూ దూరంగా ఉన్నవాడి స్కూటర్ వైపు వెళ్లాడు. నేను చూసాను. అదొక డొక్కు స్కూటరు.

నేను "వీడు టెర్రరిస్టు. పట్టుకోండి సార్, పట్టుకోండి" అంటూ వాళ్లని లాక్కుంటూ వెళ్లాను. కానీ వాడు పారిపోయాడు.

వీళ్లు నన్ను తీసుకొచ్చి, మీ దగ్గర దింపారు. అదండీ మేడమ్"

ఆ షీ టీమ్ ఎస్ఐ అంది "నీ వయస్సెంత?"

"పదిహేను మేడమ్."

"నువ్వు ఏ క్లాసు?"

"నాంపల్లి కాలేజిలో ఇంటర్ ఫస్టియర్. సబ్జెక్ట్ కామర్స్".

"నీకు, వాడి మోకాళ్లమీదా మోచేతుల మీదా తొక్కి – ఇనాక్టివ్, అదే, చలనం లేకుండా చెయ్యాలని, నీకెల్లా తెలుసు?"

"హైస్కూల్లో మా టెన్త్ టీచర్ మా క్లాసులో అందరు ఆడపిల్లలికీ నేర్పారు మాడమ్.... అసలావిడ సేవికా సమితిలో 'ఛురిక' అంటే, చిన్నకత్తి, 'నియుద్ధ'

అంటే బ్లాక్‌బెల్ట్, వగరాలు నేర్చుకున్నారట. కనుక మాకు కూడా నేర్పారు. ప్రతి ఆదివారమూ నేనూ సేవికాసమితికి వెళ్లి అవ్వి నేర్చుకునేదాన్ని.

"గుడ్. బాగుంది. సేవికా సమితి చాలా మంచి సంస్కారాలు నేర్పే సంస్థ. సరే... మరి వాడి పేరు, ఊరూ, వివరాలు మాకు తెలియకపోతే మేమేం చెయ్యగలం!"

శ్రీఝాన్సీ చటుక్కున తన పాంటు జేబులోంచి తన ఫోను తీసి, 'నేను వాడి డొక్కు స్కూటర్ నెంబరు ఫోటో తీసాను మేడమ్. చూడండి! వాడి పేరు మాత్రం రవి అని మొదటే చెప్పాడు.'అంది,

ఎస్ఐ ఆ ఫోనులో ఆ స్కూటరు నెంబరు చూసింది. ఆమె కళ్లు మెరిసాయి. కానిస్టేబుల్‌తో అంది, "రోజా, ఆర్‌టీవోకు కలిపి ఈ నెంబర్ చెప్పి వివరాలు నోట్ చెయ్యి!"

అయిదు నిమిషాల తర్వాత ఆ ఆర్‌టివో ఆఫ్‌ను చెప్పిన వివరాలు చూసి యస్ఐ అది "సరే నమ్మాయ్, రేపు నీకు ఫోను చేస్తాను, రా".

* * *

మర్నాడు ఉదయం పదికి ఎస్ఐ ఫోను అందుకొని శ్రీ ఝాన్సీ పోలీస్టేషను కెళ్లింది.

ఎస్ఐకి ఎదురుగా ఇద్దరు మహిళా కానిస్టేబిళ్ల మధ్య రవి నుంచొని ఉన్నాడు.

యస్ఐ, శ్రీ ఝాన్సీని కూర్చోమంది. రవితో, "ఈ అమ్మాయి నీకు తెలుసా?"

రవి చూసారు. అన్నాడు, "తెలీదు, మాలూమ్‌నై".

"నిన్న ఈ అమ్మాయిని పబ్లిక్ గార్డెన్స్‌లో బలవంతంగా ముద్దుపెట్టుకున్నావుట. నిజమేనా?"

"నై, నై"

"ఈ అమ్మాయి ముద్దు వద్దంటే చంపుతానని నీ కత్తి తీసావట. ఆ కత్తితో పొడిచావట... అమ్మాయ్, చూపించమ్మా".

శ్రీఝాన్సీ తన చెయ్యి చాపి రక్తం గడ్డకట్టిన కత్తిగాటు చూపించింది.

రవి, "నై, నై, నా దగ్గర కత్తే లేదు" అన్నాడు.

ఎస్, లోపల కూర్చునున్న కిందటి రోజు ఇద్దరు పెద్దల్ని పిలిచింది. వాళ్లని అడిగింది, "సార్, నిన్న ఇతని చేతిలో మీరు ఏం చూసారు?"

"ఆరంగుళాల కత్తి, అదే మేం మీకు రాసి కూడా ఇచ్చాం కదా!".వాళ్లన్నారు,

ఎస్ఐ రవితో అంది, "చెప్పు, నీ దగ్గర కత్తే లేదా?"

రవి అన్నాడు, "ఉంది. కానీ ఆ గాటు నా కత్తిది కాదు".

"కత్తి లేదన్నావ్! ఉందన్నమాట. పుండాకోర్!.... అంటే, ఈమెను చంపాలనుకోవటం ఖాయమే కదా!"

రవి మాట్లాడలేదు.

"అమ్మాయి నీకు ఒప్పుకొని ఉంటే ఈమెని పెళ్లిలోకి దింపేవాడివి. అక్కడి నుంచీ, ఆమెని టెర్రరిస్టుగా మార్చటమో, బాంబుల తయారీకి పంపటమో లేదా దుబాయ్‌కి అమ్మేయటమో చేసేవాడివి. ఒప్పుకోలేదు కనక, చంపటానికి ప్రయత్నించావు..... అవునా?"యస్ఐ అడిగింది,

కోపంగా రవి అన్నాడు, "అబద్ధం, అబద్ధం. నేను ఆమెను పెళ్లి చేసుకోవాలనుకున్నాను."

కోపంగా యస్ అంది, "పెళ్లికి కత్తెందుకు రా బాడ్‌ఖవ్! వెళ్లి వాళ్ల అమ్మనీ నాన్ననీ అడక్క పోయావా!.... ఇదుగో నువ్వుండే ఇల్లీగల్ రేకుల షెడ్ దగ్గరకొచ్చి పోలీసులు నీ కుటుంబం వివరాలు తెలుసుకున్నారు.

మీ నాన్న బాంగ్లాదేశీయుడు. ఆ పక్కనే సైకిళ్ల రిపేరు షాపు నడుపుతున్నాడు. మీ అమ్మ తురకగా మారిన గౌడ్ హిందువు. పాచిపనులు చేసుకుని ఇక్కడే బతుకుతోంది. నువ్వు తురకోడివి. నీ పేరు మహమ్మద్ రఫి.యస్ఐ అంది, ఆటో నడుపుకుంటున్నావు. ఈ అమ్మాయికి రవి అని అబద్ధం చెప్పావుట! తియ్, నీ ఆధార్‌కార్డ్ తియ్!"

"తేలేదు మేడమ్!"

ఎస్, "రోజా, చూడమ్మా!"

రెండో కానిస్టేబుల్ రఫీని గట్టిగా పట్టుకోగా, రోజా, అతని చొక్కా, పాంటు జేబులు తడిమింది. చటుక్కున అతని ముందరి మొలభాగంలో పాంటును నొక్కింది. చటుక్కున అతని పాంటులో చెయ్యిదోసి, డ్రాయర్ లోపోచ్‌లోంచి ఆధార్ కార్డును, సెల్‌ఫోనును పైకి లాగింది. యస్ఐకిచ్చింది.

యస్ అంది, "ఇదీ మేం తెలుసుకుంటున్నవన్నీ చెబుతున్న కార్డు, ఫోనూను. కనుక కత్తిపోటుకు ప్రయత్నించినందుకు నిన్ను, ఇల్లీగల్ ఆక్సుపేషన్‌తో ఇండియన్ లాగా దొంగాటకం ఆడుతున్న మీ అమ్మా నాన్నలని ఈడ్చికొచ్చి, చువ్వల వెనకాల పడెయ్యాలి... కనుక, నీ ఈ కార్డు, ఈ ఫోనూ మా దగ్గరే ఉంటుంది. నీకు రశీదిస్తాము. నువ్వెళ్లి వాళ్లిద్దర్నీ ఒక గంటలో తీసుకొస్తావా సరే, లేకపోతే ఆర్ అండ్ బీ వాళ్లొచ్చి రేపు నీ రేకుల గూడు పడగొడతారు... ఏమంటావో చెప్పు!"

ఇంచుమించు ఏడుపుతో రఫీ అన్నాడు, "సారీ మాడమే!.... మాఫ్ కరో. నేను ఈ అమ్మాయిని మళ్లీ ఎప్పుడూ ఏమీ అనను. క్షమించండి... నన్ను వది లెయ్యండి... ప్లీజ్!"

"ఈ అమ్మాయిని ఏమీ అనవుకాని, ఇంకో అమ్మాయిని, అదే, హిందూ అమ్మాయిని చూసి, అంటావా? హిందూ అమ్మాయిలను చంపేద్దామనే ఇండియా వచ్చారా మీరు బాడ్‌ఖోవ్స్!" ఇల్లా అంటూ యస్ఐ రఫీని ఈడ్చిపెట్టి చెంప దెబ్బకొట్టింది.

రఫీ నోటి వెంట రక్తం కారింది.

రఫీ, యస్.ఐ. కాళ్లమీద పడిపోయాడు. "మాఫ్ కరో మా! మామా, మాఫ్‌కరో!" అని ఘొల్లున ఏడవటం మొదలుపెట్టాడు.

రెండు మూడు నిమిషాలు వాడిని ఏడవనిచ్చి, "సరే, ఇప్పుడు వదిలేస్తున్నాను. కానీ రేపు మీ అమ్మా నాన్నలను తీసుకొస్తేనే నీ ఆధార్ కార్డు, నీ ఫోను ఇస్తాను.... పో" యస్ అంది:

రఫీ గబగబా వెళ్లిపోయాడు. ఆ ఇద్దరు పెద్దలు కూడా వెళ్లిపోయారు.

* * *

యస్, శ్రీఝాన్సీతో అంది. "లోపలికి దిగనట్టి నీ స్విస్‌నైఫ్‌తో నీ చేతిని నువ్వే కోసుకున్నావని తెలుస్తూనే ఉంది అమ్మాయ్....'ప్రతి హిందూ అమ్మాయీ ఇల్లా ఒక స్విస్ నైఫ్‌ను దగ్గరపెట్టుకోవాలి' అని చెప్పి, నేర్పి, హిందూ అమ్మాయిల్ని కాపాడుతూన్న మీ టీచర్‌కు నా ధన్యవాదాలు చెప్పమ్మా!"

★



ఇరవై ఓవర్లు.. అరవై థ్రిల్లుగా సాగిపోయే టీ-20 లీగ్‌ల వేడి ఉభయ తెలుగు రాష్ట్రాల క్రికెట్ సంఘాలను సైతం తాకింది. ప్రతిభావంతులైన యువక్రికెటర్లను వెలికితీయటానికి రెండు రాష్ట్రాల క్రికెట్ సంఘాలు ప్రత్యేకంగా టీ-20 లీగ్‌లు నిర్వహిస్తున్నాయి. క్రికెట్ ప్రపంచాన్ని ధూమ్‌ధామ్ టీ-20 లీగ్‌లు ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. జిల్లా స్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయి వరకూ పురుషులు, మహిళలు, వెటరన్లు అనే తేడా లేకుండా సరికొత్తగా టీ-20 లీగ్‌లు తామరతంపరగా వచ్చి పడుతున్నాయి.



తెలుగు రాష్ట్రాలలో టీ-20 లీగ్‌ల సందడి!

పెద్దమనుషుల క్రీడ క్రికెట్ అనగానే 1970 దశకం వరకూ ఐదురోజుల సాంప్రదాయ టెస్టు క్రికెట్ మాత్రమే గుర్తుకు వచ్చేది. 1980 దశకంలో 50 ఓవర్ల వన్డే క్రికెట్, దానికి కొనసాగింపుగా 20వ దశకంలో చిట్టిపొట్టి టీ-20 క్రికెట్ తెరమీదకు వచ్చాయి. ఈ మూడు విభాగాలలోనూ దేని ప్రత్యేకత దానిదే అయినా.. ముందొచ్చిన చెవులకన్నా వెనుక వచ్చిన కొమ్ములు వాడి అన్నట్లుగా.. జనాదరణలో, ఆర్జనలో టీ-20 క్రికెట్ మాత్రమే అగ్రగామిగా కొనసాగుతోంది.

ఐసీఎల్ నుంచి రాష్ట్ర క్రికెట్ లీగ్‌ల వరకూ...

భారత గడ్డపై 2008కి ముందు ఐసీఎల్ (ఇండియన్ క్రికెట్ లీగ్)పేరుతో తొలిసారిగా టీ-20 క్రికెట్ లీగ్‌ను కొద్ది సీజనల పాటు నిర్వహిస్తూ వచ్చారు. అయితే.. ఈ లీగ్‌కు భారత క్రికెట్ నియంత్రణమండలి(ఐసీసీ) గుర్తింపు లేకపోడంతో మనుగడ సాగించలేకపోయింది. 2008లో లలిత్ మోదీ నేతృత్వంలో బీసీసీఐ సొంతంగా ఇండియన్ ప్రీమియర్ లీగ్(ఐపీఎల్)ను తెరమీదకు తెచ్చింది. లీగ్ తొలిదశలో 8 ఫ్రాంచైజీలు, ప్రస్తుతం 10 ఫ్రాంచైజీలజట్లతో ఏటా రెండున్నర మాసాలపాటు ఐలపీఎల్‌ను అత్యంత విజయవంతంగా నిర్వహిస్తూ వస్తున్నారు. 2008 నుంచి ప్రస్తుత 2026 (19వ) సీజన్ వరకూ ఐపీఎల్ వేలకోట్ల రూపాయల వ్యాఎలారంగా.. వందల కోట్ల అభిమానుల వినోదంగా నీరాజనాలు అందుకొంటోంది. ప్రపంచం లోనే అత్యంత భాగ్యవంతమైన, జనాదరణ పొందుతున్న టీ-20 క్రికెట్ లీగ్‌గా చరిత్ర సృష్టించింది. గత 19 సీజన్ల ఐపీఎల్ ద్వారా సమకూరిన వేలకోట్ల రూపాయల ఆదాయంతో భారత క్రికెట్ ముఖచిత్రమే మారిపోయింది.

ఐపీఎల్ స్ఫూర్తితో....

ఇండియన్ ప్రీమియర్ లీగ్ స్ఫూర్తితో పొరుగుదేశాలు పాకిస్థాన్, బాంగ్లాదేశ్, శ్రీలంక క్రికెట్ బోర్డులు కూడా సొంత టీ-20 ప్రీమియర్ లీగ్‌లు నిర్వహిస్తున్నాయి. భారత్, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డులు మహిళలకు సైతం ప్రత్యేకంగా టీ-20 లీగ్‌లు నిర్వహిస్తున్నాయి.

భారత క్రికెట్ బోర్డుకు అనుబంధంగా ఉన్న దాదాపు 30కి పైగా క్రికెట్ సంఘాలలో 18 క్రికెట్ సంఘాలు సైతం ప్రాంతీయస్థాయిలో సొంతంగా టీ-20 లీగ్‌లకు శ్రీకారం చుట్టాయి.

మహారాష్ట్ర, ముంబై, కేరళ, కర్ణాటక, తమిళనాడు, మధ్యప్రదేశ్, సౌరాష్ట్ర, చత్తీస్ గడ్, బరోడా, ఒడిషా, విదర్భ, బెంగాల్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, పంజాబ్, బీహార్ క్రికెట్ సంఘాలు తమ రాష్ట్రంలోని ప్రతిభావంతులైన యువ క్రికెటర్ల కోసం సొంతంగా ప్రొఫెషనల్ లీగ్ లు నిర్వహిస్తూ క్రికెట్ ప్రమాణాల మెరుగుకు పాటుపడుతున్నాయి.

తెలుగు రాష్ట్రాలలోనూ...

బీసీసీఐకి అనుబంధంగా ఇతర రాష్ట్ర క్రికెట్ సంఘాలతో పోల్చి చూస్తే తెలుగు రాష్ట్రాలలో ప్రీమియర్ టీ-20 లీగ్‌లు ఆలస్యంగానే ప్రారంభమయ్యాయి. ఆంధ్ర క్రికెట్ సంఘం గత నాలుగు సీజన్లుగా ఆంధ్ర ప్రీమియర్ లీగ్ (ఏపీఎల్)ను అత్యంత విజయవంతంగా నిర్వహిస్తోంది. తెలంగాణాలో కూడా టీ-20 ప్రీమియర్ లీగ్ నిర్వహణ కోసం హైదరాబాద్ క్రికెట్ సంఘం రంగం సిద్ధం చేసింది. టీజీ టీ-20 పేరుతో ప్రస్తుత సీజన్ నుంచే ఆ రాష్ట్రంలోని ప్రతిభావంతులైన క్రికెటర్ల కోసం పోటీలను నిర్వహించనుంది. ఆంధ్రకు చెందిన నితీశ్ కుమార్ రెడ్డి , హైదరాబాద్ క్రికెటర్లు మహ్మద్ సిరాజ్, తిలక్ వర్మ ఐపీఎల్‌లో వివిధజట్లకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

టాప్ గేర్‌లో ఆంధ్ర ప్రీమియర్ లీగ్!

ఎమ్మెస్కే ప్రసాద్, శ్రీకర్ భరత్, హనుమ విహారి, నితీశ్ కుమార్‌రెడ్డి లాంటి పలువురు అంతర్జాతీయ క్రికెటర్లను అందించిన ఆంధ్ర క్రికెట్ సంఘం 2022 సీజన్ నుంచి ఆరుజట్లతో ఆంధ్ర ప్రీమియర్ లీగ్ టీ-20 పోటీలను నిర్వహిస్తూ వస్తోంది.మొత్తం ఆరు (విజయవాడ సన్ షైనర్స్, క్యాపిటల్ అమరావతి రాయల్స్, రాయల్స్ ఆఫ్ రాయలసీమ, తుంగభద్ర వారియర్స్, సింహాద్రి వైజాగ్ లయన్స్, కాకినాడ కింగ్స్, భీమవరం బుల్స్) జట్లు తలపడే ఈ టోర్నీని 25 మ్యాచ్‌ల సమరంగా నిర్వహించబోతున్నారు. విశాఖపట్నం, మంగళగిరి, కడప పట్టణాలు వేదికలుగా ఈ లీగ్ హంగామా సాగనుంది.

ఆంధ్రక్రికెట్లో ప్రతిభావంతులైన యువక్రికెటర్లకు ఏ మాత్రం కొరత లేదు. రాష్ట్ర క్రికెట్ సంఘం వివిధ జిల్లాలలోని ప్రతిభావంతులైన ఆటగాళ్లను గుర్తించి సానబెడుతూ వస్తోంది. గత నాలుగు సీజన్ల ఆంధ్ర ప్రీమియర్ లీగ్ ద్వారా పలువురు యువక్రికెటర్లు వెలుగులోకి వచ్చారు. వారిలో అనంతపురం వికెట్ కీపర్ బ్యాటర్, ప్రస్తుత విజేత తుంగభద్ర వారియర్స్ వెన్నెముక మచ్చా దత్తారెడ్డి అందరి దృష్టినీ ఆకర్షిస్తున్నాడు. 2026 ఏపీఎల్‌తో పాటు రంజీట్రోఫీ, ఇతర దేశవాళీ క్రికెట్ టోర్నీలలో ఈ యువ వికెట్ కీపర్ బ్యాటర్ కు తగిన అవకాశాలు కల్పిస్తే భారత్ కు మరో ప్రతిభావంతుడైన ఆటగాడు దక్కినట్లే అవుతుంది. ప్రాంతీయ క్రికెట్ లీగ్‌ల నుంచి దత్తా రెడ్డి లాంటి ఎందరో ప్రతిభావంతులైన యువక్రికెటర్లు ఐపీఎల్‌లో తమవంతు కోసం ఎదురుచూస్తున్నారు.

కృష్ణారావు చాప్పరపు
సీనియర్ జర్నలిస్ట్, 84668 64969

కొత్తగూడెం: ఏప్రిల్ 26న ప్రకాశం స్టేడియం, కొత్తగూడెంలో జరిగిన హిందూ సమ్మేళనంలో ముఖ్యఅతిథిగా మోటివేషనల్ స్పీకర్, ఇస్కాన్ కీర్తిరాజదాస్ ప్రభూజీ, విశిష్ట అతిథిగా అరుణాచల ఉపాసకులు, భద్రాచలం అరుణాచల స్వామీజీ, ఆర్ఎస్ఎస్ తెలంగాణ ప్రాంత ప్రచారక్ లింగం శ్రీధర్, వనవాసీ కళ్యాణపరిషత్ తెలంగాణ ప్రాంత సహమహిళప్రముఖ్ పాల్గొని మార్గదర్శనం చేశారు. 4335 మంది పాల్గొన్నారు.

జగిత్యాల: ఏప్రిల్ 28న రాయికల్‌లో జరిగిన హిందూ సమ్మేళనంలో అభయ హిందూ సేవ ఫౌండర్ శ్రీశ్రీశ్రీ రాధా మనోహర్‌దాస్, ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల అధ్యాపకురాలు మద్దజోత్స్న శశిధర్, తెలంగాణ గ్రామ వికాస ప్రముఖ్ జిన్న సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

కరీనగర్: ఏప్రిల్ 28న గణేశ్‌నగర్ బస్తీ హిందూ సమ్మేళనంలో ఆధ్యాత్మికవేత్త పురాణం మహేశ్వర శర్మ, ఆరోగ్యభారతి క్షేత్ర సంఘటనా కార్యదర్శి కుమారస్వామి, కామారపు మంజుల పాల్గొని ప్రసంగించారు. ఈ సమ్మేళనంలో 2943 మంది పాల్గొన్నారు.

షాద్‌నగర్: రాఘవేంద్రకాలనీ బస్తీ, టాగూర్ ఆడిటోరియంలో ఏప్రిల్ 25న జరిగిన హిందూ సమ్మేళనంలో విశిష్ట అతిథి తెలంగాణ సాధుపరిషత్ అధ్యక్షులు శ్రీశ్రీ శంకర స్వామి, హిందూవాహిని ప్రాంత సంఘటనా మంత్రి యాదిరెడ్డి, విశ్వహిందూపరిషత్ ప్రాంత ఉపాధ్యక్షురాలు సునీతారామ్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

ఒంగోలు: ప్రకాశం జిల్లా, ఒంగోలులో ఏప్రిల్ 26న జరిగిన వైభవ భారతం కార్యక్రమంలో క్షేత్ర సహ సంఘచాలక్ దూసిరామకృష్ణ మార్గదర్శనం చేశారు. ఈ కార్యక్రమంలో విభాగ్ సంఘచాలక్ పల్నాటి రామదండు, ప్రకాశం జిల్లా సంఘచాలక్ రావినూతల రాంప్రసాద్, జిల్లా సహ సంఘచాలక్ పాబోలు ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు. 236 ప్రతిష్ఠిత వ్యక్తులు పాల్గొన్నారు.

భాగ్యనగర్: ఏప్రిల్ 26న బడీచౌడి బస్తీలో జరిగిన హిందూ సమ్మేళనంలో ధనలక్ష్మిమాత మందిరం పూజారి దత్తాత్రేయజోషి, విశ్వమాంగళ్యసభ నగర కార్యదర్శి గాయత్రి లోహకరే, తెలంగాణ ప్రాంత సంపర్క టోలి సభ్యులు ఎన్‌వీకే ప్రసాద్ పాల్గొన్నారు.

భాగ్యనగర్ : శ్రద్ధాబాద్ సరస్వతీనగర్ బస్తీ హిందూ సమ్మేళనంలో ముఖ్యఅతిథిగా శ్రీ అచలానంద ఆశ్రమపీఠాధిపతులు, కడపజిల్లా శ్రీశ్రీశ్రీ విరజానంద సరస్వతి స్వామి, జ్ఞానసరస్వతీ ఫౌండేషన్ సభ్యురాలు ప్రమోద, విభాగ్ శారీరక్ ప్రముఖ్ మహేందర్ పాల్గొని మార్గదర్శనం చేశారు.

భాగ్యనగర్: దోమలగూడ హిందూ సమ్మేళనంలో ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ధర్మాచార్య పీఠం శ్రీశ్రీశ్రీ స్వరేశ్వరాబింకా స్వామి, ఇతిహాస సంకలనసమతి భాగ్యనగర్ కార్యదర్శి ఇందుశేఖర్, స్వదేశీ జాగరణమంచ్ తెలంగాణా ప్రాంత మహిళా ప్రముఖ్, డా.కల్లెం స్వప్న పాల్గొని ప్రసంగించారు.

బాల జాగృతి

ముందుచూపు | కథ

ఒక పొలంలో ఒక చీమ, ఒక మిడత ఉండేవి. చీమ ఎప్పుడూ క్రమశిక్షణతో కష్టపడుతుండేది. భవిష్యత్తు అవసరాల కోసం ఆహారాన్ని సేకరించి, తన పుట్టలో దాచుకోవడంలో నిమగ్నమై ఉండేది. అదే సమయంలో మిడత మాత్రం ఎటువంటి చింత లేకుండా, హాయిగా గాలిలో ఎగురుతూ పాటలు పాడుకుంటూ తిరుగుతుండేది. పంట పొలాల్లో వాలి, తనకు నచ్చినంత తింటూ, ఆనందంగా కాలక్షేపం చేసేది.

ఒకరోజు చీమ తన శరీరం కంటే పెద్దదిగా ఉన్న ఒక బియ్యపు గింజను అతికష్టమ్మీద లాక్కుంటూ వెళుతోంది. అది చూసిన మిడత పకపక నవ్వి, చీమను ఎగతాళి చేయసాగింది. చీమకు కోపం వచ్చింది."ఓ మిడతా! నన్ను చూసి ఎందుకు అంతలా నవ్వుతున్నావు?" అని అడిగింది.

అందుకు మిడత.. "నిన్ను చూస్తుంటే జాలి వేస్తోంది. నువ్వు ఉన్నదే ఇంత, నీ ఆకలి ఎంత? రోజంతా ఇలా శ్రమపడుతూ ధాన్యం గింజలను ఎందుకు పుట్టలో దాచుకుంటావు? నాలాగా స్వేచ్ఛగా పాటలు పాడుకుంటూ జీవితాన్ని ఆస్వాదించవచ్చు కదా!" అన్నది.

చీమ ఏమీ సమాధానం చెప్పకుండా తన పని తాను చేసుకుంటూ వెళ్లిపోయింది. కొన్ని రోజులకు పంట కోతలు పూర్తయ్యాయి. ధాన్యం అంతా రైతుల ఇళ్లకు చేరింది. ఇంతలో వాతావరణం మారిపోయి భారీ వర్షాలు మొదలయ్యాయి. పొలమంతా నీటితో నిండి బురదమయమైపోయింది. మిడతకు ఉండటానికి ఇల్లు లేదు, తినడానికి ఒక్క గింజ కూడా దొరకలేదు. ఆకలితో, చలితో అలమటించిపోయింది.

చివరికి అది చీమ ఇంటికి వెళ్లి.. "మిత్రమా! వర్షంలో తడిసిపోతున్నాను, ఆకలితో ప్రాణం పోతోంది. దయచేసి నన్ను నీ ఇంట్లో ఉండనివ్వు, నువ్వు దాచుకున్న ఆహారంలో కొంచెం నాకు కూడా పెట్టు" అని ప్రాధేయపడింది.

అప్పుడు చీమ నవ్వి.. "మిత్రమా! కష్టకాలం వస్తుందని తెలిసే నేను ముందు జాగ్రత్తగా ఆహారం దాచుకున్నాను. అందుకే ఇప్పుడు ఈ వర్షంలో కూడా వెచ్చగా, హాయిగా తింటూ ఇంట్లో ఉంటున్నాను. సమయం ఉన్నప్పుడు అశ్రద్ధ చేసి, ఇప్పుడు బాధపడితే ఏం లాభం?" అని చెప్పి మిడతకు కొంచెం ఆహారం పెట్టి లోపలికి వెళ్లిపోయింది. తన తప్పు తెలుసుకున్న మిడత పశ్చాత్తాపంతో అక్కడి నుండి వెళ్లిపోయింది.

మంచిమాట

తమను తాము హద్దులో పెట్టుకోవడమే ఉత్తమమైన జీవనశైలి

మెదడుకు మేత

వేలి మీద ఉంటుంది కానీ ఉంగరం కాదు, ఆకాశంలో తిరుగుతుంది కానీ పక్షి కాదు?

ంణ్డ్రఘ 'ంర్ఘ : ణూజ్ఞ

పద్యం

పరహితమైన కార్యమతి భారతము తోడిదియైన పూను స
త్పురుషుడు లోకము ల్బాగడ, పూర్వము నందొక రాలవర్షమున్
కురియగ చొచ్చినన్ కదిసి గొబ్బున గోజన రక్షణార్థమై
గిరినొక కేల ఎత్తెనట కృష్ణుడు ఛత్రము భాతి భాస్కరా!

భావం : సత్పురుషుడు లోకులకు హితాన్ని కలిగించే ఎంత కష్టమైన కార్యానికైనా పూనుకుంటాడు. అలనాడు రాళ్ల వర్షం కురిసినప్పుడు గోవులను, గోపాలకులనూ రక్షించటానికి శ్రీకృష్ణుడు ఒకచేతితో కొండనే ఎత్తి గొడుగుగా పట్టాడు.

శ్లోకం

ఛిన్నోపి రోహతి తరుః క్షీణోప్యుపచీయతే పునశ్చంద్రః
ఇతి విమృశంతః సంతః సంతప్యన్తే న విప్లుతా లోకే

భావం : నరికివేసిన చెట్టు కూడా మళ్లీ చిగురిస్తుంది. క్షీణించిన చంద్రుడు తిరిగి వృద్ధి చెందుతాడు. దీనిని బాగుగా గమనించిన లోకంలోని సజ్జనులు, దుఃఖం కలిగినప్పుడు కూడా సంతాపం చెందరు.

జ త ప ర చం డి

ఇక్కడున్న పదాలకు పక్కనున్న పదాల్లో ఏవి సరిపోతాయో కనుక్కోండి.

అవని	చీలిక
యవనిక	భూమి
వైభవం	తెర
పాయ	శత్రువు
వైరి	సంపద

ర్ణుణ్ణి-ణ్ణిలై
ఱ్ణ; ణ్ణిలై-ంర్ణిం-ంర్ణిలై; ణ్ణి-ణ్ణిం-ణ్ణి;
ణ్ణిలై-ణ్ణిణ్ణి-ణ్ణిణ్ణి : ణూజ్ఞ

నిర్వహణ : నయనశ్రీ

శాస్త్రవేత్తలు

ప్రహ్లాద రామారావు



కర్ణాటకకు చెందిన ప్రముఖ క్షిపణి శాస్త్రవేత్త, డిఫెన్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ టెక్నాలజీకి వైస్ ఛాన్సలర్, డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ లాబొరేటరీ డైరెక్టర్‌గానూ సేవలందించారు. పృథ్వీ, అగ్ని, నాగ్ వంటి అనేక క్షిపణి వ్యవస్థలకు ప్రధాన రూపకర్తగా పనిచేశారు. సమీకృత గైడెడ్ క్షిపణి అభివృద్ధి కార్యక్రమానికి ఛైర్మన్‌గా ఉన్న సమయంలో భారతీయ అంతరిక్ష కార్యక్రమం కోసం రాకెట్ ప్రొపల్షన్, ఆన్‌బోర్డ్ ఏవియానిక్స్, క్షిపణి వ్యవస్థలు, రాడార్ సిస్టమ్స్, హైపర్‌సోనిక్ ఫ్లైట్ వెహికల్స్‌కు సంబంధించిన అనేక కీలక సాంకేతికతల అభివృద్ధిలో తోడ్పడ్డారు. ఈయన సేవలకుగానూ భారత ప్రభుత్వం పద్మశ్రీతో (2015లో) సత్కరించింది.

జనరల్ నాలెడ్జ్

1. మూసివేసిన లేదా రద్దీగా ఉండే ప్రదేశాలను చూసి భయపడటాన్ని ఏమంటారు?
2. పశ్చిమ బెంగాల్ రాష్ట్ర రాజధాని ఏది?
3. సెంటర్ ఫర్ సెల్యూలర్ & మాలిక్యులర్ బయాలజీ (CCMB) ప్రధాన కేంద్రం ఎక్కడుంది?

జవాబులు : 1. క్లాస్ట్రోఫోబియా; 2. కోల్‌కతా; 3. హైదరాబాద్

భక్తాగ్రేసరులు

మహావీరుడు



జైనతీర్థంకరులు (మహాజ్ఞానులు)లో ఒకరు మహావీరుడు. నేటి పట్నాకు సుమారు 45 కి.మీ. దూరంలోని కుండ గ్రామంలో సిద్ధార్థ, త్రిశల దంపతులకు జన్మించాడు. తండ్రి వైశాలి సమీపంలోని గణరాజ్యానికి రాజు. మహావీరుడి పూర్వనామం వర్ధమానుడు. తపస్సు చేసి జ్ఞానం సంపాదించి ప్రజలలో అజ్ఞానాన్ని రూపుమాపేందుకు అనుపమాన కృషి చేశారు. ధర్మ ప్రబోధకుడు. తండ్రి రాజైనప్పటికీ రాచరిక సంప్రదాయానికి భిన్నంగా పెరిగాడు. బాల్యం నుంచే ఆయనకు గల ఆధ్యాత్మిక, తాత్విక చింతనను బట్టి, అతను సన్యసిస్తాడేమోనన్న భయం కొద్దీ యశోద అనే ఆమెతో పెళ్లిచేయగా, వారికి కుమారుడు కలిగాడు. తల్లిదండ్రులు సజీవులుగా ఉన్నంతవరకు సన్యసించనని వారికి మాట ఇచ్చిన ఆయన, వారి పరలోకయాత్ర అనంతరం తన 30వ ఏట సంసార జీవితాన్ని త్యజించాడు. అడవిలో రుజువాలికానది ఒడ్డున గల జృంభిక గ్రామ ప్రాంతంలో సాలవృక్షం కింద పన్నెండేళ్లు కఠోర నియమాలతో తపస్సు చేశాడు. వైశాఖ శుద్ధ దశమినాడు జ్ఞానోదయమైంది. 'ధర్మాన్ని పాటించేవారికి దేవతలు కూడా మొక్కుతారు. సమబుద్ధి ఉన్నవాడే సన్యాసి. చేసే పనులను బట్టి గొప్పవాడవుతాడు కాని పుట్టుకతో కాదు. పెద్దలను గౌరవించినంత మాత్రాన పెద్దతనం రాదు. వారివలె వ్యవహరించాలి. దేహం ఒక పడవ.. దానిని నడిపేది ఆత్మ. పోయిన కాలం తిరిగిరాదు... ధర్మాచరణ వలనే కాలం సద్వినియోగమవుతుంది. సత్యమైన విశ్వాసం కలవారికి జ్ఞానం సులభంగా ప్రాప్తిస్తుంది' వంటి బోధనలతో జనులకు ఆత్మజ్ఞానం కలిగించే ప్రయత్నం చేశాడు.

వారఫలాలు

11-17 మే 2026

సింహంభట్ల సుబ్బారావు
6300674054

మేషం : అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం

అందరిలోనూ గౌరవమర్యాదలు లభిస్తాయి. సోదరుల నుంచి ఆహ్వానాలు అందుతాయి. ఆత్మీయులతో మనస్సులోని భావాలు పంచుకుంటారు. వ్యాపారస్తులకు నూతనోత్సాహం, లాభాలు దక్కుతాయి. ఉద్యోగుల దీర్ఘకాలిక శ్రమ ఫలిస్తుంది. రచయితలు, రాజకీయవేత్తలకు ప్రజాదరణ పెరుగుతుంది. 16,17 తేదీల్లో అనారోగ్యం. అనుకోని ఖర్చులు. అనుకోని ప్రయాణాలు. సుబ్రహ్మణ్యాష్టకం పఠించండి.

వృషభం : కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1,2 పాదాలు

రాబడి ఆశించినరీతిలో ఉంటుంది. కుటుంబ సభ్యులతో విభేదాలను పరిష్కరించుకుంటారు. వ్యాపారస్తులకు లాభాలు మరింత రాగలవు. ఉద్యోగస్తులకు ఉన్నత స్థితి దక్కవచ్చు. వైద్యులు, పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహకరంగా ఉంటుంది. క్రీడాకారులు, పరిశోధకుల యత్నాలు సఫలం. 13.14 తేదీల్లో మానసిక అశాంతి. ఆస్తి వివాదాలు. బంధువులతో తగాదాలు. శ్రీదత్తాత్రేయ స్తోత్రాలు పఠించండి.

మిథునం : మృగశిర 3, 4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు

సంఘంలో పలుకుబడి పెరుగుతుంది. ఆస్తి వివాదాల నుంచి విముక్తి. సోదరులతో సఖ్యత నెలకొంటుంది.. వ్యాపారస్తులకు ఉత్సాహవంతంగా ఉంటుంది. ఉద్యోగస్తులకు సమస్యలు తీరతాయి. కళాకారులు కొత్త అవకాశాలు సాధిస్తారు. క్రీడాకారులు, పరిశోధకులకు వివాదాలు తీరి ఊరట లభిస్తుంది. 12,13 తేదీల్లో అనారోగ్యం. దూర ప్రయాణాలు. ఒప్పందాలలో అవాంతరాలు. ఆంజనేయ దండకం పఠించండి.

కర్కాటకం: పునర్వసు 4వ పాదం, పుష్యమి, ఆశ్లేష

ముఖ్యమైన కార్యక్రమాలను అనుకున్న విధంగా పూర్తి చేస్తారు. సమస్యలు ఎదురైనా పరిష్కరించుకుంటారు. వ్యాపారులు లాభాల బాటలో నడుస్తారు. ఉద్యోగులకు ఉన్నతస్థితి రావచ్చు. రచయితలు, కళాకారులకు ఉత్సాహవంతంగా ఉంటుంది. వైద్యులు, సాంకేతిక నిపుణులకు సంతోషకరమైన సమాచారం. 11,12 తేదీల్లో దూరప్రయాణాలు. వ్యయప్రయాసలు. శారీరక రుగ్మతలు. విష్ణు సహస్రనామ పారాయణ చేయండి.

సింహం : మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం

కొన్ని సమస్యల నుంచి బయటపడతారు. సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు. వ్యాపారస్తులకు విస్తరణ కార్యక్రమాలు కలసివస్తాయి. ఉద్యోగస్తులకు కీలక సమాచారం అందుతుంది. రాజకీయవేత్తలు తమ లక్ష్యాలను సాధిస్తారు. క్రీడాకారులు, కళాకారులకు శుభవార్తలు. 14,15 తేదీల్లో వృథా ఖర్చులు. అనారోగ్యం. మనశ్శాంతి లోపిస్తుంది. నవగ్రహస్తోత్రాలు పఠించండి.

కన్య : ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1,2 పాదాలు

కుటుంబసభ్యులతో వివాదాలు సర్దుబాటు చేసుకుంటారు. కొన్ని సమస్యల నుండి బయటపడతారు.. వ్యాపారస్తులకు లాభాలు ఉత్సాహాన్నిస్తుంది. ఉద్యోగస్తులకు కొత్త విధులు లభిస్తాయి. క్రీడాకారులు, పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహకరమైన సమయం. 15,16 తేదీలలో అగ్రిమెంట్లు వాయిదా. శ్రమాధిక్యం. దూరప్రయాణాలు. కుటుంబంలో వివాదాలు. కనకధారాస్తోత్రాలు పఠించండి.

తుల : చిత్త 3,4 పాదాలు, స్వాతి, విశాఖ 1,2,3 పాదాలు

కొన్ని వేడుకల నిర్వహణపై నిర్ణయాలు తీసుకుంటారు. వ్యాపారులు అనుకున్న లాభాలను పొందుతారు. ఉద్యోగులకు విధులు తేలికపడతాయి. రాజకీయవేత్తలకు అంచనాలు ఫలిస్తాయి. క్రీడాకారులు, రచయితలకు నూతనోత్సాహం. 13,14 తేదీల్లో అనుకోని ఖర్చులు. స్నేహితుల నుంచి ఒత్తిడులు. ఆకస్మిక ప్రయాణాలు. శ్రీలక్ష్మీదేవి స్తోత్రాలు పఠించండి.

వృశ్చికం : విశాఖ 4వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ

రాబడి గతంకంటే మెరుగ్గా ఉంటుంది. విద్యార్థులు పడిన శ్రమకు ఫలితం దక్కించుకుంటారు. వ్యాపారులు క్రమేపీ లాభాలు గడిస్తారు. ఉద్యోగులు విధుల్లో నత్తా చాటుకుంటారు. రాజకీయవేత్తలకు కొత్త ఆశలు చిగురించవచ్చు. క్రీడాకారులు, కళాకారుల యత్నాలు ఫలిస్తాయి. 12,13 తేదీల్లో అనుకోని ఖర్చులు. బంధువిరోధాలు. ప్రయాణాలు. ఆదిత్య హృదయం పఠించండి.

ధనుస్సు : మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పాదం

కొత్త కార్యక్రమాలను మరింత వేగంగా పూర్తి చేస్తారు. వ్యాపారులు భాగస్వాములతో కొత్త అగ్రిమెంట్లు చేసుకుంటారు. ఉద్యోగులకు ఊహించని మార్పులు ఉండవచ్చు. పారిశ్రామికవేత్తలు అనుకున్నది సాధించే వరకు విశ్రమించరు. వైద్యులు, రచయితలకు అన్ని విధాలా కలసివస్తుంది. 14,15 తేదీల్లో స్వల్ప రుగ్మతలు. ఆప్తులతో విభేదాలు. దూరప్రయాణాలు. కాలభైరవాష్టకం పఠించండి.

మకరం : ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు

స్నేహితులతో విభేదాలు తీరి ఊపిరిపీల్చుకుంటారు. రావలసిన సొమ్ము అందక నిరాశ చెందుతారు. స్నేహితులతో అకారణంగా వివాదాలు. విలువైన వస్తువులు జాగ్రత్తగా చూసుకోండి. వ్యాపారస్తులకు లాభాలు స్వల్పంగా దక్కుతాయి.. ఉద్యోగస్తులకు అదనపు బాధ్యతలు. రచయితలు, రాజకీయవేత్తల అంచనాలలో పొరపాట్లు. 14,15 తేదీలలో శుభవార్తలు.దుర్గాదేవి స్తోత్రాలు పఠించండి.

కుంభం : ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు

వాహనాలు, స్థలాలు కొనుగోలు చేస్తారు. రాబడి కొంత ఊరటనిస్తుంది. ఆరోగ్యపరమైన ఇబ్బందులు తొలగుతాయి. ఇంటి నిర్మాణయత్నాలలో కదలికలు. వ్యాపారులు లాభాలు ఆర్జిస్తారు. ఉద్యోగులకు కొన్ని సమస్యలు తీరతాయి. వైద్యులు, క్రీడాకారులు, పారిశ్రామికవేత్తలకు సంతోషకరమైన సమాచారం. 16,17 తేదీలలో మానసిక అశాంతి. కుటుంబంలో ఒత్తిడులు. దూరప్రయాణాలు. విష్ణుధ్యానం చేయండి.

మీనం : పూర్వాభాద్ర 4వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి

దేవాలయాలు సందర్శిస్తారు. పలుకుబడి కలిగిన వారు మీకు చేదోడుగా నిలుస్తారు. వ్యాపారస్తులు పోటీదారులను అధిగమించి లాభాలు పొందుతారు. ఉద్యోగాలలో చిక్కులు, చికాకులు తొలగి ఊరట లభిస్తుంది. పారిశ్రామికవేత్తలు, వైద్యులు, రచయితలకు ఉత్సాహవంతంగా గడుస్తుంది. 12,13 తేదీల్లో అనుకోని ప్రయాణాలు. ముఖ్యులతో కొన్ని వివాదాలు. ఆలోచనలు స్థిరంగా సాగవు. దూరప్రయాణాలు. ఆదిత్య హృదయం పఠించండి.

పదరసం-563

ఆధారాలు

అడ్డం

2. చందా, విరహం (3)
4. దేవగురువు (4)
7. ఈయన సర్పోపగతుండట (2)
8. ప్రాకారం (3)
9. వాణీపతి (3)
10. తమిళ పెరుగు (2)
11. హనుమ మాతృశ్రీ (3)
12. కయ్యం, జగడం (3)
14. ప్రాతఃకాలం (3)
15. సుగ్రీవ అగ్రజుడు (2)
16. అన్నివేళలా, ఎల్లప్పుడు (2)
18. బెత్తం (2)
19. ముసలితనం (3)
20. త్రోవ, బాట (2)
21. సామర్థ్యం, పార్వతి (2)
22. ప్రేమ, కోరిక (3)
24. క్రియ, తృతీయావిభక్తి (2)
25. బంధుత్వం (2)
28. పరాభవం (4)
29. సన్నని పుల్ల (3)
31. రాసుకొనే సాధనం, బలపంతో పాటే...(3)
32. నాలుగవ వంతు (2)

నిలువు

1. నయనం (3)
3. ముఖ్యపట్టణం (4)
4. అజ్ఞాతవాసంలో అర్జునుడు (4)
5. కోతి, విష్ణువు (2)
6. అప్పాజీ అసలు పేరు (4)
9. గెలుపు (3)
11. సౌందర్యం (3)
12. సిరి, ఐశ్వర్యం (3)
13. మరాళం (2)
14. నిర్లక్ష్యం (3)
15. కక్షిదారుడు (2)
17. రమారమి (3)
19. మోక్షమే (2)
21. మంగళసూత్రం (4)
23. పారాణి, లక్కరసం (3)
24. సత్తా, సారం (2)
26. వసుధ, భూమి (3)
27. నిర్ణీత సమయం (3)
28. ఇది సర్వత్రా వర్జింపదగినది (2)
30. ఆఖరి, కొన ...కింద నుంచి (2)



పదరసం - 562 సమాధానాలు

1 క	2 చు	డు	■	3 అ	4 మే	యం	■	5 గం	■
■	ట్టా	■	6 ఆ	శ	లు	■	7 సొ	గ	8 సు
9 సా	లు	■	10 ము	ని	■	11 అ	మ్ము	■	మం
గ	■	12 అ	■	13 పా	డి	■	లు	■	గ
రం	■	14 స	15 త	తం	■	16 చే	■	17 కా	ళి
■	18 తు	లు	గ	■	19 ప్రి	యు	20 రా	లు	■
21 జా	■	■	రం	■	యం	■	22 గి	డు	23 గు
24 మా	25 ని	ని	■	26 బ	వ	రం	■	■	డి
27 త	ప్పు	■	28 తు	మ్మె	ద	■	29 జా	30 ల	■
లు	■	31 మ	ది	ర	■	32 ఎం	డ	మా	వి

గాలిలో గందరగోళం!

ప్రేక్షకులలో హాస్యనటుడు సత్యకు ఉన్న ఫాలోయింగ్‌ను దృష్టిలో పెట్టుకుని దర్శకుడు రితేష్ రాణా 'జెట్‌లీ' మూవీతో సత్యను హీరో చేసేశాడు. చిరంజీవి, హేమలత నిర్మించిన ఈ సినిమాకు ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ ప్రెజెంటర్‌గా వ్యవహరించింది.

జెట్‌లీ సినిమా నేల మీదే మొదలైన ఆ తర్వాత కథంతా ఆకాశంలో జరుగుతుంది. అంటే ఓ విమానంలో జరిగే కథ ఇది. సో... నేపథ్యం కాస్తంత కొత్తగానే ఉంది. కాకపోతే ఎంచుకున్న కథ మాత్రం బాగా నలిగిపోయింది. ఆ వివరాలలోకి వెళితే... ప్రజాపతి బ్యాంక్ అధినేత ప్రజాపతి (అజయ్) తన బ్యాంక్‌లో దాచుకున్న మదుపురుల సొమ్ముతో గాంబ్లింగ్ చేసి దివాలా తీస్తాడు. దాదాపు రూ.50 వేల కోట్లు ప్రజలకు చెల్లించాల్సిన పరిస్థితిలో బోర్డ్ తిప్పేసి విదేశాలకు వెళ్లిపోతాడు. బ్యాంక్ దివాలా తీయడానికి మరో డైరెక్టర్ కారణమంటూ నెపం అతని మీద వేసేస్తాడు. తనకు ప్రాణహాని ఉందనే నెపంతో బోర్డర్ దాటేస్తాడు. అయితే... అతన్ని భారత అధికారి శివానీ రాయ్ తన బృందంతో పాటు అరెస్ట్ చేసి ప్రజాపతికి చెందిన సొంత విమానంలో భారత్‌కు తీసుకొచ్చే ప్రయత్నం చేస్తుంది. ప్రజాపతి స్వదేశానికి చేరకముందే అతన్ని హత్య చేయాలని ఒక వర్గం, అతన్ని కస్టడీ నుండి తప్పించి వేరే దేశానికి పంపేయాలని మరో వర్గం ప్రయత్నిస్తుంటాయి. ఈ క్రమంలో విమానంలో తనపై జరిగిన ఓ దాడి కారణంగా డాక్టర్ వేదవ్యాస్ గతాన్ని మర్చిపోతాడు. అసలు తానెవరు? ఎందుకోసం ఈ విమానం ఎక్కాడు? తన పని ప్రజాపతిని కాపాడటమా? అంతం చేయడమా అనేది అర్థం కాక అయోమయానికి గురి అవుతాడు. వేదవ్యాస్ గతం ఏమిటి? అతను ఎందుకు ఈ ఆపరేషన్‌లో ఇన్‌వాల్వ్ అయ్యాడు? ప్రజాపతిని క్షేమంగా భారత్‌కు తీసుకొచ్చారా? ప్రజాపతిని అసలు హత్య చేయాల్సిన అవసరం ఎవరికి? ఎందుకుంది? అనేది మిగతా కథ.

అయితే చాలా చిన్న పాయింట్ ను తీసుకుని, దానికి సిట్యుయేషనల్ కామెడీతో జత చేసి, రెండు గంటల పదిహేను నిమిషాల సినిమాగా తెరకెక్కించడంలో రితేష్ రాణా ఫెయిల్ అయ్యాడు. మూవీ జిడిపాకంలా సాగి ప్రేక్షకుల సహనానికి పరీక్ష పెట్టింది. రితేష్ మార్క్ పంచ్ డైలాగ్స్ ఇందులో ఉన్నా... వాటిని ఆస్వాదించేలా సన్నివేశాలు లేవు. బలవంతంగా కామెడీని ఇరికించి ఏదో మానేజ్ చేయాలని రితేష్ రాణా ప్రయత్నించాడు. హీరో సత్య క్యారెక్టర్ గతం మర్చిపోయి ఎంట్రీ ఇస్తుంది. తానెవరో తెలుసుకోవడానికి నానా తిప్పలు పడుతుంది. థియేటర్‌లో ప్రేక్షకుడి పరిస్థితి కూడా సినిమా మొదలైన కొద్దిసేపటికి అలానే తయారవుతుంది. అసలు కథ ఎక్కడ మొదలై ఎటు పోతోందో అర్థం కాని పరిస్థితి. విమానంలోనే కథను ఇటు తిప్పి, అటు తిప్పి, చూపించిన సీన్స్‌నే మళ్లీ మళ్లీ రిపీట్ చేసి చూపించడంతో బుర్ర హీటెక్కి పోతుంది. ఏ పాత్ర ఎందుకు అలా బిహేవ్ చేస్తుందో తెలియక తికమకపడి పోతారు. పోనీ ద్వితీయార్ధం అయినా వారి ప్రవర్తనకు సరైన రీజన్ చెబుతారా అంటే అదీ లేదు. దాన్ని మరింత కంగాళీగా తీశారు. దానికి తోడు క్లయిమాక్స్‌లో విమానంలోని ప్రయాణీకులు భయంతో పాడే పాట మరో లెవెల్. ఆ పాటను తట్టుకోవడం కాస్త కష్టమే. ఏ నమ్మకంతో అసలు ఈ పాటను, ఈ సన్నివేశాలను చిత్రీకరించారో అర్థమే కాదు. దర్శకుడి మీద నమ్మకంతో నటీనటులు, సాంకేతిక నిపుణులు ఎదురు ప్రశ్నించకుండా... ఆయనకు కావాల్సింది ఇచ్చారని పిస్తోంది. నటుడు సత్య సినిమాను తన భుజానికెత్తుకుని ముందుకు తీసుకెళ్లాడు. అవకాశం దొరికిన చోటల్లా కామెడీని పండించే ప్రయత్నం చేశాడు. అతనికి తోడుగా 'వెన్నెల' కిశోర్ నిలిచాడు. వీరిద్దరూ కలిసి చేసిన సన్నివేశాలు హిలేరియస్‌గా ఉన్నాయి. బ్లైండ్ డాక్టర్‌గా సత్య బాగా చేశాడు. ఈ సినిమాతో తెలుగు సినిమా రంగంలోకి మిస్ యూనివర్స్ ఇండియా రియా సింఘా అడుగుపెట్టింది. నటనకంటే ఆమె చేసిన యాక్షన్ సీన్స్ బాగున్నాయి. ప్రతినాయకుడిగా నటించిన అజయ్‌కు ఇలాంటి పాత్రలు కొట్టిన పిండే. బాగానే చేశాడు. హోం మినిస్టర్ మేల్కొటేగా వడ్లమాని సాయి శ్రీనివాస్, ప్రజాపతి బ్యాంక్ డైరెక్టర్‌గా శుభలేఖ సుధాకర్ కనిపించేది రెండు మూడు సన్నివేశాల్లోనే అయినా ఆ పాత్రలకు న్యాయం చేశారు. మరో కీలక పాత్రలో కబీర్ దుహాన్ సింగ్ నటించారు. విమానంలో ముస్లిం పాసింజర్‌గా గుండు సుదర్శన్, క్రైస్తవ ప్రయాణీకుడిగా శ్రీనివాసరెడ్డి కామెడీ పండించే ప్రయత్నం చేశారు. కానీ అదేమంత పండలేదు. ఇక పైలెట్‌గా వైవా హర్ష నటించాడు. చిత్రం ఏమంటే సినిమా అయిపోయింది అనుకుంటున్న టైమ్ లో చిరంజీవి డూప్‌లా అనిపించే ఒకప్పటి నటుడు రాజ్ కుమార్ ఎంట్రీ ఇచ్చి హీరో ఎలివేషన్ డైలాగ్స్ ఓ రేంజ్‌లో చెప్పాడు. వాటిని తట్టుకోవడమే కష్టం అనుకుంటే... ఆ తర్వాత మూవీ ప్రమోషనల్ సాంగ్ తెర మీదకు వస్తుంది. ఈ సినిమాకూ సీక్వెల్ ఉంటుందేమో అని జనాలు భయపడుతున్న వేళ... అటువంటిదేమీ లేదని దర్శకుడు తేల్చి చెబుతూ, కథకు ఫుల్ స్టాప్ పెట్టేశాడు. ఎంతకూ ముందుకు కదలని కథ, విసుగు తెప్పించే సన్నివేశాల కారణంగా నటీనటుల, సాంకేతిక నిపుణుల ప్రతిభ బూడిదలో పోసిన పన్నీరే అయ్యింది. కాలభైరవ నేపథ్య సంగీతం బాగుంది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్ తో సన్నివేశాలను ఎలివేట్ చేశాడు. చాలా చోట్ల కేవలం సైగలకు కూడా అర్థవంతమైన నేపథ్య సంగీతాన్ని అందించాడు. లిమిటెడ్ స్పేస్‌లో సినిమాటోగ్రాఫర్ సురేశ్ సారంగం తన ప్రతిభను కనపరిచాడు. మేకింగ్‌పరంగా ఎలాంటి వంక పెట్టడానికి లేదు. మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో చిరంజీవి (చెర్రీ), హేమలత ఈ సినిమాకు అవసరమైన దాని కంటే ఎక్కువే ఖర్చు పెట్టారు. ఎటొచ్చి కథను జడ్జ్ చేయడంలో ఫెయిల్ అయ్యారు. కథ లేకుండా కేవలం కామెడీ సీన్స్ రాసుకుని జనాలను ఎంటర్ టైన్ చేయాలనుకున్న రితేష్ రాణా ప్రయత్నం సఫలం కాలేదు. ఎంత గాల్లో తీసిన సినిమా అయినా నేలవిడిచి సాము చేస్తామంటే కుదరదు కదా!

– అరుణ, సీనియర్ ఫిల్మ్ జర్నలిస్ట్

జాతీయ భావాలను మేల్కొల్పే ఉత్తమ సాహిత్యం
మీరు తప్పక చదివి, పదిమందిచే చదివించదగిన పుస్తకాలు



వెల : ₹.80/-



వెల : ₹.60/-

వెల : ₹.270/-

వెల : ₹.80/-



వెల : ₹.54/-

వెల : ₹.800/900 : 999/1200



వెల : ₹.250/-

వెల : ₹.130/-

వెల : ₹.200/-



వెల:₹.999/- సెట్



వెల:₹.450/-



వెల :₹.699/-



వెల : ₹.400/-



వెల : ₹.145/-

పై పుస్తకములకు మరియు కొత్త, పాత నవయుగ భారతి ప్రచురణలకై సంప్రదించండి..

ఫోన్ ద్వారా మీకు కావలసిన పుస్తకాలు తెలియజేయండి! రిజిష్టరు పోస్టులో అందుకోండి!!

సాహిత్య నికేతన్ : కేశవనిలయం, బర్కత్‌పురా. 040-27563236, 9290127329, 8179163138

సాహిత్య నికేతన్ : వై.ఎం.ఐ.ఎస్. బిల్డింగ్, సిబిఐ ఆఫీస్ రోడ్, కోఠీ, హైదరాబాద్. 9440589722,

సాహిత్య నికేతన్ : ఏలూరు రోడ్, రామమందిరంవీధి, గవర్నరు పేట, విజయవాడ - 2. 8333812687

From: JAGRITI Telugu Weekly
Jagriti Bhavan, H.No.3-4-228/4/1, Lingampally,
Kachiguda, Hyderabad-500027; email: jagritiweekly@gmail.com

Publishing on Every Thursday; Posting on Every Friday & Saturday
Postal Regn. No. HSE/1052/2024-2026; RNI Regd. No. 3270/57.
Volume : 78 Issue : 30